

## క్షేత్రస్థాయిలో బలోపేతంపై బీఎస్పీ దృష్టి

ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా బీఎస్పీ అధినేత్రి మాయావతి రాజకీయ పావులు కదుపుతున్నారు. మరో రెండేళ్లలో జరగనున్న ఎన్నికల్లో ఈసారైనా కనీసం డబుల్ డిజిట్‌తో అసెంబ్లీలోకి అడుగుపెట్టాలన్నది ఆమె లక్ష్యంగా ఉంది. ఇందులో భాగంగా పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడానికి ముఖ్యంగా ఘర్‌వాపసీ పై దృష్టి పెట్టారు. ఆకాశ్ ఆనంద్, నగీనా మాజీ ఎంపీ గిరీశ్ చంద్ర తిరిగి పార్టీలోకి వచ్చిన తర్వాత, పశ్చిమ యూపీ ప్రాంతానికి చెందిన పార్టీ మాజీ నాయకులను దారి లోకి తెచ్చుకునేందుకు వ్యూహ రచన చేస్తున్నారు. బీఎస్పీ నుంచి బహిష్కరణకు గురైన, బయటకు వెళ్లిన కొందరు నేతలు తిరిగి పార్టీలోకి వచ్చేందుకు సానుకూలత వ్యక్తం చేస్తున్నారు. ఇందులో మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు కూడా ఉన్నారు. వీరంతా తిరిగి పార్టీ ఛత్రం కిందికి వస్తే బీఎస్పీ క్షేత్రస్థాయిలో బలోపేతమవుతుందని ఆమె అంచనాగా ఉంది.


# చట్టం

సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

నిజామాబాద్
ఆదివారం
20.04.2025

సంపుటి : 15 సంచిక: 221
పేజీలు: 8 వెల: రూ. 5

ఎడిటర్ : సిరిగాద ప్రసాద్




## ధరణి పేరుతో కోట్లు కొల్లగొట్టారు

- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

**చట్టం, గద్వాల:** "నలుగురు వ్యక్తులు నాలుగు గోడల మధ్య వారి కుటుంబం కోసం తయారు చేసిన చట్టం ధరణి. ఇది ప్రజలు, రైతులను అధఃపాతాళానికి తొక్కింది. ధరణి పేరుతో కోట్లు కొల్లగొట్టారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అంతా అవినీతే. అలాంటి అక్రమాలకు తావు లేకుండా మేము భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చాం" అని రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం జోగుళాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల కేంద్రం, నాగర్‌కర్నూల్ జిల్లా గగ్గలపల్లిలలో జరిగిన భూభారతి అవగాహన సదస్సులకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఇందిరమ్మ ప్రభుత్వం అంటే పేదవాడి ప్రభుత్వమని, అభివృద్ధి సంక్షేమంలో ముందుంటుందని చెప్పారు. భూ సమస్యలకు భూభారతి తప్పక పరిష్కారం చూపిస్తుందని తెలిపారు. ప్రతీ మనిషికి ఆధార్ కార్డు ఎలా ఉన్నదో భవిష్యత్‌లో భూమికి కూడా భూదార్ కార్డును ఇస్తామన్నారు. ధరణి చట్టంలోని లోపాల వల్ల 9,26,000 సాదాబైనామా ధరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, అందులోని అర్హులైన వారికి పరిష్కారం చూపిస్తామని చెప్పారు. గులాబీ చొక్కా వేసుకున్న వారికి లేని భూమిని సృష్టించి రైతుబంధు పేరిట ప్రజాధనాన్ని కొల్లగొట్టారని ఆరోపించారు. నాడు రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 18 లక్షల ఎకరాల భూమిని పార్ట్ బీ లో పెట్టారని, బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తే.. ఆ భూములను కబ్జా చేయాలనేది వారి వ్యూహమని అన్నారు.



## వసతిగృహాల్లో మంత్రి తనిఖీ

- భోజనంలో నాణ్యత తగ్గితే జైలుకే: దామోదర రాజనర్సింహా

**చట్టం, జోగిపేట:** సంగారెడ్డి జిల్లా అందోలు పట్టణంలోని నర్సింగ్, మహిళా పాలిటెక్నిక్, కేజీబీవీ కళాశాలల్లో శనివారం మంత్రి దామోదర రాజనర్సింహా ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఆయా కాలేజీల్లోని వసతి గృహాల్లో కిచెన్లను పరిశీలించి సిబ్బంది తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. హాస్టళ్లలో నాణ్యమైన భోజనం అందజేయాలని, నాణ్యత తగ్గితే జైలుకు వెళ్లాల్సి ఉంటుందని వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందిని, కాంట్రాక్టర్లను హెచ్చరించారు. నిర్లక్ష్యంగా, ఇష్టం వచ్చినట్లు భోజనం వండిపెడితే చూస్తూ ఊరుకోబోనన్నారు. అనంతరం విద్యార్థినులతో మాట్లాడి వారి సమస్యలపై ఆరా తీశారు. కళాశాలల ఆవరణలో పరిసరాలన్నీ అపరిశుభ్రంగా ఉండడం చూసి కోపంతో ఊగిపోయారు. వారం రోజుల్లో మళ్లీ వస్తానని, అప్పటికీ తీరు మారకపోతే తన తడాఖా ఏంటో చూపిస్తానని సిబ్బందిని హెచ్చరించారు. అనంతరం నర్సింగ్ కళాశాల ఆవరణలో కొనసాగుతున్న 100 పడకల ఆస్పత్రి, మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రం అభివృద్ధి పనులను మంత్రి పరిశీలించారు. నెలరోజుల్లోగా నిర్మాణపనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.



# తెలంగాణ యువతకు ఉద్యోగాలు

- సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో రెండు సంస్థలతో టామ్‌కామ్ ఒప్పందం
- రాష్ట్ర అభివృద్ధికి జపాన్‌లోని తెలంగాణ వాసులు ముందుకు రావాలి
- సొంతూరు అభివృద్ధి చేసుకుంటే ఆ ఆనందమే వేరు
- జపాన్ తెలుగు సమాఖ్య సమావేశంలో ముఖ్యమంత్రి పిలుపు

**చట్టం, హైదరాబాద్:**

తెలంగాణ యువతకు విదేశాల్లో ఉద్యోగ అవకాశాలను విస్తరించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో అడుగు ముందుకేసింది. కార్మిక ఉపాధి శిక్షణ శాఖ ఆధ్వర్యంలోని తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్‌కామ్) జపాన్‌లోని రెండు ప్రముఖ సంస్థలైన టెర్న్, రాజ్ గ్రూప్‌లతో రాష్ట్ర ప్రభుత్వం ఎంవోయూలు కుదుర్చుకుంది. ఈ ఒప్పందాలతో హెల్త్ కేర్‌తో పాటు ఇతర రంగాల్లోనూ సహకారం విస్తరించనుంది. జపాన్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో అధికారుల బృందం శనివారం ఆ రెండు సంస్థల ప్రతినిధులతో తొలుత చర్చలు జరిపింది. తెలంగాణలో నైపుణ్యమున్న నిపుణులకు జపాన్‌లోని అధిక డిమాండ్ ఉన్న రంగాలలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. టెర్న్ గ్రూప్ టోక్యోలో ప్రాంతీయ కార్యాలయంతో పాటు సాఫ్ట్‌వేర్, ఇంజినీరింగ్, స్కిల్డ్ వర్కర్ రంగాలలో అంతర్జాతీయ నియామకాలు చేపడుతోంది. టామ్‌కామ్‌తో ప్రస్తుతం పనిచేస్తున్న రాజ్ గ్రూప్ జపాన్‌లో పేరొందిన నర్సింగ్ కేర్ సంస్థ. రానున్న 12 ఏళ్లలో ఈ రెండు సంస్థలు దాదాపు 500 మందికి జపాన్‌లో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నాయి. ఆరోగ్యరంగంలో 200, ఇంజినీరింగ్‌లో 100, ఆతిథ్యరంగంలో 100, నిర్మాణరంగంలో 100 ఉద్యోగ అవకాశాలు రానున్నాయి.

**డ్రైపోర్టుతో ఆటోమొబైల్ పరిశ్రమ విస్తరణ**

రానున్న రోజుల్లో హైదరాబాద్... అభివృద్ధిలో టోక్యో, న్యూయార్క్, లండన్‌తో పోటీ పడుతుందని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. అమరావతి, బెంగళూరు, దిల్లీ, చెన్నై పోటీ కానేకాదని స్పష్టం చేశారు. సొంతూరు అభివృద్ధి చేసుకుంటే ఆ ఆనందమే వేరుగా ఉంటుందని, తెలంగాణ అభివృద్ధిలో జపాన్‌లోని తెలంగాణ ప్రజలు పాలుపంచుకోవాలని కోరారు. అవసరమైన సూచనలు, సలహాలు స్వీకరిస్తామన్నారు. జపాన్‌లోని టోక్యో తరహాలో మూసీ నదీ తీర ప్రాజెక్టు అమలు చేస్తామంటే భాజపా, భారాస అడ్డుకుంటున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. జపాన్ పర్యటన సందర్భంగా శనివారం టోక్యోలో జపాన్ తెలుగు సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన తెలుగు వెలుగుల పండగ సంబరాల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు.

### రెండు సంస్థలతో టామ్‌కామ్ ఒప్పందం

**తెలంగాణ యువతకు నైపుణ్య శిక్షణతో పాటు అంతర్జాతీయ ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు రెండు జపనీస్ సంస్థలు ముందుకు వచ్చాయి. హెల్త్‌కేర్, నర్సింగ్, ఇంజినీరింగ్ టెక్నాలజీ, ఆతిథ్య, నిర్మాణ రంగాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించేలా తెలంగాణ ఓవర్‌సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ(టామ్‌కామ్)తో ఇవి ఒప్పందం చేసుకున్నాయి. సీఎం రేవంత్‌రెడ్డి జపాన్ పర్యటనలో భాగంగా ఈటెర్న్(టీజీయూకే టెక్నాలజీస్ ప్రైవేటు లిమిటెడ్), రాజ్‌గ్రూప్ సంస్థల ప్రతినిధులతో సీఎం నేతృత్వంలోని అధికారులు చర్చలు జరిపారు. టెర్న్‌గ్రూప్ సాఫ్ట్‌వేర్, ఇంజినీరింగ్, స్కిల్డ్‌వర్కర్ రంగాల్లో అంతర్జాతీయ నియామకాలు చేపడుతోంది. రాజ్‌గ్రూప్ జపాన్‌లోని నర్సింగ్‌కేర్ సంస్థ త్సుకుయి కార్పొరేషన్ లిమిటెడ్‌తో పాటు టామ్‌కామ్‌తో కలిసి పనిచేసింది. కొత్త ఒప్పందంలో ఆరోగ్య, ఆరోగ్యేతర రంగాల్లోనూ సహకారాన్ని అందించనుంది. ఈ రెండు కంపెనీలు రానున్న రెండేళ్లలో తెలంగాణ యువతకు జపాన్‌లో దాదాపు 500 ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నాయి. హెల్త్‌కేర్, నర్సింగ్ రంగంలో 200 ఉద్యోగాలు, ఇంజినీరింగ్ రంగం (ఆటోమోటివ్, మెకానికల్, కంప్యూటర్ సైన్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ)లో 100 ఉద్యోగాలు, ఆతిథ్య రంగంలో 100, నిర్మాణ రంగం(సివిల్ ఇంజినీరింగ్, భవన నిర్మాణం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, సామగ్రి నిర్వహణ)లో 100 ఉద్యోగాలు అందుబాటులోకి రానున్నాయి.**

### దిల్లీలో కాలుష్య సంక్షోభం...

**"టోక్యోలో కాలుష్యం లేదు. కాలుష్యంతో దిల్లీలో సంస్థలు, కార్యాలయాలు మూతపడుతున్నాయి. దిల్లీ నగరమే సంక్షోభంలోకి వెళ్తోంది. హైదరాబాద్‌ను ఆ స్థితికి రానీయం. అందుకే మూసీ ప్రక్షాళన చేయాలని నిర్ణయించాం. నీళ్లు, సంస్కృతి ఉన్నచోట అభివృద్ధి, నాగరికత ఉంటుంది. నాలాల ఆక్రమణలు తొలగించాలి. చెరువుల్ని ఆక్రమించి నిర్మాణాలు చేస్తున్నారు. చెరువు మధ్యలో కట్టిన నిర్మాణాలను తొలగించకుంటే ప్రకృతి క్షమించదు. టోక్యో, అమెరికా, లండన్, సియోల్‌లలో రివర్‌ఫ్రంట్‌లను పరిశీలించాం. నరేంద్రమోదీ గుజరాత్‌లో సబర్మతి, ఉత్తర్‌ప్రదేశ్‌లో గంగానదీతీర ప్రాజెక్టులు పూర్తి చేశారు. ఇప్పుడు దిల్లీలో యమునానదీ ప్రాజెక్టు చేపడతామంటున్నారు. కానీ హైదరాబాద్‌లో మూసీ నదీ తీర ప్రాజెక్టు చేస్తామంటే భాజపా, భారాస అడ్డుకుంటున్నాయి" అని సీఎం తెలిపారు.**

## దన్నూర్ (బి)ని ఆదర్శ గ్రామపంచాయతీగా నిలబెడతా

- మంత్రి సీతక్క

**చట్టం, బోథ్:** తెలంగాణ రాష్ట్రంలో బోథ్ నియోజకవర్గంలోని దన్నూర్ బి గ్రామ పంచాయతీని రాష్ట్రంలో అన్ని పంచాయతీలోకెల్లా అగ్రగామిగా నిలబెడతానని తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు సీతక్క పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తన నిధుల్లో సి ఆర్ ఆర్ గ్రాండ్ ద్వారా 100% రాష్ట్ర ప్రభుత్వ నిధులతో ధన్నూర్ బి గ్రామంలో హై లెవెల్ వంతెన నిర్మాణానికి మూడు కోట్ల 30 లక్షల రూపాయలతో జిల్లా కలెక్టర్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జ్ మంత్రివర్యులు సీతక్క మాట్లాడుతూ దన్నూర్ బి గ్రామాన్ని రాష్ట్రంలో అగ్రగామి పంచాయతీగా నిలబెడతానని, ఎన్నికల సందర్భంగా గ్రామస్థులకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి హై లెవెల్ వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం జరిగిందని, అట్లాగే ఈ గ్రామంలో రాష్ట్రంలోనే అధిక మోతాదులో తెల్ల జొన్న పంట సాగు జరగడం, గ్రామస్తులు ఉన్న దృష్టికి తీసుకురావడం వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి కి విన్నవించి తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ ఒక ఎకరానికి 14 క్వింటాళ్ల తెల్ల జొన్నల కొనుగోలు మార్క్ఫెడ్ ద్వారా చేయించడం ఈ గ్రామస్తుల ద్వారానే సాధ్యమైందని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఈ గ్రామానికి నూతన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి తిరిగి వస్తానని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వాలు లాగా హామీలు ఇచ్చి మర్చిపోకుండా ఇచ్చిన హామీకి కంకణ బదులుగా ఉంటామని, రైతులకు, స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణం అందించడంలో బోథ్ మండలాన్ని జిల్లాలో ముందు ఉంచామని త్వరలోనే స్వయం సహాయక సంఘాలకు మరిన్ని బాధ్యతలు అప్పజెప్తామని, రాజీవ్ యువ వికాసం ద్వారా మండలంలో అత్యధిక యూనిట్లు మంజూరు చేసి గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న నిరుద్యోగులను ఆదుకుంటామని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం



రైజింగ్ తెలంగాణ నినాదంతో ముందుకు వెళుతుందని, దాంట్లో భాగంగానే 70 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని నిరుద్యోగుల కోసం త్వరలో డీఎస్సీ కూడా నిర్వహించబోతున్నామని ఆ వెంటనే టెట్ డిఎస్సి పరీక్షలు నిలుస్తున్నామని వాటిని అభ్యర్థుల సద్వినియోగం చేసుకోవాలని సూచించారు గ్రామస్తుల కోరిక మేరకు జిల్లా కలెక్టర్ ద్వారా గ్రామ పంచాయతీని దత్తత తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ఎమ్మెల్సీ దండే విటల్, ఏ డి సి సి బ్యాంక్ చైర్మన్ రెడ్డి బోజరెడ్డి, ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్, టీపీసీసీ జనరల్ సెక్రెటరీ, కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్, బోథ్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్, ఆదిలాబాద్ జిల్లా పార్లమెంట్ ఇంచార్జ్ అత్రం సుగుణ, బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గోర్ల రాజు యాదవ్, షేక్ నాజర్ అహ్మద్, మాజీ జెడ్పిటిసి గోక గణేష్ రెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి, రాష్ట్ర కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి బోరించు శ్రీకాంత్ రెడ్డి, నియోజకవర్గంలోని అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సెల్ చైర్మన్లు, దన్నూర్ బిగ్రం ప్రజలు, స్వయం సహాయక సంఘాల మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



## గత ప్రభుత్వంలో పేదల నోట్లో మన్ను

- సన్న బియ్యంతో కడుపు నింపుతున్న కాంగ్రెస్
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**చట్టం, ఖమ్మం:** గత ప్రభుత్వ హయాంలో పేదల నోట్లో మట్టి కొట్టారని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విమర్శించారు. రేషన్ బియ్యాన్ని రీసైక్లింగ్ చేసి, పేదల నోట్లో మన్ను కొట్టి, నోట్ల కట్టలతో బియ్యం మాఫియా లాభపడిందని మండిపడ్డారు. ఈ పరిస్థితిని గుర్తించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సన్న బియ్యం పథకాన్ని అమలు చేస్తున్నారని తెలిపారు. ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం బూడిదెంపాడులో సన్న బియ్యం లబ్ధిదారుడు గుడిబండ్ల రాజారావు ఇంట్లో ఖమ్మం ఇన్‌చార్జ్ కలెక్టర్ డాక్టర్ శ్రీజ, సీపీ సునీల్‌దత్‌తో కలిసి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భోజనం చేశారు. ఈ సందర్భంగా రాజారావుతో మాట్లాడి కుటుంబ పరిస్థితులను తెలుసుకున్నారు. తమకు ఇల్లు కూడా లేదని రాజారావు చెప్పడంతో.. ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తున్నట్టు తుమ్మల ప్రకటించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేదలకు సన్న బియ్యం ఇవ్వాలనే ఉద్దేశంతో రైతులకు క్వింటాకు రూ.500 బోనస్ ఇచ్చి మరీ సన్న ధాన్యం సాగును ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. గతంలో సన్న రకాల సాగు 20 శాతం ఉండగా రైతులకు బోనస్ ఇవ్వడం వల్ల వానాకాలంలో 60 శాతం, యాసంగిలో 80 శాతం సన్న ధాన్యం సాగయిందని పేర్కొన్నారు.

## వక్ఫ్ సవరణ చట్టంపై పోరాటం

- అంబేద్కర్ కాలి ధూళికి కూడా మోదీ సమానం కాదు
- మజ్లిస్ అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ

**చట్టం, హైదరాబాద్:** వక్ఫ్ సవరణ నల్ల చట్టాన్ని ఉపసంహరించే వరకు కేంద్రంపై తమ పోరాటం కొనసాగుతుందని మజ్లిస్ పార్టీ అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ స్పష్టం చేశారు. ముస్లిం మైనారిటీలకు చెందాల్సిన ఆస్తులను కాజేసేందుకే మోదీ రాజ్యాంగ వ్యతిరేకంగా వక్ఫ్ సవరణ చట్టాన్ని తీసుకువచ్చారని ఆరోపించారు. హిందూ, సిక్కు వర్గాలను కూడా సమన్వయం చేసుకుంటూ దేశ వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉదృతం చేస్తామన్నారు. ఆలిండియా ముస్లిం పర్సనల్‌లా బోర్డు ఆధ్వర్యంలో దారుల్‌సలాం మైదానంలో నిర్వహించిన నిరసన సభలో ఒవైసీ ప్రసంగించారు. రాజ్యాంగాన్ని రూపొందించే సమయంలో అంబేద్కర్ మత పరమైన విధానాలు, సంప్రదాయాలను గౌరవించాలని స్పష్టం చేశారని గుర్తు చేశారు. అయితే తానే గొప్ప మేధావినని భావిస్తూ వక్ఫ్ సవరణ చట్టాన్ని తీసుకువచ్చిన మోదీ... అంబేద్కర్ కాలి ధూళితో కూడా సమానం కాదని ఒవైసీ వ్యాఖ్యానించారు.

**11 ఏళ్లుగా అణచివేత**

ప్రధానిగా మోదీ పదకొండేళ్లుగా దేశంలో ముస్లింలను అణిచివేయడానికి ప్రయత్నాలు కొనసాగిస్తున్నారని ఒవైసీ ఆరోపించారు. వక్ఫ్ సవరణ చట్టంతో పాటు ఇతర నల్ల చట్టాల వల్ల దేశం బలహీనంగా మారుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ట్రిపుల్ తలాఖ్, సీఏఏ నల్లచట్టాలను తీసుకువచ్చి ముస్లింలను అణిచివేస్తున్నారని ఆరోపించారు. దావూద్ బోహ్రా వర్గం గతంలోనే వక్ఫ్ బిల్లు నుంచి తమను మినహాయించాలని కోరినట్టు తెలిపారు. అయితే వక్ఫ్ సవరణ



చట్టంపై దావూద్ బోహ్రా వర్గం సంతృప్తిగా ఉన్నట్టు మోదీ ఫొటోలకు ఫోజులిస్తున్నారని ఎద్దేవా చేశారు. వక్ఫ్ సవరణ చట్టం తర్వాత యూనిఫాం సివిల్‌కోడ్ తీసుకురావడానికి మోదీ ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. కోర్టులపై తమకు విశ్వాసం ఉందని, తప్పకుండా గెలుస్తామని అన్నారు.

**కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టడానికే**

ముస్లింల ఆస్తులను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టడానికే ఇలాంటి నల్లచట్టాలను తీసుకువస్తున్నారని ఒవైసీ ఆరోపించారు. వక్ఫ్ సవరణ బిల్లుతో మసీదులు, ఆస్తులను కాజేయడానికి ప్రయత్నిస్తున్నారని, ఇప్పటికే ఉత్తరప్రదేశ్‌లో 500కు పైగా వక్ఫ్ ఆస్తులను ప్రభుత్వ పరం చేశారని చెప్పారు. నల్ల చట్టాలను ఉపసంహరించేవరకు ఉద్యమం ఉధృతం చేస్తామన్నారు. ఆలిండియా ముస్లిం పర్సనల్‌లా బోర్డు అధ్యక్షుడు మౌలానా ఖాలిద్ సైపుల్లా రెహ్మానీ అధ్యక్షతన జరిగిన సభలో డీఎంకే ఎంపీ మహ్మద్ అబ్దుల్లా, మాజీ ఎమ్మెల్యే మహ్మద్ హఫీజ్‌ఖాన్, బీఆర్ఎస్ నేత మహమూద్ అలీ, నాయకులు పాల్గొన్నారు.

చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

## సంపాదకీయం

# బలపడిన మైత్రీబంధం!

ఎవరి అంచనాలకూ అందని తన ఆచరణతో, మాటలతో దిగ్భ్రమపరిచే డోనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్ష పదవి స్వీకరించి నెల్లాళ్లు కాకుండానే ప్రధాని నరేంద్ర మోదీ ఆ దేశాన్ని సందర్శించారు. మోదీ రెండు రోజుల అమెరికా పర్యటనపై మన దేశంలో మాత్రమే కాదు, అనేక దేశాల అధినేతలు సైతం ఎంతో ఉత్కంఠ కనబరిచారు. అందుకు కారణం ఉంది. వేరే దేశాలు తమ ఉత్పత్తులపైఎంత సుంకం విధిస్తాయో తామూ వారి ఉత్పత్తులపై అదే స్థాయిలో ప్రతిచర్యాత్మక సుంకం వసూలు చేస్తామని ట్రంప్ చెబుతున్నారు. అదే అమలైతే అన్ని దేశాల వ్యాపార, వాణిజ్యాలుతీవ్రంగా ప్రభావితమవుతాయి. ట్రంప్ తొలి ఏలుబడిలో ఆయనతో మోదీకున్న సాన్నిహిత్యం ఎవరికీ తెలి యనిది కాదు. చర్చల్లో ఆయన సుంకాల విషయంలో ట్రంప్‌ను ఒప్పిస్తే, తాము కూడా భారత్ కిచ్చిన వెసులుబాట్లను చూపి గండం నుంచి గట్టెక్కవచ్చని వారి ఆశ. ప్రమాణస్వీకారం చేసింది మొదలుకొని సన్నిహిత మిత్రులా... 'నువ్వా నేనా' అని పోటీపడే ప్రత్యర్థులా అనే విచక్షణ లేకుండా అందరికీ సుంకాల వడ్డింపు తప్పదని ఆయన హెచ్చరిస్తున్నారు. అయితే ఈ అంశంపై ఇరుదేశాల మధ్యా అధికారుల స్థాయి చర్చలు జరిగితే గానీ స్పష్టత రాదు. అధినేతలిద్దరూ నాలుగు గంటల సుదీర్ఘ చర్చల అనంతరం నిర్వహించిన మీడియా సమావేశం గమనిస్తే వారిద్దరి మధ్యా గతం మాదిరే సౌహార్ద సంబంధాలున్నాయని అర్థమవుతుంది. మోదీ 'చాలా ప్రత్యేకమైన వ్యక్తి' అని అభివర్ణించటంతో పాటు 2020లో భార్యాసమేతంగా భారత్ వెళ్లినప్పుడు ఆయన ఇచ్చిన ఆతిథ్యం మరువలేనని ట్రంప్ అన్నారు. మోదీ సైతం 'మీతో ఉన్న అతి గొప్ప స్నేహబంధాన్ని ఇప్పటికీ మా ప్రజలు గుర్తు చేసుకుంటార'ని చెప్పారు. బైడెన్ హయాంలో రెండు దేశాల సంబంధాలకూ నష్టం కలిగే రీతిలో అవాంఛనీయ పరిణామాలు చోటు చేసుకున్నాయని ట్రంప్ అనటం గమనించదగ్గది. అయితే మోదీ పర్యటనకు కొన్ని గంటల ముందే సుంకాల పెంపుదల ఉత్తర్వులపై ట్రంప్ సంతకం చేశారు. దీన్నిబట్టే అంచనాలకు దొరకని ట్రంప్ మనస్తత్వాన్నిగ్రహించవచ్చు. ప్రతిచర్యాత్మక సుంకాలపై ట్రంప్ అభీష్టం నెరవేరితే సంపన్న రాజ్యాల మధ్య అవగాహన ఫలితంగా దాదాపు 80 ఏళ్ల నుంచి ప్రపంచ వ్యాపార, వాణిజ్యాల్లో కొనసాగుతూ వస్తున్న విధానాలకు తిలోదకాలిచ్చినట్టవుతుంది. మధ్యలో ప్రపంచ దేశాల మధ్య సుంకాలు, వాణిజ్యాలపై కుదిరిన గాట్ ఒప్పందం, అటు తర్వాత ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీవో) నిబంధనల కింద వర్థమాన దేశాలకు సుంకాల విషయంలో వెసులుబాట్లు లభించాయి. ఫలితంగా వాటి ఉత్పత్తులపై సంపన్న దేశాల్లో తక్కువ సుంకాలున్నాయి. అదే సమయంలో సంపన్న దేశాల ఉత్పత్తులపై వర్థమాన దేశాలు అధిక సుంకాలు విధించగలిగాయి. ఇందువల్ల అమెరికా, ఇతర సంపన్న దేశాలకు కలిగిన నష్టమేమీ లేదు. ఎందుకంటే ఆ దేశాల కంపెనీలకు పరిశ్రమల స్థాపన కోసం నామమాత్ర ధరకు భూములు, అనేక ఇతర సదుపాయాలు లభించాయి. వాటి యుద్ధ విమానాలు, డ్రోన్‌లు, ఇతరేతర రక్షణ ఉత్పత్తులు వర్ధమాన దేశాలు కొనుగోలు చేస్తున్నాయి. ఒకచోట కనిపించే లోటు మరోచోట భర్తీ అవుతోంది. వాటి వ్యాపార వాణిజ్యాలు వందల రెట్లు పెరుగుతున్నాయి. కానీ ట్రంప్‌కు ఇవేం పట్టవు. అమెరికాలోని సంపన్న రైతులకు భారీ సబ్సిడీలిస్తున్న కారణంగా వారి సాగు ఉత్పత్తులు కారుచౌకగా ఉంటాయి. ఆ ఉత్పత్తులు భారత్ మార్కెట్‌లో అడుగుపెడితే మన ఉత్పత్తు లకు గిరాకీ పడిపోతుంది. అందువల్ల రైతులు తీవ్రంగా నష్టపోతారు. ట్రంప్ తరచు చెప్పే అత్యంత ఖరీదైన హార్లీ-డేవిడ్ సన్ బైక్‌కి కూడా ఇది వర్తిస్తుంది. చవగ్గా లభించే విదేశీ ఆహారోత్పత్తులూ, విలాసవంతమైన వస్తువులూ కొనడానికి జనం ఎగబడితే మన విదేశీ మారకద్రవ్యమూ కరిగిపో తుంది. మన ఆర్థిక వ్యవస్థను కుంగదీస్తుంది. కనుకనే మనం భారీ సుంకాలు విధించాల్సి వస్తుంది. సుంకాల సంగతలా వుంచితే ఇరు దేశాలకూ అనేక అంశాల్లో భావసారూప్యత ఉంది. ఉమ్మడి లక్ష్యాలున్నాయి. ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ఉగ్రవాదాన్ని అదుపు చేయటం, చైనా దుందు డుకు పోకడలను నియంత్రించటం అందులో ముఖ్యమైనవి. మన దేశం నుంచి చట్టవిరుద్ధంగా 7,25,000 మంది అమెరికాకు వలస పోయారని గణాంకాలు చెబుతున్నాయి. వీరందరినీ వెనక్కి పంపితే తమకు అభ్యంతరం లేదని మోదీ అమెరికాకు స్పష్టంగా చెప్పారు. ఇక మన ప్రయోజ నాలకు ఎంతగానో తోడ్పడే ఇరాన్‌లోని చాబహార్ పోర్టుతో తెగతెంపులు చేసుకోవాలని ట్రంప్ పట్టుబడుతున్నారు. పాకిస్తాన్‌తో ప్రమేయం లేకుండా అఫ్గాన్‌కు చేరడానికి, పశ్చిమాసియా దేశా లతో వాణిజ్యం నెరపడానికి దోహదపడుతుందని చాబహార్ పోర్టు నిర్మాణంలో మన దేశం భారీగా పెట్టుబడులు పెట్టింది. ఇరాన్ తమ శత్రువు గనుక ఆ పోర్టును వదులుకోవాలని ట్రంప్ చెబుతున్నారు. ఇన్నాళ్లుగా భారత్‌కి స్తున్న మినహాయింపు రద్దు చేశారు. ఇదెక్కడి న్యాయం!

## అకాల వర్షా నికి దెబ్బతిన్న వరి, మామిడి తోటలు



చట్టం, ముస్తాబాద్ : రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల్ మద్దికుంట గ్రామంలో కురిసిన అకాల వర్షాలు, వడగళ్ల వానకు దెబ్బతిన్న పంటలను పరిశీలిస్తూ తక్షణమే పంట నష్ట నివారణ చర్యలను చేపట్టాలని అధికారులను ఆదేశిస్తూ నష్టపోయిన ప్రతి రైతుకు 50 వేల నష్టపరిహారాన్ని అందించాలని ప్రభుత్వాన్ని ముస్తాబాద్ మాజీ ఎంపీపీ శరత్ కోరారు. వెంట రైతులు చీటీ జగన్ రావు, కదిర భూమయ్య, జక్కాపురం శీను, జింక తిరుపతి, కదిరి స్వామి గౌడ్, నరేష్, ఈరని రాజు, అందే దేవయ్య, దొంకుల కరుణాకర్, మొరాయిపల్లి మాజీ సర్పంచ్ ఎల్లం బత్తుల రాములు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పంట పొలాలను పరిశీలించిన కేకే మహేందర్ రెడ్డి



చట్టం, ముస్తాబాద్ : ముస్తాబాద్ మండలం మద్దికుంట గ్రామాల్లో అకాల వర్షానికి తడిసి దెబ్బతిన్న పంటను సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి పరిశీలించారు. శుక్రవారం సాయంత్రం కురిసిన అకాల వర్షానికి వడగల్ల వానకి దెబ్బతిన్న పంటలను అగ్రికల్చర్ హార్టికల్చర్ ఆఫీసర్లు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ళ బాల్ రెడ్డ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు సూచనలు చేస్తూ రైతులకు హామీ ఇచ్చారు పంట నష్టానికి పరిహారం ప్రభుత్వం నుండి తప్పకుండా ఇస్తామని అన్నారు. కలెక్టర్ ని ఫోన్ ద్వారా సంప్రదించి నష్టపోయిన రైతు ని కలెక్టర్ తో మాట్లాడించారు. కలెక్టర్ కూడా అగ్రికల్చర్ ఆఫీసర్లకు సూచనలు చేసి వెంటనే పంట నష్టాన్ని అంచనా వేసి క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి నర్సింలు, మండల నాయకులు వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు, ఎస్సీ సెల్, బీసీ సెల్ మండల అధ్యక్షులు, జిల్లా నాయకులు, యూత్ కాంగ్రెస్ NSUI నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మేడే కష్టజీవుల కార్మిక దినోత్సవం



చట్టం, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి : బోయినపల్లి మండలం రత్నంపేట, గ్రామంలో పత్రిక సమావేశం సందర్భంగా మే ఒకటో తేదీన జరుపుకునే మేడే దినోత్సవం మండల కేంద్రంలో కష్టజీవుల ఎర్రజెండాను ఎగరవేయడం జరుగుతుంది. ఆ రోజు ఈ మండలంలో ఉన్న గ్రామాల అన్ని రంగాల కార్మికులు హమాలీ, భవన నిర్మాణ కార్మికులు, మహిళా బీడీ కార్మికులు, గ్రామపంచాయతీ కార్మికులు, సన్న కారు చిన్న కారు రైతులు, ఉపాధి హామీ కూలీలు, ఆశా వర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికులు తదితర రంగాల కష్టజీవులు అందరూ ఈ కార్యక్రమానికి పాల్గొని విజయవంతం చేయాలని మండల సిఐటియు కన్వీనర్ గురజాల శ్రీధర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోరత్నంపేట గ్రామ హమాలీ కార్మికులు, గడ్డి మహిపాల్, గడ్డి శ్రీధర్ చిలువేని రాజు, హరి కిషన్, గడ్డి అనిల్, ర్యగాల కనకయ్య, ర్యాగాల లచ్చెయ్య, కుంభం రవి తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్‌లో ఘనంగా రన్ ఫర్ జీసస్ ర్యాలీ

- ర్యాలీలో పాల్గొన్న సంఘాల ప్రతినిధులు
- ఆనందోత్సవాల మధ్య ర్యాలీ నిర్వహణ
- ఉత్సాహంగా పాల్గొన్న యువత

చట్టం, వికారాబాద్ ప్రతినిధి : వికారాబాద్ లో రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని క్రిస్టియన్స్ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గుడ్ ఫ్రైడే ఈస్టర్ పర్వదినాలను పురస్కరించుకొని వికారాబాద్ జిల్లా కేంద్రంలో శనివారం నాడు ఉదయం 7:30 గంటలకు రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్ హాజరై రన్ ఫర్ జీసస్ జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవాళిలు రక్షణ కోసం ఈ లోకంలో జన్మించారని, అందరిని సమానంగా చూడాలని, ప్రేమ కరుణ భావాలతో మెలగాలని, ప్రతి ఒక్కరు సేవా భావం కలిగి ఉండాలని చెప్పిన కరుణామయుడు అన్నారు, రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన, రన్ ఫర్ జీసస్ లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సంఘాల పాస్టర్ల ప్రార్థనలతో ర్యాలీ ప్రారంభమైంది. రన్ ఫర్ జీసస్ ర్యాలీ ఎన్టీఆర్ చౌరస్తా నుంచి ఆలంపల్లి దర్గా వరకు ప్రారంభమైన ర్యాలీలో వికారాబాద్ లో ఉన్న సంఘాల ప్రజలు రోడ్డుపై నడుచుకుంటూ, మోటార్ సైకిళ్లు, కార్లు మొదలగు వాహనాలపై వెళ్తూ జెండాలను ఊపుతూ ప్రభువైన ఏసుక్రీస్తు పునరుత్థానం సందేశాన్ని గుర్తు చేసుకుంటూ రన్ ఫర్ జీసస్ శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ఏసుక్రీస్తు ప్రభువు గొప్పతనాన్ని కొనియాడుతూ గీతాలాపనలు చేస్తూ ప్రభు జనన మరణ పునరుద్ధానము గురించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సుమారు 1000 మంది వరకు క్రైస్తవులు హాజరై ప్రభువును కీర్తిస్తూ ఘనపరిచారు.




## బిచ్కుందలో కల్తీ కల్లుపై అవగాహన కార్యక్రమం

చట్టం, బిచ్కుంద: కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం బిచ్కుంద మండలం కేంద్రంలో శనివారం నాడు గ్రామపంచాయతీలో కల్తీ కల్లు నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నార్కోటిక్ శాఖ డి.ఎస్.పి బిక్షపతి , ఎక్సైజ్ శాఖ సీఐ సత్యనారాయణ , సీఐ జగడం నరేష్ ఎస్సై మోహన్ రెడ్డి గ్రామపంచాయతీ సెక్రెటరీ శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ప్రజలలో కల్తీకల్లు కారణంగా ఆరోగ్యానికి కలిగే నష్టాలు ,చట్టపరమైన చర్యలపై స్పష్టమైన అవగాహన కల్పించారు. అనంతరం గ్రామస్తులు విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు . ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేసినారు. అధికారులు మాట్లాడుతూ, కల్తీ కల్లు తయారీ, విక్రయాలు చట్టరహితమని, ఇటువంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు ఈ విషయంపై అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే సంబంధిత అధికారులకు 1908 టోల్ ఫ్రీ నంబరు ద్వారా సమాచారం అందించాలని సూచించారు. ప్రజల భాగస్వామ్యంతో కల్తీ కల్లు నిర్మూలన సాధ్యమవుతుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గంగాధర్, కామారెడ్డి జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు యోగేష్, నౌషా నాయక్, ఖలీల్ సీమ గంగారం, సాయిని అశోక్, అంగన్వాడి కార్యకర్తలు ఆశా వర్కర్లు గ్రామ ప్రజ లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# రైతుల ఆస్తులపై దొంగల కన్ను

- ట్రాక్టర్ బ్యాటరీలు, మోటార్ వైర్ల దొంగతనాలతో రైతులు ఆందోళన
- వెలిజర్లలో వరుస చోరీలు..
- పోలీసు పెట్రోలింగ్ పెంచాలని రైతుల వేడుకోలు

చట్టం, షాద్ నగర్: ఇటీవలి కాలంలో వెలి జర్ల లో వరుసగా జరుగుతున్న దొంగతనాలతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. వ్యవసాయ పనులకు అత్యవసరమైన పరికరాలు, ట్రాక్టర్ బ్యాటరీలు, మోటార్ వైర్లు మొదలైనవాటిని దొంగలు అపహరిస్తున్నారని స్థానిక రైతులు మనోవేదన వ్యక్తం చేశారు. వెలిజర్ల గ్రామంలో ఈ నెల 15న గ్రామ పంచాయతీ ట్రాక్టర్ బ్యాటరీతోపాటు అనేక బ్యాటరీలు దొంగలు తస్కరించారు.ఇది మరువక ముందే శుక్రవారం అర్ధరాత్రి దొడ్డి శ్రీశైలం అనే రైతు వ్యవసాయ నీటి మోటార్ వైర్లు, కర్ణం వెంకటయ్య అనే మరో రైతు భూమిలోని పరికరాలు దొంగలు అపహరించారు. దాదాపు ఎకర పొలంలో వరి సాగు చేశాడు. వరి గోళాలు పెట్టే సమయానికి నీరు అందకపోవటంతో దిగుబడి తగ్గి , పెట్టుబడి వ్యయం కూడా వెళ్లలేని దుస్థితి ఏర్పడిందన్నారు. ఈ దొంగతనాల వల్ల దాదాపు రూ.10,000 కంటే ఎక్కువ నష్టం సంభవించింది. ఇది సామాన్య రైతుకు భరించలేని బరువు గా మారిందని వాపోతున్నారు. ఆరుగాలం కష్టపడి సంపాదించిన రైతుల కష్టార్జిత ఆస్తులు ఒక్క రాత్రి లోనే ఆదృశ్యమవుతున్నాయి.దొంగల బెడద తో కంటికి కునుకు లేకుండా చేస్తున్నారని , మా పనిపరికరాలు తస్కరిస్తే, మేం ఎలా బ్రతకాలని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోలీసు నిఘా వ్యవస్థను కఠినంగా అమలు చేయాలని,పోలీసు పెట్రోలింగ్‌ను పెంచాలని,దొంగల ముఠాలను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు తమ గోడును వేలబోసుకుంటున్నారు.ఈ సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని రైతులు, గ్రామవాసులు పోలీసులకు విజ్ఞప్తి చేశారు.



# భద్రంగా ఉండాలి.. భవిష్యత్‌లో ఎదగాలి

- విద్యార్థుల అవగాహనలో ఎమ్మెల్యే హరీష్ రావు

చట్టం, సిద్ధిపేట ప్రతినిధి : సిద్దిపేట లో భద్రంగా ఉండాలి.. భవిష్యత్ లో ఎదగాలి విద్యార్థుల అవగాహన కార్యక్రమం లో పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్‌రావు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతు... నేటి భద్రత... రేపటి మీ భవిష్యత్ ఎదుగుదల...విద్యార్థులకు పాఠాలు బోధించడం అంటే కేవలం సబ్జెక్టు చెప్పడం కాదు. సబ్జెక్టు చెబితే కేవలం మార్కులు మాత్రమే వస్తాయి. దాంతో పాటు జీవిత పాఠాలు కూడా చెప్పాలని మహాత్మా గాంధీ స్వయంగా చెప్పారు. నిజ జీవితం కేవలం పుస్తకాల్లో మాత్రమే ఉండదు. నిత్య జీవితంలో మన ఆచరించే పద్ధతుల్లో కూడా ఉంటుందని రంజిత్ అద్భుతంగా వివరించారు. జీవితంలో తల్లిదండ్రులు, గురువులు, చదివిన స్కూలును ఎప్పుడూ మర్చిపోవద్దు. టీచర్లను ఎప్పుడూ మనసులో కూడా తిట్టుకోవద్దు. మీరు బాగా చదవాలి, జీవితంలో పైకి రావాలని వారు కోరుకుంటారు. విద్యార్థులు ఎంత ఎదిగితే ఉపాధ్యాయులు అంత ఉప్పొంగుతారు. మా కంటే మా శిష్యులు ఉన్నత స్థానంలో ఉండాలని ఆశపడతారు. మన మంచి కోరే టీచర్లకు మనం గౌరవం ఇవ్వాలి. అందరు భద్రంగా ఉండాలి భవిష్యత్ లో ఎదగాలి. వేసవి సెలవులను మొబైల్ లో గేమ్స్ ఆడుకుంటూ, రీల్స్ చూస్తూ సమయాన్ని దుర్వినియోగం చేయవద్దు. అలాగే వేసవి సెలవుల్లో ఈతకు వెళ్లి విద్యార్థులు చనిపోవడం పరిపాటిగా మారింది. చెరువులు, బావులు, ప్రాజెక్టులు, కాలువల్లో ఈత కు వెళ్లొద్దు. స్విమ్మింగ్ పూల్ లో లైఫ్ జాకెట్ వేసుకొని సరదాగా గడపండి. తల్లిదండ్రులకు చెప్పకుండా సైకిళ్ళు, మోటార్ సైకిళ్ళు నడపొద్దు. రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది. మొన్న కారులో ఊపిరాడక ఇద్దరు చిన్నారులు మరణించారు. కాబట్టి ఎక్కడికి వెళ్తున్నాం? దేనికి వెళ్తున్నామో ఇంట్లో పేరెంట్స్ కి చెప్పి వాళ్ళు అవునంటేనే వెళ్ళాలి. విలువైన ఈ వేసవి కాలాన్ని స్టేజ్ ఫియర్ ని అధిగమించడం, బుక్స్ చదవడం, డాన్స్, మ్యూజిక్ నేర్చుకోవడం, తల్లిదండ్రుల పనుల్లో సాయం చేయడం వంటివి చేసి సద్వినియోగం చేసుకోండి. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన సిద్ధిపేట్ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాన్ని అభినందించారు.



# బీసీ రిజర్వేషన్ బిల్లులకు ఆమోదం లభించేనా?

- ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్

చట్టం, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి : బీసీలకు స్థానిక సంస్థలలో, విద్య, ఉపాధి, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర గవర్నర్ ఆమోదంతో కేంద్రానికి పంపిన బిల్లులలో జాప్యం చేయకుండా, ఎలాంటి అడ్డంకులు సృష్టించకుండా, లేని పోని కుంటి సాకులు చూపకుండా చట్టబద్ధంగా, శాస్త్రీయంగా పార్లమెంట్ ఉభయ సభల్లో ఆమోదించి, రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్లో బిల్లులను చేర్చి ,42 శాతం రిజర్వేషన్లతో త్వరగా స్థానిక సంస్థలకు ఎన్నికలను నిర్వహించాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ కోరారు. బీసీ రిజర్వేషన్ బిల్లుల ఆమోదంలో జాప్యం జరిగితే, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో జాప్యం జరుగునని, గత ఏడాది నుండి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించక పోవడంతో, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నుండి రావాల్సిన నిధులు రాకపోవడంతో గ్రామాలలో అభివృద్ధి కుంటు పడుతుందని, గవర్నర్ ఆమోదంతో కేంద్రానికి పంపిన బిల్లులపై మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అమలు చేస్తూ ,అనుకూలంగా బీసీ రిజర్వేషన్ బిల్లులను చట్టబద్ధంగా ఆమోదించి, త్వరగా స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని పొలాస నరేందర్ ప్రభుత్వాలను కోరారు. బీసీలకు రాజకీయాల్లో సముచిత స్థానం,భాగస్వామ్యం కల్పించాలని గత కొన్ని దశాబ్దాల నుండి బీసీ వర్గాలు గొంతెత్తి పోరాడడం, బీసీల్లో రాజకీయ చైతన్యం పెరగడంతో పాటుగా, రాజకీయాల్లో బీసీల్లో వారి స్థానాన్ని గుర్తించుకునే దిశగా చైతన్యం కనపడడం వలన ఈ రోజు అన్ని రాజకీయ పార్టీలు బీసీల జపం చేస్తున్నాయని ఇది బీసీలకు శుభపరిణామం అని నరేందర్ అన్నారు. కేవలం స్థానిక సంస్థల్లోనే కాకుండా, దేశ జనాభాలో సుమారు 60 శాతం ఉన్న బీసీలు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని అంతే కాకుండా రాజ్యాధికారంలో భాగస్వాములు కావడానికి, బీసీలమెంతో మాకంత వాటా అనే నినాదంతో ముందుకు వెళ్తున్నారని, రోజు రోజుకు బీసీ నినాదం బలపడుతుందని ,బీసీలు రానున్న ఎన్నికల్లో కీలకమైన శక్తిగా మారుతారని నరేందర్ అన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా, ఎలాంటి అవరోధాలు సృష్టించకుండ అన్ని రాజకీయ పార్టీలు ఐక్యమత్యంతో, ఏకాభిప్రాయంతో, సమన్వయంతో బీసీ బిల్లులను చట్టబద్ధంగా ఆమోదించాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను నరేందర్ కోరారు. బిల్లులు ఆమోదం పొందే వరకు బీసీ సంఘాలు అప్రమత్తంగా ఉండాలని బీసీ సంఘాలకు నరేందర్ విజ్ఞప్తి చేశారు.



## ఉచిత క్యాన్సర్ పరీక్ష, వైద్యశిబిరం

- పాల్గొన్న మాజీమంత్రి హరీశ్ రావు




చట్టం, సిద్దిపేట ప్రతినిధి : సిద్దిపేటలో ఉచిత క్యాన్సర్ పరీక్ష, వైద్యశిబిరంలో మాజీమంత్రి హరీశ్ రావు పాల్గొన్నారు. కిమ్స్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ పరీక్ష, వైద్య శిబిరం ఏర్పాటు చేయడం...ఇతర దేశాల కంటే మన దేశంలోనే క్యాన్సర్ విస్తృతి ఎక్కువగా ఉన్నది. ప్రతి పది మంది పేషంట్లను పరీక్షిస్తే, ఇద్దరు ముగ్గురికి క్యాన్సర్ ఉంటున్నది. వైద్యరంగంలో మనం ఎన్నో విజయాలు సాధించినప్పటికీ, క్యాన్సర్ ను మాత్రం పూర్తిగా జయించలేకపోయాం..క్యాన్సర్ వ్యాధి పేషంట్లతోపాటు, అటెండెంట్లను కూడా బాధపెడుతుంటుంది. కుటుంబాలను ఛిన్నాభిన్నం చేస్తుంది. క్యాన్సర్ ను ఎర్లీ స్క్రీనింగ్ తో గుర్తిస్తే తొలిదశలోనే నివారించవచ్చు. అందుకే మధ్యవయస్సు వచ్చిన వారందరూ తప్పనిసరిగా తరచూ పరీక్షలు చేయించుకొన్నట్లయితే, ముందస్తుగానే వ్యాధులను గుర్తించి కాపాడుకోవచ్చు. ప్రతి మండల కేంద్రంలో ఇలాంటి క్యాన్సర్ పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉన్నది. ఇందుకోసం నా వంతుగా సహకరిస్తాను. ప్రజా ప్రతినిధులు, నాయకులు కూడా ముందుకు వచ్చి ప్రజలకు క్యాన్సర్ పై అవగాహన కల్పించాలన్నారు.

## బహిరంగ సభ వాల్ పోస్టర్ ఆవిష్కరణ



చట్టం, నసురుల్లాబాద్ : బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వరంగల్ లో నిర్వహించే భారీ బహిరంగ సభ సందర్భంగా కామారెడ్డి జిల్లా నసురుల్లాబాద్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు నరసింహులు గౌడ్ ఆధ్వర్యంలో చలో వరంగల్ వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వరంగల్ లో నిర్వహించే భారీ బహిరంగ సభకు గ్రామ గ్రామాన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలి రావాలని ఈ వాల్ పోస్టర్ ఆవిష్కరణలో ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో బాన్సువాడ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జుబేర్, అఫ్రోజ్, టేకుర్ల సాయిలు, డి సాయిలు, అల్లం రాములు, రమేష్, షఫీ, రాజు, లక్ష్మణ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## ఈత సరదా విషాదంగా మారకూడదు

- తల్లిదండ్రులు వెంబడి ఉండి పిల్లలకు ఈత నేర్పించాలి



చట్టం, సిద్దిపేట ప్రతినిధి : తల్లిదండ్రులు తమ పిల్లలను చెరువులు, కాలువలు, కుంటల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ అన్నారు. వేసవి సెలవులు ఏర్పడుతున్న దృష్ట్యా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ వేసవికాలంలో పాఠశాలలు, కళాశాలలకు సెలవులు రావడంతో ఎంతో మంది పిల్లలు యువకులు ఎండ వేడి నుంచి సేద తీరటానికి, ఈత నేర్చుకోవడానికి చెరువులు, కాలువల వద్దకు ఈతకు వెళ్లే అవకాశం ఉన్నందున ఇట్టి క్రమంలో ప్రమాదాలు జరిగి నీటిలో మునిగి ప్రాణ నష్టం జరుగుతుండటం వలన అందరూ ఇట్టి విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఈత సరదా విషాదంగా మారకూడదు చూసుకోవలసిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని తెలిపారు.ఈత రానివారు బావులు, చెరువుల వద్దకు ఒంటరిగా వెళ్లకూడదని ఈత ను నేర్చుకునే వారు వారి తల్లిదండ్రుల సమక్షంలో నేర్చుకోవాలని సూచించారు. ముఖ్యముగా తల్లిదండ్రులు తమ పిల్లలను చెరువుల వద్దకు కాలువల వద్దకు కుంటలు వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా స్నేహితులతో బయటకు జాగ్రత్త వహించాలని సూచించారు, ఎక్కడికి వెళుతున్నారు ఏం చేస్తున్నారు పూర్తి వివరాలు తెలుసుకోవాలని సూచించారు. ఏదైనా అనుకోని సంఘటన జరిగినట్లయితే పిల్లల ప్రాణానికి ప్రమాదమని ఇట్టి విషయంలో తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకొని పిల్లలను యొక్క కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని కమిషనర్ సూచించారు.

## 25వ సారి రక్తదానం చేసిన ఎల్లారెడ్డి వాసి



చట్టం, ఎల్లారెడ్డి: కామారెడ్డి రక్త దాతల సమూహం, ఇంటర్నేషనల్ వైశ్యా ఫెడరేషన్ కూకట్పల్లి హైదరాబాద్ లో తలసేమియా చిన్నారుల కోసం నిర్వహించిన రక్త దాన శిబిరంలో ఎల్లారెడ్డి పట్టణ వాస్తవ్యుడు పబ్బ నగేష్ 25 వ సారి రక్త దానం చేశారు. వీరికి శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మెమంటో, శాలువా తో సన్మానించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల శ్రీనివాస్ గుప్త ఐ వి యఫ్ అధ్యక్షులు, ఐవిఎఫ్ స్టేట్ యూత్ వైస్ ప్రెసిడెంట్ కొండ శైలేందర్ ఎల్లారెడ్డి, డాక్టర్ బాలు ఐ వి యఫ్ సేవాదళ్ అధ్యక్షులు, కామారెడ్డి రక్త దాతల సమూహం అధ్యక్షులు యండి జమీల్ అహ్మద్, ఉపాధ్యక్షులు పరుష వెంకటరమణ తదితరులు పాల్గొని పబ్బ నగేష్ ని అభినందించారు.

# అమర్నాథ్ అన్నదాన సేవా సమితి నూతన కార్యవర్గం



**చట్టం, సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేట జిల్లా మాజీ మంత్రి వర్యులు, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ని నూతన కార్యవర్గం అధ్యక్షులుగా కాచం కాశినాథ్, ప్రధాన కార్యదర్శిగా గంజి రాములు, కోశాధికారిగా గోపిశెట్టి శరభయ్య, పీ ఆర్ ఓ గా డా. మాంకాల నవీన్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తన్నీరు హరీష్ రావు మాట్లాడుతూ అమర్నాథ్ అన్నదాన సేవా సమితి సేవలు విశ్వవ్యాప్తం అవుతున్నాయి అని అందులో నేను సభ్యుడిగా ఉండటం నా అదృష్టం అని సమితి ద్వారా అమర్నాథ్ యాత్రికులకు చేసే సేవలు వెల కట్టలేనిది అని మంచుకొండల్లో మన తెలుగు వారి భోజనము స్వీకరించడం అమృతం వంటిది అని దీని వల్ల సిద్దిపేట పట్టణానికి ఎంతో పేరు సమకూరింది అని ఇందులో ఉన్న సభ్యుల కృషి మరువలేనిది అని గతంలో చేసిన సేవలకు తమ వంతు సహాయం ఎలాగైతే చేశానో అదే విధముగా ఎల్లప్పుడూ సమితి ద్వారా నిర్వహించే సేవలకు వెన్నంటే ఉండి సమితి అభివృద్ధికి కృషి చేస్తామని తెలియజేసి నూతన ప్రధాన కార్యవర్గానికి అభినందనలు తెలియజేశారు. నూతన అధ్యక్షులు కాచం కాశినాథ్ మాట్లాడుతూ ఈ అవకాశాన్ని నాకు నా తోటి మిత్రులకు అవకాశం కల్పించిన సమితి సర్వ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేసి, సర్వ సభ్యుల సూచనలతో సమితి అభివృద్ధికి పాటుపడుతామని అమర్నాథ్ అన్నదాన సేవా సమితి సేవలను విస్తృతపరిచే దిశగా అడుగులు వేస్తాం అని త్వరలోనే మిగతా కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకొని ఈ సంవత్సరం అమర్నాథ్ యాత్రికులకు అన్నప్రసాద వితరణకు ఏర్పాట్లు సిద్ధం చేసుకుంటాం అని సంతోషం గా వ్యక్త పరిచారు. ఈ కార్యక్రమములో సమితి వ్యవస్థాపక సభ్యులు, సభ్యులు బీకొటీ మధుసూదన్, మాజీ మున్సిపల్ చైర్మన్ కడవేర్గు రాజనర్సు, కోశాధికారి గోపిశెట్టి శరభయ్య, పీ ఆర్ ఓ డా. మాంకాల నవీన్ కుమార్, సభ్యులు అయిత రత్నాకర్, గుబ్బా లింగమూర్తి, గంప శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు మచ్చ వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ సభను విజయవంతం చేయాలి




**చట్టం, ఎల్లారెడ్డి:** బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావాన్ని పురస్కరించుకొని ఈ నెల 27 తారీకున వరంగల్ జిల్లా ఎలకతుర్తి లో నిర్వహించే టిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలని బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఆదిమూలం సతీష్ కుమార్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక మాజీ ఎమ్మెల్యే సురేందర్ ఫామ్ హౌస్ లో విజయోత్సవ సభ కు సంబంధించిన పోస్టర్ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సతీష్ కుమార్ మాట్లాడుతూ.. ఈ నెల 27న నిర్వహించే రజతోత్సవ సభను విజయవంతం చేసేందుకు మండలంలోని అన్ని గ్రామాల నాయకులతో సమావేశం నిర్వహించారు, ఈ నెల 27 తారీకున నిర్వహించే రజతోత్సవ బహిరంగ సభకు ఎల్లారెడ్డి మండలం నుండి భారీ సంఖ్యలో నాయకులు కార్యకర్తలు హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే బిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన డైరీలను, క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మండల పార్టీ అధ్యక్షులు జలంధర్ రెడ్డి, సొసైటీ అధ్యక్షులు ఏగుల నర్సింలు, నాయకులు సాయిలు, శ్రవణ్, బబ్లు, అరవింద్ గౌడ్, పృథ్వీరాజ్, మల్లారెడ్డి, నాగం రాజయ్య, బొగ్గు సాయిలు, గంగారెడ్డి, వసంత్, విట్టల్, నెల్లి గోపాల్, లక్ష్మణ్ తో పాటు యువజన నాయకుడు బబ్లు తదితర నాయకులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్



**చట్టం, సిద్దిపేట ప్రతినిధి :** శనివారం రోజున చిన్నకోడూరు మండలంలోని పెద్ద కోడూరు గ్రామ వరిధాన్య కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్ల కి అధిక ప్రాధాన్యత నీస్తూ బోనస్ కూడా ప్రకటించినందున సన్న బియ్యం ఎవరు కూడా దళారుల చేతికి వెళ్లకుండా ప్రభుత్వ వరి ధాన్య కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకొని మద్దతు ధరతో పాటు బోనస్ సైతం పొందాలని రైతులకు తెలిపారు. ఇక్కడ లోడ్ చేసిన వరి ధాన్యం మందపల్లి గ్రామం లోని ఆంజనేయ మిల్లుకు పంపిస్తున్నట్లు తెలిపారు. ఈ కేంద్రంలో తేమ శాతం రాగానే లోడ్ చెయ్యాలని సూచించారు. మిల్లర్ సైడ్ నుండి ఎలాంటి ఇబ్బందులు ఉన్న అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ధాన్యం తూకం లో ఎలాంటి పొరపాట్లు తావివ్వకుండా, తాలు తీసే యంత్రంలో క్లీనింగ్ చేశాకే లోడ్ చెయ్యాలని ఆదేశించారు. సెంటర్లో గన్ని బ్యాగ్ లు, సుతి ల్ ధారాలు, వేయింగ్ మిషన్స్, వేసవికాలం దుష్ట తాగునీటి వసతి ఇతర అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. కలెక్టర్ వెంట డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, ఎంపీడీవో, సెంటర్ సిబ్బంది రైతులు తదితరులు ఉన్నారు.

## అంగన్వాడి మహిళలకు పోషకాలపై అవగాహన



**చట్టం, నసురుల్లాబాద్ :** కామారెడ్డి జిల్లా నసురుల్లాబాద్ మండలం దుర్క గ్రామంలో అంగన్వాడి సెంటర్ లో ఐసిడిఎస్ సూపర్వైజర్ వాణి ఆధ్వర్యంలో మహిళలకు గర్భిణీ స్త్రీలకు, పోషకాలకు సంబంధించిన పలు కూరగాయలు పండ్లు, ఏ విధంగా ఉపయోగించుకోవాలో ఆమె వివరించారు. సంబంధించిన కూరగాయలపై, ప్రత్యేక అవగాహన సదస్సు ఐసిడిఎస్ సూపర్వైజర్ వాణి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్, ఆశ వర్కర్లు, ఏఎన్ఎం, మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహార లోపంతోనే వ్యాధులు




**చట్టం, ధర్పల్లి :** మనుషులకు పౌష్టికాహార లోపంతోనే వ్యాధులు సంక్రమిస్తాయని ధర్పల్లి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ మౌనిక తెలిపారు. శనివారం ధర్పల్లి మండల కేంద్రంలో అంగన్వాడీల ఆధ్వర్యంలో నిర్వహించిన, పోషణ పక్షం కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో ప్రభుత్వం పౌష్టికాహారం లోపం లేకుండా ఉండేందుకు పోషణ కార్యక్రమంలో భాగంగా పౌష్టికాహారాన్ని అందిస్తుందని గర్భవతులు బాలింతలు ఎదిగే పిల్లలకు వీటిని ప్రతినిత్యం పెట్టాలన్నారు. మహిళలను సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై. రామకృష్ణ, ఎంపీ ఓ .రాజేష్, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు,డి డబ్ల్యు ఓ రసూల్బి, ఐ సి డి ఎస్ సూపర్వైజర్ జ్యోతి, అంగన్వాడి సూపర్వైజర్ బుజ్జి, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 25 హెచ్‌పీ విద్యుత్ సరఫరాతో విశ్వకర్మలకు లబ్ది

- **ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు**
- **అఖిల భారతీయ విశ్వకర్మ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాసంపల్లి నరసింహ చారి**




**చట్టం, సిద్దిపేట ప్రతినిధి :** విద్యుత్ పైన ఆధారపడి జీవనం కొనసాగిస్తున్న విశ్వకర్మలకు 25 హెచ్ పి కెపాసిటీ సరఫరాకు అనుమతి ఇవ్వడంతో పాటు యూనిట్ రేట్ నాలుగు రూపాయలను అలాగే కొనసాగిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం గొప్ప విషయమని అఖిల భారతీయ విశ్వకర్మ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాసంపల్లి నరసింహ చారి అన్నారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో విశ్వకర్మ సంఘం నాయకులతో కలిసి వారు మాట్లాడారు. సంఘం ఏర్పాటు చేసి విశ్వకర్మల సంక్షేమం కోసం గత 25 సంవత్సరాలుగా పోరాటం చేస్తున్నామన్నారు. గతంలో విశ్వకర్మ వృత్తులను కుటీర పరిశ్రమలుగా గుర్తించిన ప్రభుత్వం విద్యుత్ సబ్సిడీ కోసం నాల్గవ కేటగిరి వర్తింప చేశారని గుర్తు చేశారు. దీన్ని ఇలాగే కొనసాగిస్తూ కెపాసిటీ పెంచడంతోపాటు యూనిట్ ధరను నాలుగు రూపాయలుగా కొనసాగించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. విశ్వకర్మల సంక్షేమం కోసం ఆలోచించిన ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. అలాగే అఖిల భారతీయ విశ్వకర్మ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాధ్యతలు కల్పించినందుకు సంఘం వ్యవస్థాపకులు పున్నమాచార్యకి కృతజ్ఞతలు తెలిపారు. ఇకనుంచి విశ్వకర్మల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని... అందుకు విశ్వకర్మలు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు బాలయ్య చారి, పబ్బోజు యాదగిరి చారి, నాగరాజు, శ్రీనివాస్, నరసింహ చారి, పెంటాచారి పలువురు పాల్గొన్నారు.

## అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మవద్దు

- **విద్యార్థి దశలో క్రమశిక్షణ చాలా ముఖ్యం**




**చట్టం, సిద్దిపేట ప్రతినిధి :** స్టీఫెన్స్ హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి, మరియు అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్, మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుంది మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాధ్యత, చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు. ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు. డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని, సామాజిక రుగ్మతల గురించి సెల్ఫోన్ కు ఎంత దూరం ఉంటే అంత మంచిది సెల్ ఫోన్ వల్ల ఎంత మంచి ఉందో అంత చెడు ఉంది దానికి అలవాటు పడి బానిసలు కావద్దు విద్యార్థి దశ చాలా కీలక కష్టపడే తత్వం కష్టపడి చదువుకోవడం చాలా ముఖ్యమని మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేస్తే, అవహేళనగా మాట్లాడిన వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ షీటీమ్ నెంబర్ 8712667434 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. నూతన చట్టాల గురించి నూతన చట్టాలలో మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగిందని అవగాహన కల్పించిన. సిద్దిపేట షీటీమ్ బృందం ఏఎస్ఐ కిషన్, మహిళా కానిస్టేబుల్ మమత, కానిస్టేబుళ్లు ప్రవీణ్, లక్ష్మీనారాయణ. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ దత్తురాజ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఒలింపిక్స్ మెడల్స్ లక్ష్యంగా ఇందూర్ బిడ్డలు ఎదగాలి

- **నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్**




**చట్టం, నిజామాబాద్ ప్రతినిధి :** గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలలో నిర్వహించిన క్రీడా వార్షికోత్సవం 2024-2025 బహుమతుల ప్రధానోత్సవానికి ముఖ్యఅతిథిగా ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ఇందూర్ జిల్లా అంటేనే క్రీడాకారులకు పెట్టిన పేరని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులు ఉండటం మన జిల్లాకు గర్వకారణం అన్నారు. గిరిరాజా కళాశాల విద్యార్థులు క్రీడాల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించడంతో పాటు ఒలంపిక్స్ లో మెడల్స్ సాధించే విధంగా లక్ష్యం పెట్టుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. యువత మాదకద్రవ్యల, మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా శారీరకంగా, మానసికంగా దృఢంగ ఉండటానికి క్రీడలు అలవాటు చేసుకోవాలన్నారు. ఖేలో ఇండియా, ఫిట్ ఇండియా పేరుతో గ్రామస్థాయి నుండి క్రీడాకారులను ప్రోత్సాహించేల కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు మౌలిక సౌకర్యల కల్పనతో పాటు కోచ్ లను నియమించాలని సూచించారు. ఇందూర్ జిల్లాలో స్పోర్ట్స్ స్టేడియం నిర్మాణం విషయం అసెంబ్లీలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని త్వరలో స్టేడియం నిర్మాణం జరిగేల కృషి చేస్తానని తెలియజేసారు. గిరిరాజా కళాశాల పూర్వవిద్యార్థిగా, అర్బన్ ఎమ్మెల్యేగా కళాశాల అభివృద్ధికి తగిన నిధులు ప్రభుత్వం నుండి వచ్చేల కృషి చేస్తానని అన్నారు. అభివృద్ధి విషయంలో అవసరమైతే పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్, కాంగ్రెస్ నాయకులతో కలిసి పని చేస్తాం అన్నారు. అనంతరం వివిధ క్రీడా రంగాలలో విజేతలుగా నిలిచినా క్రీడాకారులకు మెడల్స్, బహుమతులను ఎమ్మెల్యే క్రీడాకారులకు అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. పీ రామ్మోహన్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఎస్ రంగా రత్నం, PD డా. బాలమణి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో కల్తీ విత్తనాల విక్రయాలపై ఉక్కుపాదం



- **జిల్లాలో 100 కిలోల నకిలీ పత్తి విత్తనాలను పట్టుకున్న టాస్క్ ఫోర్స్ అధికారులు**

**చట్టం, రామగుండం కమిషనరేట్:** కుమ్రం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస రావు ఆదేశాల మేరకు కాగజ్ నగర్ లోని వివిధ ట్రాన్స్పోర్ట్ వాహనాల ద్వారా జిల్లా లోని వివిధ మండలాల్లో నకిలీ పత్తి విత్తనాలు సరఫరా అవుతున్నాయి అన్న పక్కా సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ అధికారులు అందవెల్లి లో 100 కిలోల ప్రభుత్వ నిషేధిత నకిలీ పత్తి విత్తనాలను పట్టుకోవడం జరిగింది. టాస్క్ ఫోర్స్ సీఐ రాణ ప్రతాప్ తెలిపిన వివరాల ప్రకారం... కాగజ్ నగర్ మండలం లోని అందవల్లి, బోడపల్లి గ్రామాలను అడ్డాగ చేసుకొని నకిలీ బీటీ 3 పత్తి విత్తనాలు జిల్లాలలోని వివిధ గ్రామాలకు కాగజ్ నగర్ మీదుగా సరఫరా చేయడానికి సిద్ధంగా ఉన్నాయి అన్న నమ్మదగిన సమాచారం మేరకు కాగజ్ నగర్ మండలం అందవెల్లి గ్రామానికి చెందిన N.మహేందర్ అందవెల్లి, ఇంట్లో తనిఖీ చేయగా 100 కేజీ ల నకిలీ బీటీ పత్తి విత్తనాలను రెండు గన్ని సంచి లో ఉన్న వాటిని స్వాధీనం చేసుకొని అతనిని విచారించగా నేను మంచెరియల్ జిల్లా బిమిని మండలం లోని పెద్దపేట్ గ్రామం లో నివాసం ఉండే ఎస్కె.సల్మాన్ వద్ద నుండి తీసుకొని అందవెల్లి, బోడపల్లి , ఇట్యాల ఇంకా రెబ్బేన లోని వివిధ గ్రామాల్లో పంపిణీ చేయడం కోసం తీసుకున్నాను అని తెల్పడం జరిగింది. కుమ్రం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు ఈస్గావ్ పోలీస్ స్టేషన్లో అప్పగించి కేసు నమోదు చేసినట్లు టాస్క్ ఫోర్స్ సీఐ తెలిపారు. వారి వద్ద నుండి 100 కిలోల నకిలీ పత్తి విత్తనాలు వాటి విలువ దాదాపుగా మూడు లక్షల యాభై వేల రూపాయలు (రూ. 3,50,000* ) ఉంటుందని వాటిని సీజ్ చేసి ఇస్ గాం పోలీస్ స్టేషన్లో అప్పగించినట్లు సీఐ రాణ ప్రతాప్ తెలిపారు. అమాయక రైతులను మోసం చేసే వారిని, జిల్లాలో నకిలీ పత్తి విత్తనాలు అమ్మేవారిపై కఠినమైన చర్యలు తీసుకుంటాం అని సీఐ హెచ్చరించారు. ఈ టాస్క్ లో టాస్క్ ఫోర్స్ సిఐ రాణా ప్రతాప్, ఎస్ఐ వెంకటేష్, కానిస్టేబుల్స్ వీ. మధు, పీ. రమేష్, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిలో కల్తీ కల్లుపై అవగాహన కార్యక్రమాలు



**చట్టం, ఎల్లారెడ్డి:** ఎల్లారెడ్డి పట్టణం మరియు మండలంలోని గండిమాసానిపేట, వెల్లుట్ల, రుద్రారం గ్రామాల్లో శుక్రవారం కల్తీ కల్లు మరియు ఇతర మత్తు పదార్థాల వినియోగాన్ని నివారించేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామీణ ప్రజలు, ముఖ్యంగా యువతను మత్తు వ్యసనాల పాలుపడకుండా ఉండేలా చేయడం ప్రధాన ఉద్దేశ్యంగా ఈ కార్యక్రమాలు గ్రామస్థాయిలోనే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆంటీ నార్కోటిక్ బ్యూరో (TS ANB) డీఎస్పీ టి. శివన్ నాయుడు ముఖ్య అతిథిగా హాజరై, కల్తీ కల్లు మరియు మత్తు పదార్థాల దుష్ప్రభావాలను గ్రామస్తులకు వివరించారు. మత్తువల్ల కుటుంబాలు ఎలా విధ్వంసమవుతున్నాయో, జీవనశైలి ఎలా నాశనమవుతున్న వాస్తవ సంఘటనలతో చక్కగా వివరించారు. కల్తీ కల్లు, గంజాయి, డ్రగ్స్ నిర్మూలన కోసం ప్రభుత్వం గట్టిగా చర్యలు తీసుకుంటోందనీ, గ్రామం నుంచి పట్టణం వరకు ప్రతి ఒక్కరూ చురుకుగా సహకరించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ శ్రీ ఏ. సుందర్ సింగ్, సీఐ రవీందర్ నాయక్, ఎస్ఐ బి. మహేష్, ఎల్లారెడ్డి మునిసిపల్ కమిషనర్ మహేష్ కుమార్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శరత్ కుమార్, గ్రామ సచివాలయ సిబ్బంది, స్థానిక యువత, పెద్దలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉపాధి పని పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి



**చట్టం, భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి :** దుమ్ముగూడెం మండలంలో పత్తిపాక. జిన్నగట్ట, గంగవరం గ్రామాలలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే నిర్వహించారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పని కేంద్రాలలో సందర్శించి ఉపాధి కూలీల సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం సిపిఎం మండల కార్యదర్శి కారం పుల్లయ్య మాట్లాడుతూ పత్తిపాక జిన్నగట్ట గ్రామాలలో గత పది వారాలు నుండి ఉపాధి పనులు చేస్తున్నప్పటికీ ఇప్పటివరకు డబ్బులు పడకపోవడం చాలా బాధాకరమైన వెంటనే సంబంధిత అధికారులు డబ్బులు విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా గంగవరం, జిన్నగట్ట, ప్రతిపాక పోడు భూములకు హక్కుపత్రాలు వచ్చిన ఆదివాసి రైతులందరికీ త్రీ ఫేస్ కరెంటు లైన్ మంజూరు చేయాలని, అదేవిధంగా ఫారెస్ట్ పర్మిషన్ ఇచ్చే విధంగా అధికారులు కృషి చేయాలని ఆయన సూచన చేశారు, తులసమ్మ వాగు దగ్గర రెండు చెక్కుడాములు నిర్మించాలని, అంతర్గత రోడ్లు సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వ అధికారులు స్పందించాలని కోరారు. మిషన్ భగీరథ పైప్ లైన్ ప్రతి ఇంటికి పైపులైన్లు వేయాలని కోరారు, గత ఐదు సంవత్సరాల నుండి పెన్షన్లు హరులైన వారందరు ఆన్లైన్లో చేసి అనేక ఇబ్బందులు పడుతున్నారని పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యుడు సరియం ప్రసాద్, అపకా రంగయ్య, రామకృష్ణ, బాపనయ్య, అక్కమ్మ, రాధ జయమ్మ ,మడకం గంగరాజు, జగిడి రాజబాబు, నారాయణ, రత్తమయ్య, శ్రీను నూప సన్యాసి, వెంకటేష్ వెంకటమ్మ, అపక లక్ష్మణ్, సోడి మురళి, ఉయక ధర్మయ్య, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## హయత్‌నగర్‌లో ఘనంగా రన్ ఫర్ జీసస్ ర్యాలీ




**చట్టం, హయత్‌నగర్:** గుడ్ ఫ్రైడే, ఈస్టర్ పర్వదినాన్ని పురస్కరించుకొని క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం 6 గంటలకు చింతలకుంట నుండి పాస్టర్ల ప్రార్థనలతో ప్రారంభమైన ర్యాలీ హయత్ నగర్ వర్డ్ అండ్ డీడ్ స్కూల ్ ప్రాంగణం వద్ద ముగిసింది. ఈ ర్యాలీలో క్రైస్తవ సోదర, సోదరీమణులు రోడ్డుపై నడుచుకుంటూ, మోటార్ సైకిళ్లు, కార్లు మొదలగు వాహనాలపై వెళ్తూ జెండాలను ఊపుతూ ప్రభువైన ఏసుక్రీస్తు పునరుత్థానం సందేశాన్ని గుర్తు చేసుకుంటూ రన్ ఫర్ జీసస్ శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా దైవజనులు మాట్లాడుతూ..ఏసుక్రీస్తు మానవాళి రక్షణ కోసం ఈ లోకంలో జన్మించారని, అందరిని సమానంగా చూడాలని, ప్రేమ, కరుణ భావాలతో మెలగాలని చెప్పిన కరుణామయుడన్నారు. వర్డ్ అండ్ డీడ్ స్కూల్ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో అనేకమంది దైవజనులు ఏసుప్రభు గొప్పతనాన్ని గురించి కొనియాడుతూ, గీతాలాపనలు చేస్తూ ప్రభువు జనన మరణ పునరుద్ధానమును గూర్చి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సుమారు 1500 మంది క్రైస్తవ బిడ్డలు హాజరై ప్రభువును కీర్తిస్తూ ఘనపరిచారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు, క్రైస్తవ సోదర, సోదరీమణులు, యువత, పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పెద్ద చెరువు కట్ట మరమ్మతుకు శ్రీకారం

- **పబ్బ మహేష్ గుప్తాను అభినందించిన వివిధ గ్రామాల ప్రజలు**



**చట్టం, శివ్వంపేట :** మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రం పంచాయతీ పరిధిలోని పెద్ద చెరువు కట్ట వల్ల వాహనదారులు నడిచి వెళ్లే ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే .చెరువు కట్ట మరమ్మత్తుకు నోచుకోక వివిధ గ్రామాల ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారు. ఈ విషయాన్ని శివ్వంపేట మాజీ జెడ్పిటిసి సభ్యులు ప్రముఖ సంఘ సేవకులు పబ్బా మహేష్ గుప్తా దృష్టికి మండలంలోని పిల్లుట్ల రత్నాపూర్ అల్లీపూర్ లింగోజిగూడ కొత్తపేట ప్రజలతోపాటు వివిధ గ్రామాల వివిధ గిరిజన తండాల వాసులు తీసుకురావడం జరిగింది. వారి విజ్ఞప్తిపై వెంటనే స్పందించిన మాజీ జడ్పిటిసి సభ్యులు పబ్బా మహేష్ గుప్తా సుమారు మూడు లక్షల తన సొంత డబ్బులు వెచ్చిస్తూ శనివారం నాడు కట్ట మరమ్మత్తులకు శ్రీకారం చుట్టడం జరిగింది. వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ముఖ్య నాయకులు ప్రజల సమక్షంలో శనివారం నాడు కొబ్బరికాయలు కొట్టి మరమ్మత్తు పనులు ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా పబ్బ మహేష్ గుప్తా మాట్లాడుతూ అన్ని గ్రామాల ప్రజలు తన బంధువులుగా భావించే వారికి సులువుగా రహదారి ఉండాలని ఈ చెరువు కట్టను బాగు చేయిస్తున్నట్లు ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలిపారు. అందరూ బాగుండాలి అందులో నేనుండాలి, అనే సంకల్పంతో ఆయా గ్రామాల్లో సేవా కార్యక్రమాలు కూడా చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వై. రమణ గౌడ్, ఎంపీపీ మాజీ ఉపాధ్యక్షులు రమాకాంత్ రెడ్డి, శివ్వంపేట మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ రాజీపేట పద్మా వెంకటేష్, పార్టీ సీనియర్ నాయకులు ముదగళ్ల లక్ష్మీనరసయ్య, బాసంపల్లి రామా గౌడ్, వంజరి కొండల్ 1,పోచా గౌడ్, ముదగళ్ల సింహం, ముద్ద గళ్ళ రాజు, పంబాల సంతోష్, వర గంటి రమేష్ గుప్తా, సారా శేఖర్ గౌడ్, తదితరులు ఉన్నారు.

## విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలకు పంపించండి



**చట్టం, ధర్పల్లి:** తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకే పంపించాలని, ధర్పల్లి మండలం దమ్మన్నపేట ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామచందర్, నవీన్ తల్లిదండ్రులకు సూచించారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా శనివారం గ్రామ శివారులో నిర్వహిస్తున్న ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి వారు పాఠశాలల గురించి వివరించారూ. ప్రభుత్వ పాఠశాలలో సుశిక్షితులైన ఉపాధ్యాయులు ,విద్యార్థులకు ఉచిత పుస్తకాలు, యూనిఫాంలు మధ్యాహ్న భోజనం ఆటలాడుకోవడానికి విశాలమైన మైదానాలు ఉంటాయని, అన్ని రకాల సౌకర్యాలు విద్యార్థులకు అందుతాయని వారు తెలిపారు. సెలవు రోజుల్లో విద్యార్థుల తల్లిదండ్రులు ఆలోచించుకొని ప్రభుత్వ బడుల్లోకి తమ పిల్లలను పంపించాలని వారు తల్లిదండ్రులను కోరారు. ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

## భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూ భారతి



**చట్టం, వికారాబాద్ ప్రతినిధి :** శనివారం మర్పల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ మాట్లాడుతూ... రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి నూతన చట్టాన్ని ప్రవేశపెట్టిందని కలెక్టర్ తెలిపారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, ముటేషన్, నిషేధిత భూములు, ఆర్ ఓ ఆర్ మార్పులు చేర్పులు, సాదా బైనామాలు వంటి సేవలు సులభతరం అవుతుందని ఆయన తెలిపారు. ప్రభుత్వం ప్రజలకు సరళంగా ఉండే విధంగా గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి రూపొందించడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రజలు ప్రభుత్వ కార్యాలయ చుట్టూ తిరగకుండా గ్రామాల్లోకి ప్రజలు దగ్గరకు అధికారులు వచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. అవగాహన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, ఆర్డీఓ వాసు చంద్ర, తహసిల్దార్ మునీరుద్దీన్, మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డితో పాటు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫాంహౌజ్‌లో పేకాట శిబిరంపై మెరుపు దాడులు



**చట్టం, తూప్రాన్:** మనోహరాబాద్ మండలం కూచారం గ్రామ శివారులోని వింటర్ గ్రీన్ ఫాంహౌజ్ లోని పేకాట శిబిరం పై తూప్రాన్ పోలీస్ సిఐ రంగ కృష్ణ నేతృత్వంలో ఎస్.ఐ సుభాష్ గౌడ్, తమ పోలీసు సిబ్బంది తో కలిసి శుక్రవారం రోజు అర్ధరాత్రి మెరుపు దాడులు చేసి మూడు కార్లు, 8 సెల్ ఫోన్లు, 11580 రూపాయలు సీజ్ చేసి, 8మంది పేకాట రాయుళ్లు అరెస్ట్ రిమాండ్ కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. వివరాల్లోకి వెళితే నమ్మదగిన సమాచారం మేరకు తూప్రాన్ పోలీస్ సిఐ రంగాకృష్ణ ఆధ్వర్యంలో మనోహరాబాద్ ఎస్సై సుభాష్ గౌడ్ మరియు స్టాఫ్ కలిసి శుక్రవారం అర్ధరాత్రి కూచారం గ్రామ శివారులోని వింటర్ గ్రీన్ పామ్ హౌజ్ పై దాడి చేసి పేకాట ఆడుతున్న 8 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి నుండి పేక ముక్కలు, 3 కార్లను, 8 సెల్ ఫోన్స్, 11,580 నగదు డబ్బును సీజ్ చేసి వారిపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సుభాష్ గౌడ్ తెలిపారు.

## ప్రారంభమైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం



**చట్టం, ఆర్మూర్:** ఆర్మూర్ మండలం కొమన్ పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా మొదటి విడత బెస్మెంట్ లెవెల్ లో భాగంగా 1 లక్ష రూపాయలు తోకల సంధ్యారాణి బ్యాంకు ఖాతాలో జమ అయినవి. నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇప్పిస్తానని మాట ఇచ్చిన ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డికి, కృతజ్ఞతలు తెలిపిన తోకల సంధ్యారాణి కుటుంబ సభ్యులు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కొమన్ పల్లి కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్ కుమార్ గౌడ్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## బాధితురాలికి సహాయం చేసిన ఎన్నారై



**చట్టం, మోస్రా :** నిజామాబాద్ జిల్లా మోస్రా మండల కేంద్రంలో డబుల్ బెడ్ రూమ్ లో నివాసం ఉంటున్న పోచమల్ల కులానికి చెందిన యాదమ్మ కూతురు మరమ్మ(22)అకాల మరణం చెందటంతో విషయం తెలుసుకున్న ఎన్ఆర్ఐ బిజెపి నాయకులు కోనేరు శశాంక్ తన వంతు సాయంగా మోస్రా మండల బిజెపి నాయకుల చేతులమీదుగా ఐదువేల రూపాయలు (5000) సాయం తల్లి యాదమ్మకు అందించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ గుత్ప జగన్మోహన్ రెడ్డి, మోస్రా మండల బిజెపి అధ్యక్షుడు అంగోళ్ల ప్రశాంత్, సీనియర్ నాయకుడు గుత్ప భూపాల్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ బొజ్జ సుదర్శన్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి, కోమిరిసాయిలు, దర్శనం లింగం, మల్లారం లక్ష్మారెడ్డి, హనుమ గౌడ్, నర్సారెడ్డి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు భూ భారతిపై అవగాహన కల్పించాలి

- **కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**



**చట్టం, ఎల్లారెడ్డి:** భూ భారతి చట్టం పై జిల్లాలోని ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతీ మండల కేంద్రంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. భూ భారతి చట్టం పై అవగాహన సదస్సులను జిల్లాలో ప్రారంభించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. అందులో భాగంగా శనివారం ఎల్లారెడ్డి మండలంలోని మీసాన్ పల్లి గ్రామంలో అలాగే నాగిరెడ్డిపేట మండలంలోని రైతువేదికల్లో నిర్వహించిన అవగాహన సదస్సులలో కలెక్టర్ మాట్లాడుతూ.. భూ భారతి చట్టం 14 ఏప్రిల్ 2025 న ప్రారంభించడం జరిగిందని, ఈ చట్టం పై ప్రజలకు, రైతులకు అవగాహన కల్పిస్తున్నామని, ధరణీ స్తానంలో భూ భారతి భూమి హక్కుల చట్టం తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఇందులో అన్ని రకాల అప్లికేషన్స్ ఉన్నాయని, హక్కుల రికార్డులలో తప్పుల సవరణ చేసుకోవచ్చని, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడానికి ముందు భూముల సర్వే, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం జరుగుతుందని, 2014 జూన్ 2 కంటే ముందు గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ భూమిని సాదా బైనామ ద్వారా కొనుగోలు చేసి, గడచిన 12 ఏండ్లుగా అనుభవంలో ఉంటూ అక్టోబర్ 12వ తారీకు 2020 నుండి నవంబర్ 10వ తారీకు 2020 మధ్య కాలంలో క్రమబద్ధీకరణ కోసం రైతులు పెట్టుకున్న దరఖాస్తులపై ఆర్డీఓ లు విచారణ చేసి అర్హత ఉన్న వారి నుండి ప్రస్తుత రిజిస్ట్రేషన్ , స్టాంప్ డ్యూటీ వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని తెలిపారు. అట్టి వాటిని రికార్డు లలో నమోదు చేసి పట్టాదారు పాసు పుస్తకం ఇస్తారని తెలిపారు. వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్ చేసే ముందు నిర్ణీత కాలంలో విచారణ, పాసు పుస్తకాలలో భూమి పటం, భూముల సమస్యలు పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉంటుందని తెలిపారు. తహసీల్దార్ చేసిన మ్యుటేషన్లపై లేదా జారీచేసిన పాసుపుస్తకాలపై అభ్యంతరాలు ఉంటే ఆర్డీఓ కు అప్పీలు చేసుకోవచ్చని, ఆర్డీఓ ఇచ్చిన తీర్పు పై అభ్యంతరం ఉంటే జిల్లా కలెక్టర్ కు అప్పీలు చేసుకోవచ్చని, కలెక్టర్ ఇచ్చిన తీర్పు పై అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ కు అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. భూదార్ కార్డుల జారీ, రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి చట్టంలో ఏమైనా అభ్యంతరాలు, అనుమానాలు ఉంటే నివృత్తి చేసుకోవచ్చని తెలిపారు. గతంలో ధరణీలో అప్పీలు కు ఆస్కారం లేనందున సివిల్ కోర్టుకు వెళ్ళవలసి ఉండేదని, ప్రస్తుతం తహసీల్దార్ ఇచ్చిన తీర్పులో అభ్యంతరం ఉంటే సర్దుకు, ఆర్డీఓ తీర్పులో అభ్యంతరం ఉంటే కలెక్టర్ కు అప్పీలు చేసుకోవచ్చని, కలెక్టర్ ఇచ్చిన తీర్పు అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ కు అప్పీలు చేసుకునే ఆస్కారం ఉంటుందని తెలిపారు. అనంతరం ఆర్డీఓ మన్నే ప్రభాకర్ మాట్లాడుతూ, భూ భారతి చట్టాన్ని సరళీకృతం చేయడం జరిగిందని, ఈ చట్టం గురించి ప్రజలకు, రైతులకు తెలిసే విధంగా ప్రతీ మండలంలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడం జరుగుతున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రజిత, ఆయా మండలాల తహసీల్దార్లు, గ్రామస్తులు, రైతులు, పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ సహజమే

- **జిల్లా విద్యాధికారి రాధా కిషన్**



**చట్టం, శివ్వంపేట :** ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న ప్రతి ఉద్యోగి పదవి విరమణ సహజమేనని జిల్లా విద్యాధికారి రాధా కిషన్ అన్నారు. మండల కేంద్రమైన శివ్వంపేటలోని జిల్లా పరిషత్తు పాఠశాలలో తెలుగు పండితులుగా పనిచేస్తున్న పద్మావతి నరసింహ శర్మ పదవీ విరమణ కార్యక్రమం శనివారం నాడు జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాధికారి రాధా కిషన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు పదవి విరమణ పొందిన నరసింహ శర్మ ఇతరు ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలవడం గొప్ప విషయంగా ఆయన అభివర్ణించారు. జిల్లాలోని శివ్వంపేట మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల చక్కని ఫలితాలు వస్తున్న విషయాన్ని జిల్లా విద్యాధికారి రాధా కిషన్ గుర్తు చేశారు. మండల విద్యాధికారి కే. బుచ్చానాయక్ మాట్లాడుతూ విద్యార్థుల సాధక బాధకాలు ప్రతిరోజు తెలుసుకొని వారి సమస్యలను తక్షణమే పరిష్కరించి గొప్ప ఉపాధ్యాయులు నరసింహ శర్మ అంటూ ఆయన గుర్తు చేశారు, పది సంవత్సరాలు శివ్వంపేట ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు చక్కని బోధన అందించారని ఆయన నరసింహ శర్మను అభినందించారు. తెలుగు పండితులు వామన్ శర్మ మాట్లాడుతూ ఈ ఉపాధ్యాయులు పద్మావతి నరసింహ శర్మ అంటూ ఆయన ప్రత్యేకంగా అభినందించారు, ఉపాధ్యాయ బృందానికి నరసింహ శర్మ బదిలీ లోటు మరవలేక పోతున్నామని అభిప్రాయపడ్డారు వెల్దుర్తి మండల విద్యాధికారి యాదగిరి మాట్లాడుతూ నరసింహ శర్మ ప్రతి ఒక్కరిలో చిన్న పెద్ద అని తేడా లేకుండా కలుపుగోలుగా ఉండేవారిని ఆయన అన్నారు, జిల్లాలోని నరసింహ శర్మ లాంటి ఉపాధ్యాయులు అరుదుగా ఉంటారని ఆయన అన్నారు, అనంతరం పదవీ విరమణ పొందిన పద్మావతి నరసింహ శర్మను వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు ఆయా పాఠశాలకు చెందిన విద్యార్థులు సహచర ఉపాధ్యాయులు పద్మావతి నరసింహ శర్మను ఘనంగా సన్మానించి మెమొంటోలు అందజేసి వీడ్కోలు పలికారు,తండ్రి లాగా ఉండి ఉపాధ్యాయులు నరసింహ శర్మ పదవీ విరమణ పొందడం పట్ల మీరు వెళ్లొద్దు అంటూ విద్యార్థులు విలపించిన దృశ్యాలు వేదిక పరిసరాల్లో కనిపించాయి. ఈ కార్యక్రమంలో శివ్వంపేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలచంద్రం ఉపాధ్యాయులు గంగాల రమేష్ వివిధ పాఠశాల చెందిన ఉపాధ్యాయులు కూడా పాల్గొన్నారు.

## స్రవంతి నవీన్ గుప్తాను అభినందించిన కలెక్టర్

- **మోడల్ స్కూల్‌కు దీటుగా ప్రాథమిక పాఠశాల అంటూ కితాబు**



**చట్టం, శివ్వంపేట :** మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రంలోని మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా నిర్మించిన ప్రాథమిక పాఠశాలకు నిధులు నిలిచిపోవడంతో కాంట్రాక్టర్ మధ్యలోనే పనులు వదిలివేసి వెళ్లిపోయారు. దీంతో ఉపాధ్యాయులు విద్యార్థులు అనేక సంవత్సరాలుగా ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగింది. ఉపాధ్యాయుల ద్వారా విషయం తెలుసుకున్న శివ్వంపేట మాజీ సర్పంచ్ పులిమామిడి స్రవంతి నవీన్ గుప్తా సహృదయంతో విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని రాజకీయాలకు అతీతంగా పాఠశాల మరమ్మత్తుకు నేనున్నానంటూ ముందుకు వచ్చి దాదాపు తొమ్మిది లక్షల వరకు తన సొంత డబ్బులు ఖర్చు చేసి పాఠశాల మరమ్మతులో భాగంగా పాఠశాలకు డోర్లు, కిటికీలు, ఫ్యాన్లు గ్రీన్ బోర్డ్స్ నీటి సౌకర్యం కోసం వాటర్ ట్యాంక్ పాఠశాల ఆవరణలో చిన్నారులకు అహ్లాదకరమైన వాతావరణం కల్పించడానికి మహనీయుల చిత్రపటాలు పిల్లలకు విద్యాబోధనకు ఉపయోగకరమైన తెలుగు వర్ణమాల పిల్లల పెయింటింగ్ మొదలగు వాటిని పిల్లలకు ఏర్పాటు చేసిన విషయం అందరికీ తెలిసింది, ఇందులో భాగంగా శనివారం నాడు శివ్వంపేటలో పర్యటించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ స్రవంతి నవీన్ గుప్త మరమ్మతులు చేయించి ఉపాధ్యాయులు పిల్లలకు అప్పగించిన ప్రాథమిక పాఠశాలను సందర్శించి స్రవంతి నవీన్ గుప్తాను ప్రత్యేకంగా అభినందించారు. మోడల్ పాఠశాలలగా మార్చడం పట్ల నవీన్ గుప్తా పని తీరు బేష్ అని కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్రాజ్ స్రవంతి నవీన్ గుప్తాను ప్రత్యేకంగా అభినందిస్తూ ఘనంగా సన్మానించారు.

## జిల్లాలో 17మందికి హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి

- **అభినందించిన జిల్లా ఎస్పీ**



**చట్టం, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా పోలీస్ శాఖలో సమర్థవంతంగా విధులు నిర్వర్తిస్తున్న 17 మంది పోలీస్ కానిస్టేబుళ్లకు హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి లభించింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శనివారం నాడు ఎస్పీ కార్యాలయంలో కార్యాలయంలో నూతనంగా పదోన్నతి పొందిన హెడ్ కానిస్టేబుళ్లతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పదోన్నతి పొందిన అధికారులందరినీ పేరుపేరున అభినందించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ, పదోన్నతి అనేది కేవలం హోదాలో మార్పు మాత్రమే కాదని, ఇది మరింత పెరిగిన బాధ్యత అని గుర్తుంచుకోవాలని సూచించారు. హెడ్ కానిస్టేబుల్‌గా విధి నిర్వహణలో మరింత అంకితభావం, క్రమశిక్షణ, నిజాయితీ, వృత్తి నైపుణ్యంతో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. ప్రజలతో స్నేహపూర్వకంగా మెలగుతూ, వారి సమస్యల పట్ల మానవతా దృక్పథంతో స్పందించి, చట్ట పరిధిలో వారికి సత్వర న్యాయం అందించేందుకు కృషి చేయాలని ఎస్పీ నూతన హెడ్ కానిస్టేబుళ్లకు తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణలో హెడ్ కానిస్టేబుళ్ల పాత్ర అత్యంత కీలకమని, నిబద్ధతతో పనిచేసి ప్రజల మన్ననలు పొందాలని, తద్వారా జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ నియమ నిబంధనలను, చట్టాలను గౌరవిస్తూ, ఉన్నతాధికారుల ఆదేశాలను పాటిస్తూ, తమ పరిధిలోని జూనియర్ సిబ్బందికి ఆదర్శంగా నిలవాలని ఎస్పీ సూచించారు. పదోన్నతి పొందిన హెడ్ కానిస్టేబుళ్లు తమ నూతన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తూ, వారికి ఎస్పీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో పదోన్నతి పొందిన హెడ్ కానిస్టేబుళ్లు తమకు లభించిన గుర్తింపు పట్ల ఆనందం వ్యక్తం చేసి, జిల్లా ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపారు. తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, మరింత ఉత్సాహంతో పనిచేస్తామని వారు పేర్కొన్నారు.

## కల్తీ కల్లు, మాదకద్రవ్యాలపై అవగాహన



**చట్టం, మద్నూర్ :** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం మద్నూర్ మండల కేంద్రంలో శనివారం రోజు ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో ప్రజలలో "కల్తీ కల్లు, నివారణపై డ్రగ్స్, గంజాయి వాడటం వలన కలిగే దుష్ప్రభావాల పై అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దరస్వర్ సాయిలు, నార్కోటిక్ సిఐ శ్రీనివాస్, ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎస్సై విజయ్ కొండ ఈ సందర్భంగా మాట్లాడుతూ, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలు, పౌరులుగా తమ పాత్ర ఎలా ఉండాలి, NDPS act తదితర అంశాల గురించి ప్రజలకు వివరించారు. యువత ఈ దారుణపు అలవాట్ల నుంచి దూరంగా ఉండాలన్న సందేశాన్ని ఇచ్చారు. నార్కోటిక్ సీఐ మాట్లాడుతూ, " డ్రగ్స్ బారిన పడిన వ్యక్తులు జీవితంలో దాని నుండి తప్పించుకోలేరని ఆ వ్యసనం నుండి దూరంగా ఉండాలని ,గ్రామీణ ప్రాంతాలలో దీన్ని నివారించడంలో యువత తో పాటు ప్రతి ఒక్కరి భాగస్వామ్యం తప్పనిసరి అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సలాబత్పూర్ హనుమాన్ టెంపుల్ చైర్మన్ రామ్ పటేల్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు హన్మాండ్లు స్వామి ,జావిద్ పటేల్ , చందు, తదితరులు పాల్గొన్నారు.

## మా భూములు మాకు కావాలి

- **ఎంపీకి భూ బాధితుల మొర**



**చట్టం, రామాయం పేట :** సంగారెడ్డి నుండి ఎల్కతుర్తి వరకు వెళ్లే నేషనల్ హైవే బైపాస్ విషయమై రైతులు ఎంపీ మెదక్ మొర పెట్టుకొన్న రామాయంపేట రైతులు అందరూ విభేదించారు. అనంతరం సమావేశం మొత్తం విచ్చిన మైనది. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రజనీకుమారి, ఆర్డిఓ రమాదేవి, అడిషనల్ కలెక్టర్ ఎంపీ రఘునాథన్ రావు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## బీఎస్పీ నూతన కార్యవర్గం ఎన్నిక




**చట్టం, ఆర్మూర్ :** బహుజన్ సమాజ్ పార్టీ బాల్కొండ అసెంబ్లీ నియోజక వర్గ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందని బీఎస్పీ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కొమిరె సుధాకర్ తెలిపారు. ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని ప్రెస్ క్లబ్ భవనంలో వారు మీడియాతో మాట్లాడారు. బాల్కొండ అసెంబ్లీ కమిటీ అధ్యక్షులుగా నవీన్, ఉపాధ్యక్షులుగా శ్రీకాంత్, జనరల్ సెక్రెటరీగా సురేష్, ఇంచార్జ్ గా భూమేష్, కోశాధికారిగా సందీప్, బిఎస్పీ కన్వీనర్ సందీప్ లు నియమించబడ్డారు.

## అంగన్వాడి కేంద్రంలో పోషణ్ పక్వాడ్



**చట్టం, బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం బిచ్కుంద మండలం కందర్ పల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వాడ్ కార్యక్రమం అంగన్వాడి టీచర్ విజయలక్ష్మి నిర్వహించడం జరిగింది, పోషన్ పక్వాడ్ భాగంలో పోషక ఆహారము గురించి అంగన్వాడీ టీచర్ మాట్లాడుతూ మనము రోజు తినే ఆహారంలో సూక్ష్మ పోషకాలు శూల పోషకాలు అదేవిధంగా ఆకుకూరలు కూరగాయలు పండ్లు తీసుకోవాలని మరియు పప్పు దినుసులు చిరుధాన్యాలు తినాలని చెప్పారు గర్భిణి బాలింతలు అంగన్వాడి కేంద్రంలో ఒక్క పూట అన్నము తినాలని చెప్పారు ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ కళ్యాణి మేడం గ్రామ పంచాయతీ సెక్రెటరీ పూజ మరియు గర్భిణీలు బాలింతలు పిల్లలు పాల్గొనడం జరిగింది.

## కల్తీ కల్లు, మాదకద్రవ్యాలపై అవగాహన



**చట్టం, నిజాంసాగర్ :** నిజాంసాగర్ మండల కేంద్రంలో, వడ్డేపల్లి గ్రామంలో కల్తీ కల్లు, డ్రగ్స్, గంజాయి వాడకంపై అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిజాంసాగర్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ గారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆర్కోటిక్ సీఐ సమ్యా నాయక్ మరియు ఎస్సైలు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్యపరమైన, సమాజపరమైన భయానక పరిణామాలను ప్రజలకు వివరించారు. యువత ఈ దారుణపు అలవాట్ల నుంచి దూరంగా ఉండాలన్న సందేశాన్ని ఇచ్చారు. అనంతరం మండల అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ మాట్లాడుతూ..మన గ్రామీణ ప్రాంతాలలో ఈ సమస్యలు వృద్ధి చెందకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరికి బాధ్యత ఉంది. మేము రాజకీయ నాయకులుగా ముందుకు వచ్చి ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు కృషి చేస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఏలే మల్లికార్జున్,తహసిల్దార్ బిక్షపతి,ఎస్ఐ శివకుమార్,ఎపిఎం రాం నారాయణ,ప్రజా పండరి వైద్య సిబ్బంది సలోమీ, లక్ష్మి,సునీత, పాఠశాల విద్యార్థులు,అంగన్ వాడి కార్యకర్తలు,ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

- **నూతన ఆర్‌వోఆర్ - భూ భారతి చట్టంతో శాశ్వత పరిష్కారం**
- **సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి**

**చట్టం, సిద్దిపేట ప్రతినిధి :** భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నూతన అర్ ఓ అర్ భూ భారతి చట్టం రూపకల్పన చేసిందని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అన్నారు. శనివారం నారాయణరావు పేట మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి, జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) అబ్దుల్ హమీద్ తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. భూ భారతి చట్టం లోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...భూ సమస్యల పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (రికార్డు ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్) చట్టం 14 ఏప్రిల్ 2025 అమల్లోకి వచ్చిందని ఈ చట్టంపై రైతులకు అవగాహన కల్పించేందుకు జిల్లాలో ఏప్రిల్ 17 నుంచి ఏప్రిల్ 30 వరకు ప్రతి మండల కేంద్రంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని అన్నారు. భూ భారతి చట్టం ప్రకారం ఏ సమస్యను ఎవరు ఎన్ని రోజులలో పరిష్కరించాలి. అది పరిష్కారం కాకుంటే ఎలా అప్పీల్ కు వెళ్లాలని దానిపై స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేసిందని, సీసీఎల్ఏ కు వెళ్లే అవసరం లేకుండా జిల్లా స్థాయిలోనే భూ సమస్యలను పరిష్కరించుకునేందుకు తహసిల్దార్, ఆర్డీవో, కలెక్టర్ కు అధికారాలను అప్పగించిందని అన్నారు. భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్ల పై భూ భారతి చట్టం ప్రకారం అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని, రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం పై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయం పై భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చని, గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, నేడు ఆ అవసరం లేకుండా అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించిందని అన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూ ఆదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని అన్నారు. ప్రస్తుతం ధరణి లో ఉన్న భూ రికార్డులు భూభారతి చట్టంలో కొనసాగుతాయని తెలిపారు. భూ హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అర్హులైన వారు మన జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని, ఆ దరఖాస్తులను పరిశీలించి రెవెన్యూ డివిజన్ అధికారి, జిల్లా కలెక్టర్ ఒక నిర్ణయం తీసుకుంటారని, దరఖాస్తుదారునికి ఏమైనా అభ్యంతరాలు ఉంటే కలెక్టర్ కి, భూమి ట్రిబ్యూనల్ లో అప్పీల్ చేసుకోవచ్చని తెలిపారు. బిబిఎన్ పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. వారసత్వం లేదా వీలు నామా ద్వారా భూమిపై హక్కుల సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి హక్కుల రికార్డుల్లో మ్యూటేషన్ చేస్తారని, నిర్ణిత గడువులోగా పూర్తి చేయకుంటే ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందని అన్నారు. భూ భారతి చట్టంలో ఎలాంటి సమస్యలు ఉన్న అధికారుల దృష్టికి తీసుకురావాలని వ్యక్తిగత సమస్యలు ఉన్న యెడల ప్రతి సోమవార నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో వేస్తే నాతో పాటు అందరూ అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సదానందం, మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి, అధికారులు, మండలాల నుండి వచ్చిన రైతులు తదితరులు పాల్గొన్నారు.




## రోడ్డు నిర్మాణంలో అలసత్వంతో ఒకరి ప్రాణం బలి



**చట్టం, రామాయంపేట :** రామాయంపేట మండలం కోనాపూర్ గ్రామంలో గల బ్రిడ్జ్ వద్ద రోడ్డు నిర్మాణంలో గల లోపం సరిచేయక అలాగే రోడ్డు నిర్మాణం చేయడంలో అలసత్వం వహించిన అక్కడ ప్రమాదం సంభవించిన ఘటన కళ్ళముందే డీ కొట్టుకొని స్పృహ కోల్పోయిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఇంతకుముందు మృత్యు వంకలు శీర్షిక నా ప్రచురితమైన ఎన్నో ఎన్నో ప్రమాదాలైన రహదారిని చక్కగా చేయడం లేదు. నీకెంతమంది భలే దాక చూస్తారో నీకు సరి చేస్తారు వేచి చూడాల్సిందే.

## వరి కుప్పలపై పడుకున్న వ్యక్తి మృతి



**చట్టం, భీంగల్ :** నిజామాబాద్ జిల్లా తాళ్లపల్లి గ్రామంలోని దారుణ ఘటన చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం పరమేష్ కుమార్, అనే మృతుడు బీహార్ కి చెందిన సూరజ్ కుమార్ S/o బెచన్ సర్దార్ మరి కొంత మంది నెల రోజుల క్రితం తాళ్ళపల్లి సొసైటీ కి వడ్లను సంచులలో నింపి లారీలలో లోడ్ చేయించే పని మిద తాళ్ళపల్లి గ్రామానికి వచ్చి ఇక్కడే ఉంటున్నారు. అయితే తేది 18. ఏప్రిల్ 2025 పని ముగించుకొని రూమ్ కి వచ్చిన తర్వాత మృతుడు ఇంట్లో వాళ్ళకి ఫోన్ మాట్లాడుకుంటూ బయటకి వెళ్లి ఫోన్ మాట్లాడిన తర్వాత అక్కడే ఉన్న వరికుప్పల దగ్గర పడుకున్నాడు, లారీ నంబర్ TS 16 UB 6789 గల లారీ డ్రైవర్ అయిన రౌతు రాజు అజాగ్రత్తగా మృతుడిని గమనించకుండా అతనిపై నుండి లారీ టైర్ ఎక్కించగా మృతుడు అక్కడికక్కడే మృతి చెందినాడు. పిర్యాదు పరమేష్ కుమార్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నట్లు స్థానిక ఎస్సై జి. మహేష్ కుమార్ తెలిపారు.

## రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత

- **మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి**



**చట్టం, మెదక్ ప్రతినిధి :** రోడ్డు ప్రమాదాలకు గురై తల్లిదండ్రులకు తీరని దుఃఖం మిగల్చవద్దు. జాతీయ రహదారులపై ఎక్కడపడితే అక్కడ వాహనాలు అనుమతి లేకుండా పార్కింగ్ చేస్తే చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. శనివారం జిల్లా పోలీసు కార్యలయంలో జిల్లా ఎస్పీ డి. ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కేవలం మానవ తప్పిదాలు, నిర్లక్ష్యం, అజాగ్రత్తవల్లనే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి అని అన్నారు. చాలామంది రోడ్డు ప్రమాదాల బారిన పడి అర్ధాంతరంగా చనిపోతున్నారని అన్నారు. జాతీయ రహదారి వెంట ఉండే గ్రామాల ప్రజలు, వ్యవసాయ పనులకు వెళ్ళే వారు జాగ్రత్తగా వెళ్ళాలని సూచించారు. ప్యాసింజర్ వాహనాలపై పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించడం, అధిక లోడుతో వాహనాలు నడపడం ప్రమాదకరం అన్నారు. రహదారులపై వాహనాలను ఎక్కడపడితే అక్కడ అనాతరైజ్డ్ పార్కింగ్ చేస్తే అలాంటి వాహనాలపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అధిక లోడ్ వల్ల వాహనాలు కడిషన్ తప్పి డ్రైవర్ సరైన పద్ధతిలో వాహనాన్ని నడపడం ఇబ్బంది అవుతుంది అన్నారు. జిల్లాలో నిత్యం వాహనాల తనిఖీలు నిర్వహిస్తూ నిభందనలు ఉల్లంఘించిన వారిపై జరిమాలు, కేసులు నమోదు చేస్తున్నాము అని అన్నారు. వాహనదారులు కూడా బాధ్యతగా ఉంటూ నిభందనలు పాటించాలని అన్నారు. రోడ్డు భద్రతా ప్రమాదాల నివారణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని నియమ నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలని కోరారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దు, హెల్మెట్ ధరించాలి, సీటు బెల్ట్ విధిగా పెట్టుకోవాలి, అధికవేగంతో వాహనం నడపవద్దు, వాహన సామర్థ్యానికి మించి రవాణా చేయవద్దు, రాంగ్ పార్కింగ్, రాంగ్ రూట్ ప్రయాణం చేయవద్దు, ట్రిపుల్ రైడింగ్, బైక్ రేసింగ్ చేయవద్దు. అజాగ్రత్తతో వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలకు గురై కుటుంబాలకు దుఃఖం మిగల్చవద్దు అని, ప్రతి ఒక్కరూ సురక్షితంగా గమ్యానికి చేరుకోవాలని అన్నారు.

## ఘనంగా శాటిలైట్ టెక్నాలజీ డే




**చట్టం, రామగుండం :** ఇస్రో ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న శాటిలైట్ టెక్నాలజీ డే 2025, ఆర్యభట్ట కృత్రిమ ఉపగ్రహం ప్రవేశపెట్టి నేటితో సరిగ్గా 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సింగరేణి పాఠశాల సెక్టార్ 2లో ఆర్యభట్ట విజయోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు సాంకేతిక అంతరిక్ష పరిజ్ఞానాన్ని పెంచుకోవాల్సిందిగా సూచించారు. అదేవిధంగా సైన్స్ ఉపాధ్యాయులు ఆర్యభట్ట ఉపగ్రహం గురించి ఎన్నో విషయాలను తెలియజేశారు. ఈ సందర్భాన్ని పునస్కరించుకొని నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి హెడ్మిస్ట్రెస్ స్వర్ణలత, రాధిక, సుజాత, శ్రీలత, రేష్మ తదితర ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జైబాపు, జై భీమ్, జై సంవిధాన్

- **ముఖ్యఅతిథిగా పాల్గొన్న తూంకుంట నర్సారెడ్డి**



**చట్టం, తూప్రాన్ :** మహాత్మగాంధీ భారత నైతికతను కాపాడితే బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ హక్కులను కల్పించారని వారి ఆశయాలను పరిరక్షించాలని జైబాపు, జైభీం, జై సంవిధాన్ కార్యక్రమం చేపట్టి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు సిద్దిపేట జిల్లా డిసిసి అధ్యక్షుడు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి అన్నారు. శనివారం తూప్రాన్ బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ చౌక్ లో కాంగ్రెస్ నాయకులతో, కార్యకర్తలతో ప్రతిజ్ఞ చేయించి పాదయాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రంలోని బెల్గాంలో మహాత్మా గాంధీ నిర్వహించిన కార్యక్రమం 100 ఏళ్లు పూర్తి అయిన సందర్భంగా దేశంలోని ప్రతి గ్రామంలో జైబాపు,జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా నేడు తూప్రాన్ పట్టణంలో పెద్ద ఎత్తున ప్రతిజ్ఞ చేయించి వాడ వాడలో శోభాయాత్ర నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ మామిండ్ల జ్యోతి కృష్ణ, వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, కౌన్సిలర్లు పల్లెర్ల రవీందర్ గుప్త, కోడిప్యాక నారాయణ గుప్త, రామునిగారి శ్రీశైలంగౌడ్, జిన్నా భగవాన్ రెడ్డి, పడాలపల్లి సిద్ధిరాములుగౌడ్, లింగారెడ్డిపల్లి పెంటాగౌడ్, నర్సంపల్లి జింక మల్లేశం, కొత్తపల్లి నర్సింగరావు, గుర్రం రాము, రామునిగారి నాగరాజుగౌడ్, ఉమర్ భాయ్, హజార్, సమీర్, ఆసును, షరీఫ్ భాయ్, షారుక్, బజారు విశ్వరాజు, దుర్గం నగేష్, బొల్లు నాగులు, దీపక్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, అనిల్, బాయికాడి వెంకటేష్, మామిండ్ల యాదగిరి, తుమ్మెట శ్రీనివాస్ యాదవ్, జంగం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## కిచెన్ షెడ్, డయాస్ షెడ్‌లను ప్రారంభించిన ఎమ్మెల్యే



**చట్టం, తుర్కయంజాల్ :** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని కోహెడ ప్రభుత్వ పాఠశాలలో క్యూబ్ ఫోర్ ఫౌండేషన్ సహకారంతో నిర్మించిన కిచెన్ షెడ్ మరియు డయాస్ షెడ్ లను శనివారం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నూతన కిచెన్ షెడ్ మరియు డయాస్ నిర్మించిన క్యూబ్ ఫోర్ ఫౌండేషన్ నిర్వాహకులు కందాల కుశాల్ రెడ్డి, కందాల గోవర్ధన్ రెడ్డిలను ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అభినందించారు. వారు మున్ముందు ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేపట్టాలని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తే నాకు ముఖ్యం, ప్రైవేట్ కంటే దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లోనే సుశిక్షితులైన టీచర్లు ఉంటారని, అందువల్ల విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకొని మంచి మార్కులతో ఉత్తీర్ణులై, ఉన్నత ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రులకు అండగా నిలబడాలని, అప్పుడే తల్లిదండ్రులకు నిజమైన గుర్తింపు లభిస్తుందన్నారు. పాఠశాల ఆవరణలో రాత్రి వేళల్లో కొందరు వ్యక్తులు అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని, దీనివల్ల ఉదయం పూట విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పాఠశాల ఉపాధ్యాయులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వెంటనే స్పందించిన ఎమ్మెల్యే, అక్కడే ఉన్న సిఐ పల్స నాగరాజు గౌడ్ కు రాత్రిపూట గస్తీ పెంచాలని, అదే విధంగా ఆకతాయిలు దొరికినట్లయితే, వారు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని ఆదేశించారు. అదేవిధంగా స్కూల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. స్కూల్ అభివృద్ధికి తన వంతు సహకారం అందించడానికి ఎల్లప్పుడూ సిద్ధమేనన్నారు. పిల్లల కోసం రాజకీయాలకతీతంగా అందరూ కలిసి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. తమ ప్రభుత్వం ఇప్పటికే అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, ఇంకా కొన్ని సంక్షేమ పథకాలు కూడా అమలు చేయాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉందన్నారు. గత ప్రభుత్వం పదేళ్ల అధికారంలో ఉండి లక్షల కోట్ల రూపాయలు అప్పు చేసిందని, ఆఖరికి ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు ఇవ్వలేని దుస్థితికి తెస్తే మా ప్రభుత్వం దాన్ని సరిదిద్దిందన్నారు. ఒకప్పుడు కోహెడ గ్రామపంచాయతీ ఆదర్శ గ్రామమని, గత ప్రభుత్వంలో నాయకుల దూరదృష్టి, అవగాహన లేమితో అభివృద్ధికి నోచుకోలేక అవినీతి గ్రామంగా మారిందన్నారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, మరే ఇతర సమస్యలున్నా తన దృష్టికి తీసుకురావాలని ఎంఈఓకి సూచించారు. స్కూల్లో ఒక గ్రౌండ్, టాయిలెట్స్, ఒక రూమ్ కావాలని, ఇవి లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని హెడ్మాస్టర్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వెంటనే స్పందించిన ఎమ్మెల్యే క్యూబ్ ఫోర్ ఫౌండేషన్ కందాల కుశాల్ రెడ్డికి ఈ నిర్మాణాలు చేయాలని ఆదేశించారు. అనంతరం కుషాల్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ నిర్మాణాలు మూడు నెలల లోపు పూర్తి చేస్తామని ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, నాయకులు, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పల్లవి మోడల్ స్కూల్ వార్షికోత్సవం

- **నర్సరీ నుండి పీజీ వరకు విద్యార్థుల్లో నైపుణ్యత కల్పించడమే లక్ష్యం : డైరెక్టర్ డాక్టర్ పీ.వీ.రమణ**




**చట్టం, తూప్రాన్ :** కల్లాకపటం ఎరుగని పల్లవి మాడల్ స్కూల్ చిన్నారులు భగవంతునితో సమానమని సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ జానకిరామ్ అన్నారు. శనివారం ఓ ఫంక్షన్ హాల్ లో పల్లవి మాడల్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు సాంస్కృతిక కార్యక్రమాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ జానకిరామ్ మాట్లాడుతూ కొత్త విషయాలు తెలుసుకుంటున్న, నేర్చుకుంటున్న కొత్త బంగారు లోకం మన పల్లవి మాడల్ స్కూల్ విద్యార్థులు అని కొనియాడారు. నర్సరీ నుండి పీజీ వరకు విద్యార్థుల్లో నైపుణ్యత కల్పించడమే డైరెక్టర్ పీవీ రమణ కర్తవ్యం అని రమణ సార్ అంటేనే విద్య అని, విద్య అంటేనే రమణ సార్ అని సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ జానకిరామ్ తెలిపారు. అనంతరం తూప్రాన్ ఎస్ ఐ శివానందం మాట్లాడుతూ పల్లవి మాడల్ స్కూల్ విద్యార్థులంటేనే ఒక మంచి క్రమశిక్షణ కలిగిన వారని అలాంటి చిన్నారులను తీర్చిదిద్దుతున్న స్కూల్ యాజమాన్యం కృషి అసమానమని అన్నారు. అనంతరం టీవీ5 జర్నలిస్ట్ భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ రమణ సార్ అంటేనే బ్రాండ్ అంబాసిడర్ అని అటు నలంద విద్యా సంస్థల ద్వార పీజీ వరకు విద్యను అందిస్తూ చాలామంది విద్యార్థులను ప్రోత్సహించి ప్రయోజకులుగా తీర్చిదిద్దడంలో కృతాకృత్యులు అయ్యారని అన్నారు. మరో అడుగు ముందుకు వేసి పల్లవి మాడల్ స్కూల్ ద్వారా చిన్నారుల హృదయాలు దోచుకుంటున్నారని ప్రశంసలతో ముంచెత్తారు. ఈ కార్యక్రమంలో పల్లవి మాడల్ స్కూల్ టీచర్లు అనిల్ కుమార్, టి.శ్రీకాంత్, వేముల శ్వేత, ఎన్.శ్వేత, కావ్య, కవిత, కాజల్, శిరీష, కే.ప్రసన్న తోపాటు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులను ఓదార్చిన పట్టభద్రులు ఎమ్మెల్సీ అంజిరెడ్డి



**చట్టం, ముస్తాబాద్ :** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల్ మద్దిగుంట గ్రామంలో శుక్రవారం కురిసిన భారీ ఈదురు గాలులతో కూడిన వర్షానికి మద్దికుంట మొర్రాయి పల్లె గ్రామాల్లో నష్టపోయిన మామిడి మరియు వరీ పంటలను పరిశీలించిన రైతును ఓదార్చిన పట్టభద్రులు MLC చిన్న మైల్ అంజిరెడ్డి, వెంట జిల్లా అధ్యక్షులు రెడ్డ బోయిన గోపీ, మండల అధ్యక్షుడు అంజా గౌడ్, ఏలగిరి వరి వెంకటేష్, కోళ్ల కృష్ణ గౌడ్, రమేష్ రెడ్డి, బాలు, మల్లారపు సంతోష్ రెడ్డి, సింగపూర్ సత్తయ్య, కదిర తిరుపతి, నాయకులు, బాధిత రైతులకు నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## హనుమాన్ మందిరంలో సప్తహపారాయణం



**చట్టం, నిజాంసాగర్:** మండలంలోని జక్కాపూర్ గ్రామంలో హనుమాన్ మందిరంలో సప్తహ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. రోజు ప్రత్యేక పూజలు, హోమాలు, భజనలు, సప్తాహపారాయణతో ఆలయం భక్తిమయ వాతావరణాన్ని సంతరించుకుంది. దీంతో శనివారం నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ సప్తహపారాయణంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ.. ఈ తరహా ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో నైతిక విలువలను పెంపొందించేందుకు తోడ్పడతాయని అన్నారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## పాఠశాలలో విద్యార్థులకు డ్రస్సులు పంపిణీ



**చట్టం, మోస్రా :** నిజామాబాద్ జిల్లాలోని మోస్రా మండల కేంద్రంలోని శనివారం జిల్లా ప్రభుత్వ పాఠశాలలో ఎంఈఓ నాగనాథ్ మండల పరిధిలోని వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం ద్వారా ఉచితంగా బట్టల పంపిణీ చేయడం జరిగిందని ఎంఈఓ నాగనాథ్ తెలియజేశారు. ఈ డ్రెస్సెస్ ప్రతి విద్యార్థిని విద్యార్థులకు కొలతల ప్రకారం (మెజర్మెంట్)తీసుకున్న తర్వాత ఐకెపి మహిళల సహకారంతో కుట్టించి జూన్ మొదటి వారంలో ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులకు పంపించడం జరుగుతుందని ఎంఈఓ తెలియజేశారు. ఈ సమావేశంలో ఎంపీడీవో కే. శ్రీనివాస్, ఏపీఎం ముకీమ్, ఇన్చార్జ్ హెడ్మాస్టర్ బాలాజీ రావు, ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ శోబాబాయి, చింతకుంట పాఠశాల హెడ్మాస్టర్ మధుసూదన్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతి పొందిన సందర్భంగా ఘనంగా సన్మానం



**చట్టం, భీంగల్ :** నిజామాబాద్ జిల్లా భీంగల్ పట్టణ పరిధిలోగల మున్సిపల్ కార్యాలయం నందు శనివారం కమిషనర్ గోపు గంగాధర్ పదోన్నతి పొందిన సందర్భంగా గాను మున్సిపల్ సిబ్బంది, కమిషనర్ గ్రేట్ 3 నుండి గ్రేట్ 2 పదోన్నతి వచ్చినందున ఘనంగా సన్మానించారు. అనంతరం గౌరవ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ నరేందర్ ఆర్ ఐ బండి రాజేశ్వర్ వార్డ్ ఆఫీసర్. బిల్ కలెక్టర్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు సీఎమ్మారెఫ్ చెక్కుల పంపిణీ



**చట్టం, ఆర్మూర్:** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గంలోని మాక్లూర్ మండల కేంద్రంలో పలువురు బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. టి.లక్ష్మికి 26,000 రూపాయలు, జస్వంత్ కి 18,000 వేల రూపాయలు, ఆరె సావిత్రికి 15,500 రూపాయల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ హాస్పిటల్ లో సర్జరీ చేయించుకున్నారన్నారు. కాంగ్రెస్ నాయకులు ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డికి విన్నవించడంతో వారు స్పందించి వారి ఆదేశాలతో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వారి వారి కుటుంబ సభ్యులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన మాక్లూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు రవి ప్రసాద్, పిఎసిఎస్ చైర్మన్ ముల్లంగి అశోక్, ఇతర కాంగ్రెస్ నాయకులు. చెక్కులు ఇప్పించిన ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ్ అభియాన్



**చట్టం, మోస్రా :** నిజామాబాద్ జిల్లా మోస్రా మండల కేంద్రంలోని, ద్వాక్రా ఐకెపి భవనంలో శనివారం మోస్రా కేంద్ర పరిధిలోని అంగన్వాడీ టీచర్లతో బోధన్ ఐ సిడి ఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ పద్మజ సమావేశం ఏర్పాటు చేసారు. అంగన్వాడి సెంటర్ కు వచ్చే గర్భిణీ స్త్రీలు బలమైన సమతుల్యమైన పోషకాహారం తీసుకోవాలన్నారు. బలమైన ఆహారాన్ని ఐసిడిఎస్ ద్వారా ప్రతి గర్భిణీ మహిళా కు పంపిణీ చేస్తున్నామని తెలియజేశారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గర్భిణీ స్త్రీలు సమతూల్యమైన పోషకాహారం తీసుకున్నప్పుడే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యకరంగా, బలిష్టంగా, ఉండి భవితరాలకు మంచి జరుగుతుందని సిడిపిఓ పద్మజ అన్నారు. గర్భిణీ స్త్రీలకు సమతూల్యమైన పోషకాహార విషయాల గురించి ప్రతి అంగన్వాడి సెంటర్లో అంగన్వాడి టీచర్ గర్భిణీలకు తెలియచేయాలని అన్నారు. పోషణ్ అభియాన్ ప్రోగ్రాంలో భాగంగా అన్న ప్రసన్న, గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు చేయటం జరిగింది. ఈ అవగాహన కార్యక్రమంలో బోధన ప్రాజెక్ట్ ఐసిడిఎస్ సిడిపిఓ పద్మజ, మోస్రా ఎంపీడీవో కే. శ్రీనివాస్, ఎంఈఓ నాగనాథ్, ద్వాక్రా ఏపిఎం మొకీమ్, గ్రామపంచాయతీ సెక్రటరీ హంగర్గా శ్రవణ్ కుమార్,ఐ సి డి ఎస్ సూపర్వైజర్ సుమలత, మోస్రా సెక్టార్ అంగన్వాడీ టీచర్లు అంగన్వాడీ సెంటర్ కు వచ్చే లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

CHATTAM NEWS

చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

## ఆలయ నిర్మాణ ప్రదేశాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే



**చట్టం, రామగుండం :** రామగుండం బి పవర్ హౌస్ రహదారి సమీపంలో ఇటీవల వెలసిన ధనుర్ భాణ రామాంజనేయ స్వామి విగ్రహ నిర్మాణ పనులను ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి వెళ్లి పరిశీలించారు. సందర్భంగా కొండపై ఇటీవల బయటపడిన ఆంజనేయస్వామి విగ్రహానికి ప్రత్యేక పూజలు చేశారు. ఇదే స్థలంలో నిర్మాణం జరుగుతున్న 108 అడుగుల ఆంజనేయ స్వామి విగ్రహ నిర్మాణ పనులను ఆయన పర్యవేక్షించారు. నిర్మాణం చేస్తున్న సదరు కాంట్రాక్టర్ ను కలిసి వివరాలను అడిగి తెలుసుకున్నారు. రాముని కొండపై గతంలో బయటపడిన ధనుర్ భాణ ఆంజనేయస్వామి చిన్నపాటి విగ్రహం ప్రాంతంలోనే ఈ భారీ విగ్రహానికి శ్రీకారం చుట్టినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలు ఆధ్యాత్మిక చింతనలో ఉండాలన్నారు. అదేవిధంగా ఆంజనేయస్వామి దయతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ప్రజల ఆకాంక్ష మేరకు త్వరలోనే భారీ విగ్రహం రాముని గుండాల గుట్టపై రూపుదిద్దుకుంటుందని అన్నారు. ఇది తెలంగాణ ప్రాంతం లోనే ఆంజనేయ స్వామి విగ్రహం మణి మకుటంగా మారుతుందన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు ఉన్నారు.

## ఉద్యోగ విరమణ చేసిన ఉపాధ్యాయురాలికి సన్మానం



**చట్టం, రామగుండం :** గోదావరిఖని అశోక్ నగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలలో ఉద్యోగ విరమణ పొందిన తెలుగు ఉపాధ్యాయురాలు పర్రె అన్నపూర్ణను ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. పాఠశాలలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శాలువాలు, పులమాలలతో ఘనంగా సత్కరించారు. అలాగే బదిలీపై వెళ్తున్న స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్ గోసంగి భవానిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి మాధవి, ప్రధానోపాధ్యాయులు జింక మల్లేశ్, ఉర్దూ మీడియం ప్రధానోపాధ్యాయురాలు జి.భవాని, సీన ఉపాధ్యాయురాలు రమ, ఫిజికల్ డైరెక్టర్ కనుకుంట్ల లక్ష్మణ్, మనోహర్ నరేష్ సంపత్ రావు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జొన్న కొనుగోలు కేంద్రంతో దళారీ వ్యవస్థకు స్వస్తి



**చట్టం, నిజాంసాగర్ :** జొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటుతో రైతులకు దళారీ వ్యవస్థను స్వస్తి పలికినట్లు అవుతుందని నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ అన్నారు. ఆయన శనివారం మండలంలోని మల్లూర్ గ్రామంలో జొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ జొన్న కొనుగోలు కేంద్రంతో రైతులకు నేరుగా మద్దతు ధరపై తమ ఉత్పత్తిని విక్రయించే అవకాశాన్ని కల్పిస్తుంది. ఇది మధ్యవర్తుల దౌర్జన్యాన్ని తగ్గించడమే కాకుండా, రైతులకు ఆర్థికంగా ఎంతో ఉపశమనం కలిగించనుందని అన్నారు. రైతులకు సముచిత ధరలు లభించేలా చొరవ తీసుకోవడం ప్రతి నాయకుడి బాధ్యత. ఈ కొనుగోలు కేంద్రం తో రైతులకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. రైతాంగం ఈ నిర్ణయాన్ని హర్షిస్తూ ఆనందం వ్యక్తం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ కళ్యాణి విట్టాల్ రెడ్డి,సీఈఓ సాయిలు, బుడిమే శ్రీనివాస్,మైసయ్య,శ్రీనివాస్ రెడ్డి,రాజారామ్,తదితరులు పాల్గొన్నారు.

## బట్టలు ఉతకడానికి వెళ్లి శవమై తేలిన మహిళ

**చట్టం, రామాయంపేట :** గుల్పర్తి గ్రామానికి చెందిన బొగ్గుల అమృత (40) శుక్రవారం సాయంత్రం నాలుగు గంటలకు పాండ చెరువులో బట్టలు ఉతకడానికి వెళ్లి తిరిగి ఇంటికి రాకపోగ ఆమె ఆచూకీ గురించి వెతుకుతుండగా ఈరోజు ఉదయం 8 గంటలకు పాండ చెరువులో శవమై కనిపించినది అని మృతురాలి భర్త బొగ్గుల సిద్ధిరాములు తండ్రి రాజయ్య గ్రామం గుల్పర్తి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఉక్కు ఫ్యాక్టరీ గూర్చి తుక్కైన గ్రామం

**చట్టం, రామాయంపేట :** చిన్న శంకరంపేట మండలం ఖాజాపూర్ గ్రామంలో గతంలో ఫ్యాక్టరీ ఉక్కు తయారీ గూర్చి నిర్మించారు దానికోసం పలు చెరువులను చేర బట్టారు ఎఫ్ టి ఎల్ ల్యాండ్ ను డంప్యాడ్ గా వాడగా ఇటీవల వరుసగా కలెక్టర్ కు ఫిర్యాదులు అందాయి. వాటి గురించి కలెక్టర్ వచ్చి ఆ డంప్ యాడును తొలగించుమని అలాగే కాలుష్యాన్ని రాకుండా ఉండాలని సూచించి వెళ్లారు. కానీ దానికి విరుద్ధ పద్ధతుల్లో ఫ్యాక్టరీ యాజమాన్యం వ్యవహరిస్తుంది.



**కాలుష్యం తో పంటలనష్టం**

కాలుష్యంతో వ్యవసాయ భూములు బోరు బావులు చుట్టుపక్కల కొన్ని వందల ఎకరాల వరకు పనికిరాకుండా ఫోటోలో చూపినట్టు నల్ల భూములుగా మారుతూ పంటలు దిగుబడి తక్కువగా రావడం బోర్ వేస్తే నీళ్లు రాకపోవడం తదితర ఒకదానికొక టి ముడి వేసుకొని ఉన్నాయి.

**చెరువులను మాయం చేయడం**

ఆ ఫ్యాక్టరీ నిర్మించినప్పటి నుండి పలు జపాలుగా చెరువులను అనగా ఒక్క పెద్ద చెరువు మూడు కుంటలు మాయమవడం మిగిలిన కాడికి ఎఫ్ టి ఎల్ దంపియాడ్ గా మారిపోవడం తర్వాత రెవెన్యూ అధికారుల నీలలు నిండుగా మెండుగా ఉండడం దానికి తోడుగా వారికి ఆమ్య ఆమ్య లు పంపడం జరుగుతుందని గ్రామస్తులు గ్గోలుగోలు పెడుతున్నారు.

**గ్రామస్తుల ఆరోగ్యం గాలికి**

గ్రామస్తులు ముందస్తుగా జ్వరం వస్తుంది, తర్వాత జ్వరం కాస్త క్యాన్సర్ గా మారుతూ పలువురు చనిపోయారు పలువురు అనారోగ్యంతో బాధపడుతున్నారు.

# భూ భారతి చట్టంపై అవగాహన తప్పనిసరి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
- సాదా బైనమా దరఖాస్తుల పరిష్కారానికి త్వరలో మార్గదర్శకాలు
- గడువులోపు మ్యూటేషన్ దరఖాస్తుల పరిష్కారం
- ఆధార్ తరహాలో భూదార్ సంఖ్య కేటాయింపు ఉంటుందని వెల్లడి



**చట్టం, శివ్వంపేట :** భూముల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశ పెట్టిన భూ భారతి చట్టంపై రైతులు పరిపూర్ణమైన అవగాహన కలిగి ఉండడం ఎంతో అవసరమని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శనివారం భూ భారతి చట్టంపై శివ్వంపేట రైతు వేదికలో నిర్వహించిన అవగాహనా సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈసందర్భంగా భూ భారతి చట్టం లోని అంశాలపై గ్రామాలలో విస్తృతంగా చర్చిస్తూ, తోటి రైతులకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. భూ భారతి చట్టం ద్వారా రైతులకు. చేకూరే ప్రయోజనాల గురించి కలెక్టర్ ఒక్కో అంశం వారీగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. భూ సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (ఆర్ ఓ ఆర్) చట్టం 2025 జనవరిలో గెజిట్ రూపంలో వచ్చిందని, సమగ్ర అంశాలను పొందుపరుస్తూ ప్రభుత్వం ఏప్రిల్ 14న ఈ చట్టాన్ని ప్రవేశ పెట్టిందని కలెక్టర్ వివరించారు. భూ సమస్యలు కలిగిన రైతులు ఏడాది కాలం లోపు భూభారతి పోర్టల్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. అవగాహన సదస్సుల అనంతరం మే మొదటి వారంలో అధికారులు గ్రామాల వారీగా సదస్సులను ఏర్పాటు చేసి అర్జీలు స్వీకరిస్తారని అన్నారు. భూ భారతి చట్టం ప్రకారం భూ సంబంధిత సమస్యలను నిర్దిష్ట గడువులోపు పరిష్కరించడం జరుగుతుందని, సమస్య పరిష్కారం కాకుంటే జిల్లా కలెక్టర్ కు లేదా సీసీఎల్ఏ కు అప్పీల్ చేసుకోవచ్చని, ఈ చట్టంలో కొత్తగా ల్యాండ్ ట్రిబ్యునల్ కూడా అందుబాటులో ఉంటుందని సూచించారు. ధరణి లో రెవెన్యూ కోర్టులను తొలగించడం వల్ల భూ వివాదాల విషయంలో రైతులు సివిల్ కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని గుర్తు చేశారు. దీనివల్ల రైతులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం ప్రస్తుత భూభారతి చట్టం ద్వారా ఇదివరకటి తరహాలోనే రెవెన్యూ కోర్టులు పునరుద్ధరించిందని వివరించారు. భూ సమస్యలను స్థానికంగానే పరిష్కరించుకునేందుకు రెవెన్యూ డివిజన్ అధికారికి, కలెక్టర్ కు అధికారాలు కల్పించారని, ఐనా కూడా సమస్య పరిష్కారం కాలేదని రైతులు భావిస్తే అప్పీలు చేసుకోవచ్చని సూచించారు. ఆర్థిక స్థోమత లేని పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం కూడా సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం సరైంది కాదని భావిస్తే కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయంపై అభ్యంతరం ఉంటే ల్యాండ్ ట్రిబ్యునల్ కు అప్పీల్ చేసుకోవచ్చని అన్నారు. కాగా, ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డులు తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ప్లే చేయడం జరుగుతుందని అన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు చేస్తారని, దీని ద్వారా భూ ఆక్రమణలకు అవకాశం ఉండదని అన్నారు. ప్రస్తుతం ధరణి లో ఉన్న భూ రికార్డులు భూ భారతి చట్టంలో కొనసాగుతాయని తెలిపారు. భూ హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అర్హులైన వారు జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. వీటికి సంబంధించి త్వరలోనే మార్గదర్శకాలు వెలువడనున్నాయని తెలిపారు. భూ భారతి చట్టం పై ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు. ఈ సదస్సులలో అదనపు కలెక్టర్ నగేష్, నర్సాపూర్ ఆర్డీఓ మహిపాల్ రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్ పర్సన్ సుహాసిని రెడ్డి, తహసీల్దార్ కమలాద్రి, ఉప తహసీల్దార్ షఫీ యొద్దీన్, పలు శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## పట్టణంలో పర్యటించిన ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి



**చట్టం, ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని పలు వార్డుల్లో పర్యటించిన ఆర్మూర్ ఎంఎల్ఏ పైడి రాకేష్ రెడ్డి. పర్యటనలో ఆయన వెంట ఆర్మూర్ మునిసిపల్ ప్రత్యేక అధికారి అదనపు కలెక్టర్ అంకిత్, మునిసిపల్ కమీషనర్ రాజు, లు పర్యటించి పలు సమస్యలను తెలుసుకున్నారు. బీజేపీ జిల్లా నాయకులు కలిగొట గంగాధర్ ఆధ్వర్యంలో 33, 35 వార్డ్ లకు సంబంధించిన పలు సమస్యలను ఎమ్మెల్యే, అధికారుల దృష్టికి తీసుకెళ్ళడం జరిగింది. బాబు జాగ్జీవన్ విగ్రహం నుండి అంగడి బజారు వరకు బిటి రోడ్డు అవసరం అని, అడ్వాకేట్ రెహమాన్ జవహర్ టాకీస్, నుండి మున్నూరుకాపు బాజన్నగైని కల్యాణ మండపం వరకు బిటి రోడ్డు అవసరమని, పలు బిటి రోడ్లను, సీసీ డ్రైనేజీ కల్వర్టులను నిర్మించాలని చెప్పారు. ముఖ్యంగా మల్లారెడ్డి చెరువులో మురికి నీళ్లు కలువడం వలన నీళ్లు మొత్తం కలుషితం అయి దుర్గంధం వాసన వస్తు ప్రజలకు ఇబ్బంది అవుతుందన్నారు. చెరువులో చేపలు కూడ చనిపోయి గంగా పుత్రుల సోదరులు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారన్నారు. ఈ మురికి నీరు వలన చుట్టూ పక్కల ఇండ్లలో ఉన్నా బోర్ నీళ్లు కూడ కలుషితం అవుతున్నాయని అనారోగ్యానికి గురవుతున్నారని తెలిపారు. అరె కటికే సోదరులకు అన్ని వసతులతో పట్టణంలో ఒక స్లాటర్ హౌస్ నిర్మాణం చేసివ్వాలని కోరారు. ఈ మల్లారెడ్డి చెరువును ఒక పర్యాటక కేంద్రంగా చెయ్యాలని కోరారు. మల్ల రెడ్డి చెరువుపై మినీ ట్యాంక్ బండ్ పనులు కొన్ని అసంపూర్ణనంగా ఉన్నాయని అవి పూర్తి చెయ్యాలని కోరారు. ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, సమస్యలు విని తొందరగా పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. వెంటనే సంబంధిత అధికారులకు ఆదేశాలిచ్చారు. ప్రజల సమస్యలను విని పరిష్కారం చెయ్యడానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి, అధికారులకు బీజేపీ జిల్లా నాయకులు కలిగొట గంగాధర్, రైతులు, ప్రజలు ధన్యవాదములు తెలిపారు. ఈ పర్యటనలో మాజీ మునిసిపల్ చైర్మన్ కంచెట్టి గంగాధర్, నూతుల శ్రీనివాస్, అసెంబ్లీ కన్వీనర్ పాలేపు రాజు, బీజేపీ పట్టణ ధ్యక్షులు మందుల బాలకృష్ణ, మాజీ కౌన్సిలర్ ఆకుల శ్రీనివాస్, ఉదయ్ కుమార్, పోల్కం వేణు, సర్వసమాజ్ అధ్యక్షులు కొట్టాల సుమన్, బీజేపీ నాయకులు కలిగొట ప్రశాంత్, చిట్టీ భజన్న, కుకునూర్ లింగన్న, బోధమిడి నవీన్, రైతులు పాల గంగాధర్, పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ బాజన్న, సిదపురం లింగం, బోధమిడి చిన్న భజన్న, బోధమిడి భాస్కర్, ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీకి సానుకూల స్పందన

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**చట్టం, రామగుండం :** జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం నగరం 46వ డివిజన్ అడ్డగుంటపల్లి ఎస్సీ కాలనీ లో పి.ఎల్లయ్య, లక్ష్మి ఆధ్వర్యంలో తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారుల ఆర్.అమృత, శారద, బి.గౌరవమణి, ఏ.స్వరూప కలిసి అమృత నివాసంలో ప్రభుత్వం ఇటీవలే పంపిణీ చేసిన సన్న బియ్యంతో స్థానిక ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ తో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలతో తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని, ఇక నుంచి రేషన్ లో సన్న బియ్యం మాత్రమే పంపిణీ చేయడం జరుగుతుందని, ఈ సంతోష సమయంలో లబ్ధిదారులతో కలిసి భోజనం చేశామని అన్నారు. సన్న బియ్యం పంపిణీకి ప్రజల నుంచి మంచి స్పందన ఉందని, ప్రజలకు ప్రతి నెలా నాణ్యమైన సన్నబియ్యం రేషన్ ద్వారా అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ పి.ఎల్లయ్య, లక్ష్మి ఇంట్లో కలెక్టర్ తో కలిసి మధ్యాహ్న భోజనం సన్న బియ్యంతో చేయడం సంతోషంగా ఉందని, గతంలో ఉమ్మడి రాష్ట్రంలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు లభించిందని, నేడు సన్న బియ్యం సరఫరా చేసి మంచి భోజనం చేసే అవకాశం కల్పించిందని లబ్ధిదారులు సంతోషంగా ఉన్నారని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో పేదల కలలు నిజం అవుతున్నాయని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 గ్యాస్ సిలిండర్ సరఫరా, రైతు భరోసా, రైతు రుణమాఫీ వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో 60 వేల మంది యువతకు ప్రభుత్వ ఉద్యోగాల అపాయింట్మెంట్ ఆర్డర్స్ అందించామని, బీసీ కుల గణన చేసి వారికి రాజ్యాధికారం అందాలని 42% రిజర్వేషన్ కల్పించామని అన్నారు. దళిత వర్గీకరణ చేసిన మొదటి రాష్ట్రంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో ఆవిర్భవించిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తూ సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని, దేశానికి మార్గదర్శకంగా తెలంగాణలో పాలన నడుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం తాసిల్దార్ శ్రీపాద ఈశ్వర్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ కల్లుపై అవగాహన కార్యక్రమం



**చట్టం, జుక్కల్:** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం పెద్ద కొడప్గల్ మండలం కాటేపల్లి గ్రామంలో కల్తీ కల్లు డ్రగ్స్ పై అవగాహన కలిగించిన నార్కోటిక్ ఎస్సై జీవన్ రెడ్డి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మహేందర్ , ఆరోగ్య ఉప కేంద్రం వైద్యాధికారి అధికారి సాయిబాబా ముఖ్య అతిథులుగా,పాల్గొన్నారు. ప్రజలలో కల్తీకల్లు కారణంగా ఆరోగ్యానికి కలిగే నష్టాలు ,చట్టపరమైన చర్యలపై స్పష్టమైన అవగాహన కల్పించారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ, కల్తీకల్లు తయారీ, విక్రయాలు చట్టరహితమని, ఇటువంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు ఈ విషయంపై అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే సంబంధిత అధికారులకు 1908 టోల్ ఫ్రీ నంబరు ద్వారా సమాచారం అందించాలని సూచించారు. ప్రజల భాగస్వామ్యంతో కల్తీ కల్లు నిర్మూలన సాధ్యమవుతుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిపి కార్యదర్శి భూపల్లి ప్రదీప్, ఎం ఆర్ పి ఎస్ మండల అధ్యక్షులు రవీందర్ ,అంగన్వాడి టీచర్ చంద్రకళ, సింగిల్ విండో వైస్ చైర్మన్ గంగా గౌడ్, కాంగ్రెస్ నాయకుడు మల్లప్ప పటేల్ ఇస్మాయిల్ పటేల్ , శంకర్ పెంటన్న తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తి, అంతర్గాం మండలాల కార్యకర్తలతో సమావేశం



**చట్టం, రామగుండం :** పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ స్థానిక క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి మరియు అంతర్గాం మండలాల కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ పథకాలను ప్రతి కుటుంబానికి చేరవేయడం ప్రతి కార్యకర్త యొక్క బాధ్యత అని తెలిపారు. ముఖ్యంగా పేదల కోసం అందుబాటులో ఉంచిన సన్న బియ్యం పథకం గురించి ప్రజలకు వివరించి, లబ్ధిదారులకు ఏదైనా సమస్యలు ఉంటే వెంటనే దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, పథకాలు గ్రామ స్థాయిలో ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకోవాలని, కార్యకర్తలు ప్రజలతో సన్నిహితంగా ఉండి, వారి సమస్యలను పరిష్కరించేందుకు ముందుండాలని సూచించారు. పాలకుర్తి మండలం మరియు అంతర్గం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 27న మోడల్ స్కూల్‌లో ప్రవేశ పరీక్ష : ప్రిన్సిపాల్ సరిత



**చట్టం, శంకరపట్నం :** శంకరపట్నం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో 202526 విద్యా సంవత్సరానికి ప్రవేశ పరీక్ష నిర్వహించబడుతుందని ప్రిన్సిపల్ వి. సరిత శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ 6వ తరగతి నుండి 7వ తరగతి వరకు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు 8వ తరగతి నుండి 10వ తరగతి వరకు మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పరీక్షకు సంబంధించిన హాల్ టికెట్లు ఏప్రిల్ 21వ తేదీ నుండి telanganams.cgg.gov.in వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయని విద్యార్థులు తమ హాల్ టికెట్లను వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. పరీక్ష నియమాలు మరియు ఇతర వివరాలు హాల్ టికెట్ లో పొందుపరచబడి ఉంటాయి. మరింత సమాచారం కోసం విద్యార్థులు మోడల్ స్కూల్‌ను సంప్రదించవచ్చు అని ప్రిన్సిపాల్ సరిత తెలిపారు.

## ముందస్తు అడ్మిషన్లపై చర్యలు తీసుకోవాలి

- రంగారెడ్డి జిల్లా ఏఐఎస్ఎఫ్ సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్



**చట్టం, షాద్‌నగర్:** ఇంకా ప్రస్తుత విద్యాసంవత్సరం ముగియక ముందే, రాష్ట్రంలోని ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు, ఇంటర్మీడియట్ కళాశాలలు 202526 విద్యాసంవత్సరానికి ముందస్తు అడ్మిషన్లు చేపడుతున్న తీరును ఏఐఎస్ఎఫ్ తీవ్రంగా ఖండించింది. రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ శనివారం మీడియాతో మాట్లాడుతూ, అధికారులు ఈ అక్రమాలకు అడ్డుకట్ట వేయకపోవడం బాధాకరమన్నారు.ఆయన వివరిస్తూ...జిల్లాలోని పలు కార్పొరేట్ విద్యాసంస్థలు రంగురంగుల బ్రోచర్లతో ప్రచారం నిర్వహిస్తూ, తమ పాఠశాలల్లో చేరితే ఫీజు తగ్గుతుందని తల్లిదండ్రులను మోసగిస్తున్నాయని విమర్శించారు. అడ్మిషన్ల పేరిట భారీగా డొనేషన్లు, పుస్తకాలు, యూనిఫాంలు, ఐఐటీ ఫౌండేషన్ కోర్సుల పేర్లతో అదనపు వసూళ్లకు పాల్పడుతున్నట్టు ఆరోపించారు.విద్యను వ్యాపారంగా మలిచిన కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత వహించాలి. కానీ ప్రభుత్వం మాత్రం మౌనంగా వ్యవహరిస్తోందని ఆకాష్ నాయక్ మండిపడ్డారు. విద్య హక్కు చట్టంలోని సెక్షన్ 6 ప్రకారం మాత్రమే అడ్మిషన్లు జరగాలన్న నిబంధనను విద్యాసంస్థలు ఉల్లంఘిస్తున్నాయన్నారు.అలాగే, సెక్షన్ 11 ప్రకారం నిర్ణీత ఫీజు కంటే అధికంగా వసూలు చేయరాదన్న నిబంధనను బహిరంగంగా అతిక్రమిస్తున్నాయని పేర్కొన్నారు. వసూలు చేస్తున్న ఫీజుల వివరాలను బోర్డుపై ప్రదర్శించాల్సిన అవసరం ఉన్నా, అది చేయడం లేదని చెప్పారు. ఇంటర్నేషనల్ స్కూల్స్ పేరుతో తల్లిదండ్రులను మభ్యపెడుతున్న ఈ విద్యా సంస్థలపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.తీవ్రంగా హెచ్చరిస్తూ...ఇలా కొనసాగితే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతమని ఆకాష్‌నాయక్ స్పష్టం చేశారు.

## సోషల్ మీడియా నా మజాకా

**చట్టం, రామాయంపేట :** సోషల్ మీడియాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అయిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు గురించి ఫేస్బుక్ నందు మేకల నర్సింగరావు గ్రామం జప్తి శివనగర్ అనే వ్యక్తి అసభ్యకర పదజాలం వాడుతూ బెదిరింపు పోస్టులు పెట్టగా అతనిపై చట్టప్రకారం కేసు నమోదు చేసి అతనికి అదే రోజు నోటీసు జారీ చేయడం జరిగినది. దాన్ని కొంతమంది వ్యక్తులు ఫేమస్ కావడానికి తప్పుడు ప్రచారం చేస్తున్నారు. అట్టి అసత్య ప్రచారాన్ని ఎవరు నమ్మకూడదు, ఇకపై కూడా ఎవరన్న తప్పుడు ప్రచారం చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాము.

## డీఎస్ఓను కలిసిన రంగారెడ్డి జిల్లా రేషన్ డీలర్ల అసోసియేషన్



**చట్టం, రంగారెడ్డి :** జిల్లా డిస్టిక్ సప్లై ఆఫీసర్ గా బాధ్యతలు స్వీకరించిన వనజాతను శనివారం రంగారెడ్డి జిల్లా రేషన్ డీలర్ల అసోసియేషన్ అధ్యక్షుడు వైకుంఠం గుప్తా ఆధ్వర్యంలో డీలర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు శాలువా కప్పి సన్మానించారు. అనంతరం రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలని డీఎస్ఓను కోరారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా రేషన్ డీలర్ ప్రెసిడెంట్ వైకుంఠం గుప్తా, నాయకులు గడ్డం మల్లికార్జున గౌడ్, రమేష్ ముదిరాజ్, మంచికంటి రమేష్ గుప్తా, శేషు, వివేక్, కృష్ణారెడ్డి, భద్రయ్య, అబ్దుల్లాపూర్ మెట్టు నుండి జిల్లా సెక్రెటరీ నవీన్ కుమార్, సతీష్, శ్రీశైలం, కార్తీక్ రెడ్డి, మల్లేష్, సురేందర్రాం, ప్రకాష్ రెడ్డి, పలువురు డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మోటార్ల దొంగలు ఇద్దరు అరెస్ట్..

▸ **చాకచక్యంగా పట్టుకున్న పోలీసులు**

**చట్టం, రామగుండం కమిషనరేట్:** ఈజీగా డబ్బు సంపాదించాలన్న ఉద్దేశంతో ఇద్దరు నిందితులు గత రెండు నెలలుగా పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ సర్కిల్ పరిధిలో లో రైతులు బావులపై, వాగులపై, చెరువు లపై, వ్యవసాయ నీటి అవసరాల కోసం ఏర్పాటు చేసుకున్న మోటార్లు , మోటార్ సర్వీస్ లను నిందితులు దొంగలించారు. ఇట్టి దొంగతనాలకు సంబందించి సర్కిల్ పరిధిలో కేసులు నమోదు చేయడం జరిగింది. ఇట్టి కేసుల దర్యాప్తు చేస్తున్న పోత్కపల్లి పోలీసులు పోత్కపల్లి మండల పరిధిలో శానిగొండ గ్రామం శివారు జమ్మికుంట వెళ్లే రహదారిలో పోత్కపల్లి ఎస్ఐ ఉదయం 10:00 గంటల ప్రాంతం లో వాహనాలు తనిఖీ చేస్తుండగా ట్రాలీ లో ఇద్దరు వ్యక్తులు సిరిగిరి ప్రసాద్ , అంగిడి సాయికుమార్ అనుమానాస్పదంగా కనిపించగా వారిద్దరినీ పోలీసులు అదుపులకి తీసుకోని ట్రాలీ ని ఆపి తనిఖీ చేయగా అనుమనస్పదంగా వ్యవసాయ మోటర్స్, కరెంట్ సర్వీస్ వైర్ కనిపించగా దీని మీద పోలీసులు ఆరా తీయగా మొత్తం వ్యవహారం అంతా బయటకు వచ్చింది. వీరి దగ్గర నుంచి 39 మోటార్స్, 750 మీటర్స్ సర్వీస్ వైర్, ట్రాలీ సెల్ ఫోన్స్ స్వాధీనం చేసుకున్నారు.



**వివరాల్లోకి వెళితే....**
సిరిగిరి ప్రసాద్, తారకరామ కాలనీ , ఓదెల, పాత ఇనుపసామను వ్యాపారం చేస్తూ జీవిస్తాడు. సరియైన గిరాకి లేక ఆర్థిక ఇబ్బందులు పడుతూ, అతిగా మద్యానికి , జల్సాలకు అలవాటుపడి ఎలాగైనా డబ్బులు సంపాదించాలనే దుర్ద్దేశ్యం తో ఆన్లైన్ బెట్టింగ్ లో డబ్బులు పెట్టి పేకాట ఆడి డబ్బులు పోగొట్టుకొన్నాడు. ఎలాగైనా డబ్బులు సంపదిన్చాలనే చెడు ఉద్దేశ్యంతో చిన్న చిన్న దొంగతనాలు చేస్తూ, గత 2 నెలల నుంచి ఓదెల గ్రామస్థుడు ఐన అంగిడి సాయికుమార్ తో పరిచయం ఏర్పడి, ఇద్దరు కలిసి మద్యం సేవిస్తూ రాత్రి సమయలలలో ఇద్దరు కలిసి చిన్న చిన్న పాత ఇనుప సామాను దొంగాలించి గుర్తు తెలియని వ్యక్తులకు అమ్ముకొనేవారు. వీరి జల్సాలకు డబ్బులు సరిపోక, చుట్టుపక్కల రైతుల కరెంటు మోటర్లు దొంగతనం చేసి అమ్ముకోవాలని నిర్ణయించుకొని పోత్కపల్లి, కాల్వ శ్రీరాంపూర్, జూలపల్లి, సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ ల పరిధిలో 39 వ్యవసాయ కరెంట్ మోటార్ లు, 750 మీటర్స్ కరెంట్ సర్వీస్ వైర్ ( కాచాపూర్ శివార్ లోని 6 మోటార్లు, కొనరాపేట్ శివారు లోని 1మోటార్, మల్యాల శివారు లోని 100 మీటర్ల వైరు, మడిపల్లి కెనాల్ దగ్గర 01 మోటార్, శివపల్లి శివారు లోని బావి వద్ద 1 మోటార్, కొమిరె SRSP కెనాల్ దగ్గర్ 6 మోటార్ లు , కొలనూర్ శివారులో ని 5 మోటర్లు మరియు పోత్కాపల్లి , శానగొండ శివారులోని 4 మోటర్లు , 17 బావుల వైర్లు 17౦ మీటర్లు, రూప్నరయనపేట్ మానేరు లోని 23 బోరు మోటార్ ల వైర్లు 270 మీటర్లు, ఓదెల శివారులోని 6 మోటార్లు, రూపనారాయణపేట శివారులోని 200 మీటర్ల వైరు ) ఆటో ట్రాలీలో తిరుగుతూ మోటార్లను ఎత్తుకెళ్ళడం వీరి అలవాటు. బోర్ ల మోటార్ లు, సర్వీస్ వైర్ లు దొంగలించి రైతులకు తీవ్ర నష్టం చేసి రైతులను భయాందోళనలకు గురి చేసారు.ఇట్టి నిందితులను చాకచక్యంగా పట్టుకున్న పోత్కపల్లి ఎస్ఐ దీకొండ రమేష్, సిబ్బంది ఏఎస్ఐ రత్నాకర్, హెడ్ కానిస్టేబుళ్లు కిషన్, ప్రవాలిక, కానిస్టేబుళ్లు రాజేందర్, వెంకటేష్, రవి, రాజు, శివశంకర్, శంకర్, రామకృష్ణ, అశోక్, సతీష్, హరీష్, రజిత, ధనలక్ష్మి, తేజస్విని లను పెద్దపల్లి డీసీపీ, పి.కరుణాకర్ , పెద్దపెల్లి ఏ సి పి జి కృష్ణ , సుల్తానాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి సుబ్బారెడ్డి అభినందించి రివార్డులను అందజేశారు.

## ప్రజావాణి కార్యక్రమం రద్దు

▸ **జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ**



**చట్టం, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** కలెక్టరేట్లో సోమవారం నాడు (21.04.2024) నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు వినతులు ఇవ్వడానికి కలెక్టరేట్ కు రావద్దని విజ్ఞప్తి చేశారు. ఈనెల 21 సోమవారం నాడు హై కోర్టు కేసు విషయంలో వ్యక్తిగతముగా హాజరవుచున్న కారణంగా అందుబాటులో లేకపోవుచున్నందున ప్రజావాణి కార్యక్రమం ను రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ ఈ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించవససినదిగా కోరినారు.

## డ్రగ్స్, కల్తీ కల్లుపై అవగాహన సదస్సు




**చట్టం, కామారెడ్డి ప్రతినిధి:** కామారెడ్డి మండలం చిన్న మల్లారెడ్డి గ్రామంలో శనివారం కల్తీ కల్లు , డ్రగ్స్ పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏ ఎస్పీ చైతన్య రెడ్డి మాట్లాడుతూ కల్తీ కల్లు ఆరోగ్యానికి హానికరమన్నారు. ప్రతి ఒక్కరూ కల్తీకల్లు, డ్రగ్స్ పై పోరాటానికి కృషి చేయాలన్నారు. యువత తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. అదేవిధంగా చిన్న మల్లారెడ్డి పీహెచ్సీ మెడికల్ అధికారి జోహ ముజీబ్ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు. కల్తీకల్లు నిషేధంపై గ్రామ ప్రజలతోపాటు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సుపర్ వైజర్ నాగేంద్రమ్మ ,ఏ.ఎన్. ఎమ్. లు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ



**చట్టం, గంగారాం:** మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం కోమట్లగూడెం గ్రామనికి చెందిన జనగాం పాపమ్మ దుర్గం సమ్మక్క ఇటీవల కాలంలో అనారోగ్యంతో చనిపోయిన విషయం తెలిసిందే వారి కుటుంబాలను పరామర్శించి మృతుల కుటుంబాలకు బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందన్నారు వారిని ఓదార్చి మనో ధైర్యాన్ని ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి కొత్తగూడెం మండల మాజీ అధ్యక్షుడు ఈసం సమ్మయ్య. గంగారం మండల అధ్యక్షుడు ఇర్ప సూరయ్య దుర్గం నారాయణ చెన్నూరి వెంకన్న జాడి పాపయ్య . ఎక్కథ్రం.పయిరి శంకర్ సోషల్ మీడియా ఇంచార్జ్ జనగాం రవి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ విద్యలో తెలుగు రద్దు దుర్మార్గ చర్య

▸ **ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి**




**చట్టం, సిద్దిపేట ప్రతినిధి :** ఇంటర్ విద్యలో తెలుగు భాషను రద్దుచేసి సంస్కృత భాషను పెట్టడాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలని మంజీరా రచయితల సంఘం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్ చేసింది. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ సంఘాల ప్రతినిధులు మాట్లాడి ప్రభుత్వ చర్యని తీవ్రంగా నిరసించారు. ఈ సమావేశానికి సిద్దెంకి యాదగిరి సభాధ్యక్షత వహించారు. ఎస్ ఎల్ టి ఏ జిల్లా అధ్యక్షులు పిన్నింటి మహేందర్ రెడ్డి, ఆర్ యు పి పి కార్యదర్శి శివరాజ్యం, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు ముస్త్యాల యాదగిరి యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి యాదగిరి, జర్నలిస్ట్ సంఘం అధ్యక్షులు కె. రంగాచారి, తెలంగాణ రచయితల సంఘం డా. అధ్యక్షులు పొన్నాల బాలయ్య, వనం సుధాకర్, బైరా రెడ్డి, బద్దిరాజు, గంభీరావుపేట యాదగిరి, ఉస్మాన్, సయ్యద్ మొదలగు వారు పాల్గొని తమ అభిప్రాయాలు వెలిబుచ్చారు. ఇంటర్ విద్య నుండి తెలుగు రద్దు చేయడం తెలుగు భాషను అవమానించడమే అవుతుంది. ద్విభాషగా వ్యవహారంలో లేని సంస్కృత భాషను ప్రవేశ పెట్టడం వల్ల తెలంగాణ సంప్రదాయ ఆచార, వ్యవహార, సాంస్కృతిక స్థానియతను నిర్లక్ష్యం చేయడమే అవుతుంది. తెలుగు భాష అస్తిత్వాన్ని ఆత్మ గౌరవాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. తెలుగు భాషను ప్రాచీన భాషగా గుర్తించిన సందర్భంలో ఇలాంటి చర్యలు చేపట్టడం తెలుగు భాషాభిమానులకు తెలుగువారికి తెలుగు నేలకు ద్రోహం చేసినట్లేనని వాళ్ళు అభిప్రాయపడ్డారు. తల్లిపాల లాంటి తెలుగు భాషను పరిరక్షించుకోవాల్సిందే అని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. రెండు వేల సంవత్సరాలకు పూర్వమే తెలుగు భాష ఈ నేలపై వెలుగొందింది. తేనెలొలుకు తెలుగు భాషపై పరభాష పెత్తనాన్ని ధిక్కరించాల్సిందేనని పిలుపునిచ్చారు. తెలుగు భాషను రక్షించుకుందాం అమ్మ భాషను ఆదుకున్నామని ప్రతిజ్ఞను పూని భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకొని ముందుకు పోదామని నిర్ణయించారు.

# పరకాల పట్టణంలో రన్ ఫర్ జీసస్ ర్యాలీ



**చట్టం, పరకాల :** పురపాలక సంఘం పరకాల పట్టణంలో పరకాల పాస్టర్స్ ఫెలో షిప్ ఆధ్వర్యంలో శనివారం రన్ ఫర్ జీసస్ ఎల్ఐసి ఆఫీస్ నుండి బస్సు డిపో వరకు ర్యాలీ చేయడం జరిగింది.రన్ ఫర్ జీసస్ అనగా గుడ్ ఫ్రైడే అనగా శుక్రవారం దినమున లోక మానవాళి పాపాల కొరకు గోల్కొత్త కొండపై రోమీయుల సామ్రాజ్యం ఏసుక్రీస్తును శిలువేశారు ఏసుక్రీస్తు ప్రభువు సిలువపై మరణించాడు,(మత్తయి 28:6,ఆయన ఇక్కడ లేడు; తాను చెప్పినట్టే ఆయన లేచి యున్నాడు;) అందుకు ఆదివారం రోజున యేసుక్రీస్తు మరణం తిరిగి లేచిన దినముగా ప్రకటించుట గూర్చి ర్యాలీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సి ఎస్ ఐ మిషనరీ ఇంచార్జ్ రేవ,ప్రత్యూస్ బాబు,పరకాల మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు పాస్టర్.ఎస్ఎల్,దేవదాస్,సెక్రెటరీ బోట్ల శ్యామ్ పాల్, ట్రెసర్ కే కొటేషశ్వర్, వైస్ ప్రెసిడెంట్ జి,శ్రీకాంత్ జాయింట్ సెక్రటరీ ఏ,ఎలీషా,ఏలీయా పాస్టర్ మోసెస్ పాస్టర్ జన్ను రాజు పాస్టర్ మొగిలి పాస్టర్ సంజీవ పాస్టర్ సాల్మన్ పాస్టర్, ఐ,కొర్నెల్ పాస్టర్, పెండెల శ్రీనివాస్ జన నిర్ణయం తెలుగు దినపత్రిక రిపోర్టర్ కాశీబుగ్గ ఏరియా వరంగల్, కాంగ్రెస్ పార్టీ పరకాల ఎస్సి విభాగం అధ్యక్షులు బొమ్మ కంటి చంద్రమౌళి,కాంగ్రెస్ పార్టీ నాయకులు మడికొండ సంపత్,పసుల అన్న స్వామి, బొచ్చు జెమిని, దొమ్మటి బాబురావు, బొచ్చు సంపత్ దుప్పటి రాజేష్ ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్, ప్రేమ్ వరుణ్ అశోక్ సచిన్ రాజేష్ వివిధ సంఘాల సభ్యులు మడికొండ జేమ్స్, ఒంటేరు ప్రవళిక,ఒంటేరు మనోహర్ మడికొండ జనార్ధన్ ఒంటేరు ప్రమోద్, ఒంటేరు అమర్నాథ్, బొచ్చు అనిల్, బొచ్చు భద్రయ్య, శాంతి కుమార్, ఆంటోని, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కళావతి



**చట్టం, పరకాల :** పరకాల పట్టణం లోని 13 వార్డులో మృతి చెందిన బాలాజీ నర్సింహా రాములు మృతదేహానికి పరకాల పట్టణ మహిళా అధ్యక్షురాలు గంట కళావతి పూలమాలవేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారితో పాటు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళికాబద్ధంగా యాసంగి ధాన్యం కొనుగోలు చేయాలి

**చట్టం, మెదక్ ప్రతినిధి :** ప్రణాళికాబద్ధంగా యాసంగి ధాన్యం కొనుగోలు చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. శనివారం హైదరాబాద్ డా బిఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సన్న బియ్యం సరఫరా, యాసంగి ధాన్యం కొనుగోలుపై పౌరసరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్ తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు నర్సాపూర్ ఆర్టీవో కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ , పౌర సరఫరాల అధికారి సురేష్ రెడ్డి ఇతర జిల్లా అధికారులతో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అకాల వర్షాలు కారణంగా తడిసిన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని మంత్రి ఆదేశించారు. దేశంలో అత్యధికంగా వరి పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించిందని అన్నారు. వానాకాలంలో 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం, యాసంగిలో 127.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చిందని అన్నారు. వానాకాలం పంట కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా కోనుగోలు జరిగిందని, యాసంగి పంట కూడా ఎలాంటి ఇబ్బందులు రాకుండా సజావుగా కొనుగోలు చేయాలని సూచించారు. వానా కాలం పంట కొనుగోలుపై కలెక్టర్లను, అదనపు కలెక్టర్లును, పౌర సరఫరాల అధికారులను, ఇతర సిబ్బందిని మంత్రి అభినందించారు. ధాన్యం కొనుగోలు అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లు తాలు, తరుగు



పేరుతో కోతలు లేకుండా కొనుగోలు చేయు విధంగా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేందుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, అందుకు అనుగుణంగా జిల్లాలలో ఐకెపి, సహకార సంఘాలు ద్వారా కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలలో ఎక్కడైనా కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు పరికరాలు కొరత ఉంటే తక్షణమే కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు. భారత ఆహార సంస్థ మార్గదర్శకాలు ప్రకారం బియ్యంలో నూకల శాతం 25 దాటకుండా చూడాలని అన్నారు. ప్రభుత్వం అందించే ధర కంటే అధిక ధర అందిస్తే మాత్రమే రైతులు ప్రైవేట్ గా విక్రయాలు చేసుకోవాలని, తక్కువ ధరకు ఎట్టి పరిస్థితుల్లో అమ్ముకోవద్దని అన్నారు. మన రాష్ట్రంలో ప్రజలు దొడ్డు రకం బియ్యం తినడం మానేశారని ఆపేసారని తెలిపారు. 84 శాతం జనాభాకు రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం ఉచితంగా సరఫరా చేసే కార్యక్రమం చేపట్టినట్లు పేర్కొన్నారు. సన్న బియ్యం సరఫరా పంపిణీ విజయవంతం అయిందని, పేదలు, ప్రజలు సన్న బియ్యాన్ని సంతోషంతో తీసుకుంటున్నారని దీని ద్వారా 84 శాతం జనాభాకు ఆహార భద్రతకు సుస్థిరత ఏర్పడిందని అన్నారు. 13 వేల కోట్లు ఖర్చు చేసి 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని రేషన్ కార్డుదారులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా చూడాలని అన్నారు. సన్న బియ్యం నాణ్యతపై సామాజిక మాధ్యమాల్లో అక్కడక్కడ వస్తున్న వ్యతిరేక వార్తలను పరిశీలించి తప్పుడు వార్తలైతే వెంటనే ఖండించాలని మంత్రి అధికారులకు సూచించారు. నీటిపారుదల ప్రాజెక్టుల పరిధిలో ఎక్కడైనా త్రాగు నీటి సరఫరా ఇబ్బందులు, కొరత ఉంటే సమాచారం అందించాలని పరిష్కరించేందుకు కృషి చేస్తామని మంత్రి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ యాసంగి ధాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా పకడ్బందీగా కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ధాన్యం కొనుగోలుపై అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి కొనుగోలు ప్రక్రియపై సన్నద్ధత పై ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. సహకార సంఘాలు, మహిళ స్వయం సహాయక సంఘాల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ప్రకారం ఏ గ్రేడ్ రకానికి 2320, బి గ్రేడ్ రకానికి 2300 ధరలను సూచించే విధంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 50 శాతం కొనుగోలు కేంద్రాలు మహిళా సమాఖ్యలకు కేటాయిస్తున్నామని, గ్రామ సమాఖ్యలకు ధాన్యం కొనుగోలుపై డిఆర్డీఏ ద్వారా శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో రైతులు ధాన్యం విక్రయాల్లో పాటించాల్సిన జాగ్రత్తల ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలు నీడ కొరకు షామియానా, తాగునీరు, ప్యాడి క్లీనర్, మాయిశ్చర్స్, తూకపు యంత్రాలు, టార్పాలిన్లు, వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు. సన్నరకం, దొడ్డు రకం ధాన్యం విడి విడిగా కొనుగోలు చేసేందుకు వీలుగా గుర్తింపునకు మార్కింగ్ చేయనున్నట్లు తెలిపారు.

## ఘనంగా సన్మాన కార్యక్రమం



**చట్టం , నిజామాబాద్ ప్రతినిధి :** పోతంగల్ మండల కేంద్రంలో నేడు సామాజిక సంఘ సేవకుడైన MA.హకీమ్ ని పోతంగల్ గ్రామ యువకులు, పబ్బ.శేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. వివరాల్లోకెళ్తే MA. హకీం సామాజిక సంఘ సేవకుడిగా మండల ప్రజలకి ఎన్నో సహాయ సహకారాలు అందించడం జరిగిందని, అంతేకాకుండా హనుమాన్ దీక్ష తీసుకున్న స్వాములకు వారు ఆహారం వండుకోవడానికి సరిపోయే పాత్రలు కొనిచ్చాడని, అలాగే ప్రయాగ్రాజు పోయేవారికి అన్ని సదుపాయాలు కల్పించి అక్కడికి పంపించారానీ, మక్కాకు వెళ్లే వారికి సదుపాయాలతో పాటు పంపడం జరిగిందని ఇవన్నీ తన సొంత ఖర్చుతో చేశారని యువకులు తెలిపారు. కులమత బేధాలు లేకుండా అందరినీ ఆదుకునే హకీం నీ ఈ రోజు(19042025) పోతంగల్ గ్రామ యువకులు, పబ్బ శేఖర్ ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా హకీం మాట్లాడుతూ మనమందరము కలిసిమెలిసి ఉండాలని ఎవరికి ఏ బాధ వచ్చినా మనం ముందుండి వారిని ఆదుకోవాలని, దేవుడిచ్చిన ఈ జన్మని స్వార్ధకత చేసుకోవాలని ఆయన తెలిపారు.

## రోజువారి మెనూ పక్కాగా అమలు చేయాలి



**చట్టం, మెదక్ ప్రతినిధి :** నర్సాపూర్ మండల్ చిప్పల తుర్తి కస్తూరిబా బాలికల పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేశారు. రోజువారి మెనూ పక్కాగా అమలు చేయాలి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. శనివారం నర్సాపూర్ మండల్ చిప్పలతుర్తి కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల కిచెన్ షెడ్డును, డైనింగ్ హాల్ను, స్టోర్ రూమ్ లో నిత్యవసర వస్తువులను పరిశీలించారు. వసతి గృహంలో విద్యార్థులకు నూతన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సిబ్బందికి సూచించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసి విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినిలు ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలని వాటి సాధన కోసం నిరంతరం శ్రమించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపాల్, సంబంధిత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శివకేశవుల కళ్యాణం



**చట్టం, ఆర్మూర్:** ఆర్మూర్ మండలం అందాపూర్ గ్రామంలో శనివారం రోజు శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆశ్రమం వద్ద అగ్గు స్వామి మహారాజ్ ఆధ్వర్యంలో శివ కేశవుల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. 7 జంటలతో స్వామివారికి విశేష పూజలు, యజ్ఞ హోమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్గు స్వామి మహారాజ్ మాట్లాడుతూ, ఎక్కడ లేని విధంగా శ్రీ శివ కేశవుల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమానికి అత్యధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చారని తెలిపారు. హిందువులందరూ ఏకతాటిపై ఉండి సనాతన ధర్మాన్ని కాపాడుకోవాలని, హిందువులందరూ ఐక్యతగా ఉండాలని హిందుత్వం గురించి గొప్పగా వివరించారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఆశ్రమ పెద్దలు అరుణ్, వేద పండితులు వేంపల్లి శేషసాయిలు, సాయి పంతులు, భక్తులు పాల్గొన్నారు.

## జాన్ పాకలో ఎక్సైజ్ దాడులు



**చట్టం, పరకాల:** గుడుంబా నిర్మూలన స్పెషల్ డ్రైవ్ లో భాగంగా శనివారం పరకాల ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని జాన్ పాక శివారులో దాడులు నిర్వహించి గుడుంబా తయారీకై నిల్వ ఉంచిన 500 లీటర్ల షుగర్ పానకంను ధ్వంసం చేసి, 5 లీటర్ల గుడుంబా, 25 కేజీల షుగర్ ను స్వాధీనం చేసుకొని బాదావత్ శ్రీను, బానోత్ సురేష్ ల పై కేసు నమోదు చేసినట్లు సీఐ పి. తాతాజీ, ఎస్సై జ్యోతి తెలిపారు. దాడుల్లో సిబ్బంది లక్ష్మణ చారి, రవీందర్, సమ్మయ్య, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**చట్టం, పరకాల :** పరకాల మండలంలోని పోచారం,లక్ష్మీపురం గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏఎంసీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డితో పాటు ఐకేపీ నోడల్ ఆఫీసర్ జ్యోతి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ దాసరి బిక్షపతి,బుడిమె రాజయ్య మరియు పోచారం గ్రామ కమిటీ అధ్యక్షులు నీరటి అశోక్, పరకాల సమన్వయ కమిటీ సభ్యులు కొలిపాక చందు, కోరే శ్రీనివాస్, పిఏసీఎస్ డైరెక్టర్ కొలిపాక అర్జున్ పిఏసీఎస్ పరకాల కార్యనిర్వహణాధికారి నాగరాజు,రాయపర్తి మాజీ ఎంపీటీసీ పర్నం మల్లారెడ్డి, లక్ష్మీపురం గ్రామంలో మాజీ ఎంపీటీసీ పల్లెబోయిన శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ఆలేటి రవిందర్,చిలువేరు మల్లయ్య మరియు గ్రామ కమిటీ సభ్యులు పల్లెబోయిన భాస్కర్, బండారి నరేష్, మంగళపెల్లి సాంబయ్య,మొగిలి సెంటర్ ఇంచార్జీ రమేష్ మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు కార్యకర్తలు రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

CHATTAM NEWS
చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

# క్యాసినో ఆన్‌లైన్ బెట్టింగ్ నేపథ్యంలో హత్య

- షాద్ నగర్ లోని 'జై బాలయ్య' టాటూ మిస్టరీ చేధించిన పోలీసులు
- వివరాలను వెల్లడించిన పట్టణ సీఐ విజయ్ కుమార్



**చట్టం, షాద్ నగర్:** ఒకవైపు ఆన్లైన్ బెట్టింగ్‌ల పీటికెక్కిన యువత... మరోవైపు స్నేహం పేరుతో సుతిమెత్తగా సుపారి హత్యలకు తెరలేవుతోంది. షాద్ నగర్‌లో చోటుచేసుకున్న యువకుడి దారుణ హత్య కేసు మిస్టరీని పోలీసుల చాకచక్యంతో చేధించారు. ఏప్రిల్ 12న లింగారెడ్డిగూడెం శివారులో ఉన్న ఎంఎస్ఎన్ కంపెనీ సమీపంలోని ఖాళీ స్థలంలో గుర్తుతెలియని యువకుడు హత్యకు గురై ఉన్నట్లు సమాచారం. అతడి చేతిపై "జై బాలయ్య" అనే పచ్చబొట్టు ఉండటంతో కేసులో కొత్త మలుపులు తిరిగాయి. మెడపై కోయడం, కడుపులో కత్తిపోట్లు వేసి హత్య చేయడం కేసును మరింత భయానకంగా మార్చింది. పోలీసులు విచారణలో ముందుకు వెళ్లి మృతుడిని ఆంధ్రప్రదేశ్, నంద్యాల జిల్లా చిన్నదేవులపురం గ్రామానికి చెందిన సాయి రాహుల్ (23) గా గుర్తించారు.

**ఆన్లైన్ బెట్టింగ్‌లో నష్టం... స్నేహమే హత్యకు దారి!**

రాహుల్‌కు విన్నర్స్ క్యాసినో అనే ఆన్లైన్ బెట్టింగ్ ఆటను పరిచయం చేసినవాడు అతడి స్నేహితుడు శాఖమూరి వెంకటేష్. బెట్టింగ్‌లో రాహుల్ దాదాపు 15 లక్షల వరకు కోల్పోయాడని తెలుస్తోంది. దీనికితోడు వెంకటేష్ కూడా తన వద్ద ఉన్న మూడు లక్షల రూపాయలను పోగొట్టుకున్నాడు. ఈ డబ్బుల వివాదమే చివరికి హత్యకు దారి తీసింది. అప్పుల ఒత్తిడిలో ఉన్న వెంకటేష్, రాహుల్‌ను మాయమాటలతో నిర్మాణ స్థలానికి పిలిపించి, కత్తులతో దారుణంగా హత్య చేశాడు.

**సుపారి హత్యకు స్నేహితుల సహకారం**

హత్యకు ముందే వెంకటేష్ సూరారం లో తన స్నేహితుడైన కార్ డ్రైవర్ తో కలిసి కత్తులు సిద్ధం చేశాడు. ఏప్రిల్ 12 రాత్రి 10.30 ప్రాంతంలో రాహుల్‌ను నిర్మాణ స్థలానికి పిలిపించి మద్యం సేవించారు. అనంతరం మెడపై కోయడంతోపాటు పొడిచి చంపి అక్కడే శవాన్ని వదిలేసి పరారయ్యారు. దీనికోసం అద్దెకు కారు తీసుకొని, హత్య అనంతరం మరో బైక్ మీద చెల్లా చెదురుగా వెళ్లిపోయారు. ఈ మొత్తం హత్యకు వెంకటేష్, నేరంలో పాల్గొన్న వారికి 50 వేల చొప్పున ఇచ్చి, తర్వాత ఇంకా రెండు లక్షల రూపాయలు ఇవ్వబోతున్నట్టు సమాచారం. హత్య అనంతరం బహదూర్‌పల్లిలోని ఓ వ్యక్తి ఇంట్లో ఆశ్రయం తీసుకుని పరారయ్యారు.


**పోలీసుల పటిమ... మిస్టరీకి తెర**

ఈ మిస్టరీ కేసును షాద్ నగర్ పోలీసులు సవాలుగా తీసుకొని, శీఘ్రంగా విచారణను ముమ్మరం చేశారు. పట్టణ సీఐ విజయ్ కుమార్ నేతృత్వంలో డీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై శరత్ తదితరులు నిందితుల్ని అరెస్ట్ చేశారు. ఆరాంఘర్ వద్ద వెంకటేష్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఆయన వద్ద నుండి హత్యకు ఉపయోగించిన కారు, మూడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు ఛేదనలో టెక్నికల్ విభాగం, సీపీ కార్యాలయం నుంచి అదనపు సాయంతో అడిషనల్ డీసీపీ కె. రామ్ కుమార్, ఇంచార్జి ఏసీపీ హుస్సేన్ నాయుడు, టెక్నికల్ సీఐ సంజయ్ కుమార్ తదితరులు కీలక పాత్ర వహించారు.

**పురోగతి వివరించిన డీసీపీ శ్రీనివాస్**

ఈ హత్య కేసుపై శనివారం శంషాబాద్ ఇంచార్జి డీసీపీ సీహెచ్ శ్రీనివాస్ మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. నిందితుల అరెస్టుతో పాటు కేసును ఛేదించిన పోలీసు బృందానికి పై అధికారులతో రివార్డులు ఇప్పించాలని ప్రతిపాదించినట్టు తెలిపారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్




**చట్టం, నడికూడ:** వరి ధాన్యం రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని, దళారులను నమ్మి మోసపోవద్దని పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని నర్సక్కపల్లిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం రమాదేవి, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కుడ్ల మల్హల్ రావు, సమన్వయ కమిటీ సభ్యులు పర్నెం మల్లారెడ్డి, మహిళా సంఘ సభ్యులు ఎం. స్వరూప, ప్రవళిక, దీప, లావణ్య, బైరి స్వప్న, అమ్మ హారిక, కందకట్ల రమ, నందికొండ ధనలక్ష్మి, నీలం సానియా, శనిగరం స్వరూప, శోభ, చంద్రకళ, ఉమామహేశ్వరి, సౌందర్య, సిసి రేణుక, కుమారస్వామి, రైతులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను అర్హులకే మంజూరు చేయాలి




**చట్టం, పరకాల:** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, పరకాల మండల పరిధిలోని అన్ని గ్రామాల ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా మండల ప్రత్యేక అధికారి విజయ భాస్కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకాన్ని పూర్తిగా పారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మంజూరైన ఇండ్లు వాస్తవంగా అర్హత ఉన్న నిరుపేదలకే అందాల్సిందేనని స్పష్టం చేశారు. నియోజకవర్గానికి జనాభా దామాషా ప్రకారం మొదటి విడతగా 3500 ఇండ్లు మంజూరు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు మాట్లాడుతూ, గృహాల మంజూరు అనంతరం నిర్మాణం ప్రారంభించగానే బేస్మెంట్ పూర్తయిన వెంటనే రూ.1 లక్ష, గోడలు పూర్తయిన తర్వాత మరో రూ.1 లక్ష, స్లాబ్ వేసిన వెంటనే రూ.2 లక్షలు, అంతిమంగా పని పూర్తయిన తర్వాత మరో రూ.1 లక్ష చొప్పున మొత్తం రూ.5 లక్షలు ప్రభుత్వం అందజేస్తుందని వివరించారు. ఇండ్ల నిర్మాణ ప్రగతిని ప్రతి దశలో ఇంజనీరింగ్ సిబ్బంది జియోటాగింగ్ ఫోటోలు ద్వారా నమోదు చేస్తారని చెప్పారు. ఇండ్ల మంజూరుకు సంబంధించి ఎవరూ కూడా మధ్యవర్తుల సహాయం ఆశించకూడదని, ప్రారంభం నుండి పని పూర్తి అయ్యే వరకు ఇందిరమ్మ కమిటీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, జిల్లా కలెక్టర్ వరకు అన్ని స్థాయిలలో పర్యవేక్షణ జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## వేసవిలో అడవుల సంరక్షణకు చర్యలు




**చట్టం, పెద్దపల్లి :** వేసవిలో వన్యప్రాణులు నీరు దొరకక అల్లాడుతుంటాయి. అలాగే చిన్న పొరపాటుతో అడవిలో మంటలు చెలరేగి చెట్లు ఆహుతవుతాయి. మంటలు అంటుకోకుండా, వన్యప్రాణుల దాహార్తి తీర్చేందుకు అటవీ అధికారులు చర్యలు చేపడుతున్నారు. రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నారు. అటవీ ప్రాంతంలో సాసర్ పిట్లు, ఫైర్‌లైన్స్, చెక్‌డ్యాంలో నీరు నిల్వ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. రోడ్డువైపు ఉన్న అడవుల్లో ఫైర్‌లైన్స్ తీశారు. జిల్లాలో మంథని, పెద్దపల్లి రెండు ఫారెస్టు రెంజర్లు ఉన్నాయి. మొత్తం 14 మండలాల్లో 10 మండలాల్లో అడవులు విస్తరించి ఉన్నాయి. పెద్దపల్లిలో 9 సాసర్ పిట్లు, మంథని రేంజ్‌లో 15 సాసర్ పిట్లు ఏర్పాటు చేశారు. అడవుల్లో ఉన్న వన్యప్రాణులు తాగు నీటి కోసం గ్రామాలు, పట్టణాలకు రాకుండా ఉండేందుకు సాసర్ పిట్లు ఏర్పాటు చేసి నీరు నింపుతున్నారు. రైతులు వేసిన పంటల నుంచి గడ్డి, పత్తి కట్టెలు, తదితర వ్యర్థాలు తగులబెట్టడం వల్ల ఆ నిప్పులు అడవిలో పడి మంటలు చెలరేగుతున్నాయి, దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించి చైతన్య పరుస్తున్నారు. బీడీ, సీగరేట్ తాగినప్పుడు ఆర్పి వేయాలని, పంటల నుంచి వెలువడే వేస్టేజీని తగుల బెట్టేటప్పుడు పూర్తిగా చల్లారేలా రైతులు చూడాలని సూచిస్తున్నారు. బీడీలు, సిగరేట్లు కాల్చినప్పుడు ఆర్పి వేయాలని ప్రచారం చేస్తున్నారు. అడవులు తగులబడడం వల్ల మొక్కలు, చెట్లు కాలిపోతాయి. వన్యప్రాణులకు హానీ కలిగే ప్రమాదం ఉంది. రోడ్ల వెంట సిగరేట్లు ఆర్పకుండా పడేయడం వల్ల చెట్ల నుంచి రాలిన ఎండిన ఆకులు అంటుకొని అడవులు తగులబడుతాయని, రోడ్డుకు అడవులకు మధ్య 5 మీటర్ల విస్తీర్ణంలో రోడ్డువెంట ఎండు ఆకులను తొలగిస్తున్నారు. ఇందుకోసం కిలోమీటర్ల ఫైర్ లైన్స్ చేస్తున్నారు. దీంతో మంటలు ఫైర్ లైన్స్ వరకు వెళ్ళి అక్కడే ఆగిపోతుంది. అడవుల్లో మంటలు ఏర్పడినప్పుడు చెక్‌డ్యాం నీటితో మంటలు ఆర్పే ఏర్పాటు చేశారు. అడవులు మంటల్లో అంటుకున్నప్పుడు సమాచారం రాగానే సిబ్బందిని మంటలను ఆర్పి వేస్తారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి



**చట్టం, చిగురుమామిడి :** స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి అన్నారు. మండలంలోని రేకొండ, ఓగులాపూర్, రామంచ, మూదిమాణిక్యం, సుందరగిరి, ముల్కనూర్ గ్రామాల్లో మహాసభలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల, కర్షకుల హక్కుల కోసం ఉద్యమాలు నిర్వహించిన చరిత్ర తమ పార్టీకి ఉందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈసారి సత్తా చాటాలన్నారు. ఆయా గ్రామాల్లో సీపీఐ గ్రామ శాఖ కార్యదర్శులను ఎంపిక చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాతల సమూహం సేవలు అభినందనీయం



**చట్టం, కామారెడ్డి ప్రతినిధి:** ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ యువజన విభాగం (ఐవిఎఫ్) మరియు కామారెడ్డి రక్తదాతల సమూహం ఆధ్వర్యంలో తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం కూకట్ పల్లి మాధవరం నగర్ కమ్యూనిటీ హాల్ లో నిర్వహించిన రక్తదాన శిబిరంలో ముఖ్య అతిథులుగా షేర్ లింగంపల్లి ఎమ్మెల్యే ఆర్కేపూడి గాంధీ, ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా లు మాట్లాడుతూ తలసేమియా చిన్నారుల కోసం రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన యువజన విభాగం రాష్ట్ర నాయకులు కాపర్తి నాగరాజు,ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు ను ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. దేశంలోనే తలసేమియా చిన్నారుల కోసం అత్యధిక యూనిట్లను సేకరించిన సంస్థగా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్,కామారెడ్డి రక్తదాతల సమూహం ఆవిర్భవించడం జరిగిందని అన్నారు.నేటి వరకు 2400 పైగా యూనిట్ల రక్తాన్ని అందజేయడం జరిగిందని ఈ శిబిరాలను విజయవంతం నిర్వహిస్తున్న డాక్టర్ బాలు సేవలు ఎంతగానో అభినందనీయం అని అన్నారు.రక్తదాతలకు ప్రశంస పత్రాలను,పురస్కారాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రోజా దేవి,ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు పార్శి ప్రకాష్,యూత్ అధ్యక్షులు కట్ట రవికుమార్,నాయకులు చంద్రకాంత్,సంజీవ రెడ్డి,లక్ష్మీ నారాయణ,రమేష్,నిర్వాహకులు నవీన్,నగేష్,అజిత్,శివకుమార్,ప్రవీణ్,ఐవిఎఫ్ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్,నరేష్,రామకృష్ణ,సాయి,జమీల్,వెంకటరమణ లు పాల్గొనడం జరిగింది.

## పోషణ లోపం లేని సమాజాన్ని నిర్మిద్దాం



**చట్టం, పరకాల :** హనుమకొండ జిల్లా పరకాల ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో నడికుడ మండలంలోని నర్సక్కపల్లి గ్రామంలో కే స్వాతి సిడిపిఓ అధ్యక్షతన శనివారం జాతీయ పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా సంక్షేమ అధికారి జెట్టి జయంతి హాజరై మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్లో ముఖ్యంగా నిర్వహించే. కార్యక్రమాలు మొదటిది ఆరోగ్య లక్ష్మి రెండవది ప్రీస్కూల్ మూడోది లో పోషణతో బాధ పడే పిల్లల పోషణ స్థితిని మెరుగుపరిచే విధంగా అంగన్వాడి టీచర్స్ పని చేయాలని సూచించారు. పోషణ పక్షంలో భాగంగా ఏప్రిల్ 8 నుండి 22 వరకు ప్రతి గ్రామంలో పోషణ కార్యక్రమాలు నిర్వహించి పోషణ లోపం లేని సమాజం నిర్మించేలా కృషి చేయాలన్నారు. గర్భిణీలు,బాలింతలు అంగన్వాడి కేంద్రాల ద్వారా అందించే ఒక్కపూట భోజనం సద్వినియోగం చేసుకోవాలి, పౌష్టిక ఆహారం తీసుకుంటేనే పుట్టే పిల్లలు ఆరోగ్యవంతంగా పుడతారున్నారు. ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీల కు సీమంతలు, 6 నెలలు నిండిన పిల్లలకి అన్న ప్రాసనలు మరియు అంగన్వాడి పూర్వ ప్రాథమిక విద్యను పూర్తి చేసుకున్న చిన్నారులకు గ్రాడ్యుయేషన్ డే మరియు చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పరకాల తహసిల్దార్ టి విజయలక్ష్మి నడికూడ తహసిల్దార్ నాగరాజు నడికూడ మండల వైద్యాధికారి కే దివ్య, ఎంపీడీవో నడికుడ విమల సఖి అడ్మిన్ హైమావతి,పోషణ అభియాన్ డిస్టిక్ కోఆర్డినేటర్ సుమలత డి హెచ్ ఈడబ్ల్యు కోఆర్డినేటర్ కళ్యాణి ఐసిడిఎస్ సూపర్వైజర్లు శ్రీదేవి, హేమలత, పుణ్యవతి, రోజా రాణి మంజుల,సునీత, రాణి నజీమ, పర్వీన్, ఉమాదేవి, పోషణ అభియాన్ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ బిక్షపతి, జిల్లా బాలల పరిరక్షణ విభాగం విజయకుమార్, అంగన్వాడీ టీచర్స్ ఆశ వర్కర్స్ గర్భిణీ స్త్రీలు పిల్లలు మొదలగు వారు పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్స్‌లో కాకతీయ విద్యాసంస్థల ప్రభంజనం











**చట్టం, నిజామాబాద్ ప్రతినిధి :** జాతీయ స్థాయిలో నిర్వహించబడిన జేఈఈ మెయిన్స్ 2025 ఫలితాల్లో నిజామాబాద్ జిల్లా కాకతీయ విద్యాసంస్థల విద్యార్థులు ప్రతిభ చూపారు. ఈ ఏడాది జేఈఈ మెయిన్స్ లో R. మేఘనా అఖిల భారత స్థాయిలో 824వ ర్యాంకు సాధించగా, ఇతర విద్యార్థులు కూడా విశేషంగా ర్యాంకులు సాధించారు. కాకతీయ విద్యాసంస్థల చైర్‌పర్సన్ శ్రీమతి చి. విజయలక్ష్మి గారు విద్యార్థులను అభినందిస్తూ, వారి విజయాల్లో టీచర్ల కృషి, మార్గదర్శకత్వం కీలకపాత్ర పోషించిందన్నారు.

**ప్రధాన ర్యాంకులు:**

R. మేఘన - అల్ ఇండియా ర్యాంక్: 824, M. సంకీర్త్ - ర్యాంక్: 1750, భాను ప్రతాప్ - ర్యాంక్: 3820, B. ప్రవీణ్ - ర్యాంక్: 7456, J. అరవింద్ - ర్యాంక్: 11246, G. వేదాక్ష - ర్యాంక్: 12385, మరియు మరెన్నో ఉత్తమ ర్యాంకులు సాధించారు. R. మేఘనా తన విజయానికిగల ప్రధాన కారణంగా కాకతీయ విద్యాసంస్థల్లో ఇచ్చిన క్లాసెస్, ఫౌండేషన్ కోర్సులు, టీచర్ల సహకారం అని చెప్పారు. భవిష్యత్తులో టాప్ నిట్ కాలేజ్‌లో సీటు సంపాదించి సాఫ్ట్వేర్ ఇంజనీర్ కావడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. కాకతీయ విద్యాసంస్థలు గతంలోనే ఎన్నో ఐఐటీ, నిట్, మెడికల్, ఎంసెట్ విజేతలను దేశానికి అందించిన నేపథ్యం కలిగిన సంస్థగా పేరు పొందిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ - "ఇది కేవలం విజయారంభం మాత్రమే. విద్యార్థులు ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశిస్తున్నాం," అని తెలిపారు.

## భారతీయ సంస్కృతికి చారిత్రక గుర్తింపు పట్ల హర్షం



**చట్టం, భూపాలపల్లి ప్రతినిధి :** భారతీయ సంస్కృతి వారసత్వానికి చారిత్రక గుర్తింపు లభించిందని శ్రీకృష్ణుడి బోధించిన భగవద్గీతతో పాటు భరత ముని రచించిన నాట్య శాస్త్రానికి యునెస్కో నుండి వరల్డ్ లో చోటు లభించడం అభినందనీయమని తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామిడి సతీష్ రెడ్డి రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి ప్రేమ్ లాల్ అన్నారు. భారతీయ జ్ఞాన సంపద కళాత్మక ప్రతిభను యావత్ ప్రపంచం గర్వించగ్గ విషయం మన దేశం ప్రపంచ దృక్పధానికి మన జీవన విధానానికి పునాదులు అని ఇప్పటి వరకు 14 శాసనాలు కూడ దక్కించుకున్నాయని వారు అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రతి భారతీయుడు గర్వ పడే విషయమని గీత నాట్య శాస్త్రాలు చేర్చడం మన జ్ఞాన సమాధాన సంస్కృతికి లభించిన ఘనతగా గుర్తింపని శతాబ్దాలు నాగరికత ప్రజల్లో చైతన్యానికి పెంపొందించాలని ప్రపంచానికి స్ఫూర్తి అని యుద్ధ రంగంలో సోదరులు గురువులు అందరిని చూసి ప్రభుత్వాలు వీటిని బ్రతికి పడిపోయిన అర్జునుడికి శ్రీకృష్ణుడు చేసిన బోధ భవద్గీతలో ఇందులో 18 అధ్యాయాలు ఉన్నాయని మనుషులు ప్రవర్తించవలసిన తీరువిధానం రెండింటినికృష్ణుని బోధించాడని ప్రతి భారతీయుడు గర్వించ దగ్గ విషయం అని అన్నారు.

## కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు



**చట్టం, పెద్దపల్లి:** గింజ కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తామని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు స్పష్టం చేశారు. శనివారం వ్యవసాయ మార్కెట్ ఆవరణతోపాటు పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గత సీజన్‌లో రాష్ట్ర వ్యాప్తంగా సన్న వడ్లకు 1,234 కోట్ల రూపాయల బోనస్ చెల్లిస్తే పెద్దపల్లి నియోజక వర్గంలో 59 కోట్ల 63 లక్షల రూపాయలు చెల్లించినట్లు తెలి పారు. రాష్ట్రంలో అత్యధికంగా సన్నవడ్లు పండించి ఎక్కువ బోనస్ పెద్దపల్లి నియోజకవర్గ రైతులకు దక్కిందన్నారు. యాసంగిలో కూడా సన్నవడ్లకు 5 వందల రూపాయల బోనస్ చెల్లిస్తామని ముఖ్యమంత్రి పేర్కొన్నారన్నారు. క్వింటాల్ సీడ్ ధాన్యానికి రూ.2 వేల నుంచి 5 వేల వరకు ఎక్కువ ధర యాజమాన్యాలు చెల్లిస్తున్నారన్నారు. సీడ్ సాగు చేసిన రైతుల పంటలు ప్రకృతి వైపరీత్యాలకు దెబ్బతింటే ఎకరాకు రూ.20 వేల నష్టపరిహారం చెల్లిస్తామని సీడ్ కంపెనీల యాజమాన్యాలు రైతు లకు బాండ్ పేపర్లు రాసిచ్చారన్నారు. రైతులకు మేలు చేస్తుంటే ఓర్వలేకనే ప్రతిపక్షాలు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బురదజల్లే కుట్రలకు తెరలేపారని ఆరోపించారు. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసు కోవాలని సూచించారు. మార్కెట్ చైర్‌పర్సన్ ఈర్ల స్వరూప, వైస్‌చైర్మన్ కూర మల్లారెడ్డి, సింగిల్ విండో చైర్మన్లు నర్సింహ రెడ్డి, సంపత్, విండో కార్యదర్శులు మధు, గడ్డి తిరుపతి, డైరెక్టర్లు, అధికారులు, మాజీ జడ్పీటీసీ రామ్మూర్తి, నాయ కులు రాజేందర్, నూగిల్ల మల్లయ్య, అరే సంతోష్, ప్రదీప్, సుమన్ రెడ్డి, శ్రీనివాస్, మహేందర్, పాల్గొన్నారు.

## ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో శిథిలాల పరిశీలన

**చట్టం, దోమలపెంట :** శ్రీశైలం ఎడమ గట్టు సొరంగం ప్రమాద ఘటన జరిగి 57 రోజులు కాగా నాటి నుంచి నేటి వరకు రెస్క్యూ బృందాలు తవ్వకాలు జరుపుతూ వస్తున్నారు. శిథిలాల కింద చిక్కుకున్న ఆరుగురు కార్మికుల ఆచూకీ కోసం అన్వేషణ కొనసాగించారు. ఇప్పటి వరకు సొరంగంలో జరిగిన పనులను పరిశీలించేందుకు ప్రత్యే కాధికారి శివశంకర్ లోతేటి శనివారం రెస్క్యూ బృందాలతో కలిసి సొరంగంలో జరిగిన పనులను పరిశీలించారు. ప్రమాద ప్రాంతంగా ఉన్న డీ1 వరకు వెళ్లి ఆ ప్రాంతంలో చేపట్టిన పనులు, తవ్వకాలలో వెలువడిన బండ రాళ్లను, టీబీఎం మిషన్ కళాశాలను త్వరితగతిన బయటకు తరలించేందుకు తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కన్వేయర్ బెల్ట్, లోకో ట్రైన్ ద్వారా బయటకు తరిలించడంతో పాటు, నీటి ఊటను ఎప్పటి కప్పుడు పంపింగ్ చేయాలన్నారు. సొరంగంలో పని చేస్తున్న సహాయక సిబ్బందికి ఎటు వంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ నెల 24 వరకు రెస్క్యూ సిబ్బంది స్వ స్థలాలకు వెళ్లొద్దని ఆదేశించారు. సహాయక చర్యల్లో సింగరేణి రెస్క్యూ టీం మేనేజర్లు రా జేందర్‌రెడ్డి, మాధవరావు, ఎన్‌డీఆర్ఎఫ్, హై డ్రా, రైల్వే, జీఎస్ఐ, ఇరిగేషన్, జేపీ కంపెనీ, ర్యాట్ హోల్ మైనర్స్ వివిధ శాఖల అధికారు లు పాల్గొన్నారు. సొరంగంలో ప్రమాదం జరిగిన నాటి నుంచి నేటి వరకు కొనసాగిన సహాయక చర్యలు, ఇబ్బందులు, ఇక ముందు చేయాల్సిన పనులు, ప్రస్తుతం సొరంగంలో ఉన్న క్లిష్ట పరిస్థితులు, అవుసరమగు వసతులు తదితరి అంశాలపైన రెండు రోజుల్లో ప్రభుత్వానికి పూర్తి స్థాయి నివేదికను ప్రతేకాధికారి శివశంకర్ లోతేటి స మర్పించనున్నట్టు సమాచారం. ఆచూకీ దొరకని ఆరుగురి కార్మికుల కుంటుంబాలకు ప్రభుత్వం తరుపున ఇవ్వనున్న రూ. 25 లక్షల చెక్కులను అందించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

Printed, Published and Owned by SIRIGADA PRASAD and Printed at INDUR OFFSET PRINTERS, Opposite Cheer Hanuman Temple, Weekly Bazar, Nizamabad District,Telangana 503001.,
and Published at: H.No. 3-3-486/2, Gayathrinagar, Varni road, Nizamabad District, Telangana - 503001.,Editor: SIRIGADA PRASAD. RNI.No. TELTEL/2010/32350. Cell ;9948884497. prasadsirigada27@gmail.com